VICTORY

విక్టరీ

తెలుగు వ్యాకరణము

తెలుగు వ్యాకరణము

ఎస్.ఎల్. సత్యనారాయణ శర్మ
ఏం.ఏ. (తెలుగు), ఏం.ఏ. (సంస్కృతము)

తెలుగు వ్యాకరణము

Publishers :
Victory Publishers
30-17-3 (A), Varanasivari street
Seetharampuram , VIJAYAWADA - 2, ✆ 2444156

We have made many efforts to present this book without errors. But some errors might have crept in. We do not take any legal responsibility for such errors and omissions. If you bring them to our notice we shall correct them in our next edition. All disputes are subject to Vijayawada Jurisdiction only.

కొనిపుకుు

ఉన్నత పాఠశాలల, కళాశాల విద్యార్థులకు, వివిధ పోటీ పరీక్షలకు హాజరు కాగోరు విద్యార్థులకు ఈ తెలుగు వ్యాకరణ గ్రంథం వ్రాయబడినది. దీనిలో విద్యార్థు లందరికి అవసరమైన సంధులు, సమాసములు, అలంకారములు, ఛందస్సులతోపాటు, అనుబంధ ప్రకరణమునందు అమూల్యమైన సమాచారము నంతా అందించితిమి. ఈ గ్రంథమునందు ఎనిమిది ప్రకరణములు కలవు.

- ★ **'అక్షర ప్రకరణము'** నందు తెలుగుభాషకు చెందిన వర్ణములు, అందలి భేదములు వివరింపబడినవి.
- ★ **'పదప్రకరణము'** నందు పదవిభాగములు, భాషాభాగములు, క్రియా రూపములు మొ।। వివరింపబడినవి.
- ★ **'వాక్యప్రకరణము'** నందు వాక్యభేదములు, విరామ చిహ్నములు సోదాహరణ ముగా వివరింపబడినవి.
- ★ **'సంధి ప్రకరణము'** నందు విద్యార్థులకు ఉపయోగపడునట్టి తెలుగు సంధులు, సంస్కృత సంధులు చక్కగా వివరింపబడినవి.
- ★ **'సమాసప్రకరణము'** నందు వివిధ సమాసములను గూర్చి వివరింపబడినవి.
- ★ **'ఛందఃప్రకరణము'** నందు విద్యార్థులకు అవసరమగునంత వరకు వృత్తములు, జాతులు, ఉపజాతులు వివరింపబడినవి.
- ★ **'అనుబంధము'** నందు విద్యార్థులకు ఆవశ్యకమైన ప్రకృతి వికృతులు, పర్యాయ పదములు, నానార్థములు, జాతీయములు మొ।। వివరింపబడినవి.

ఈ చిన్న వ్యాకరణ గ్రంథ రచనలోగాని, ముద్రణలోగాని ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా కొన్ని పొరపాట్లు, అక్షర దోషములు జరిగి ఉండవచ్చు. వాటిని సహృదయులు మా దృష్టికి తెస్తే తరువాతి ముద్రణలలో సవరించుకొనగలము.

రచయిత & పబ్లిషర్స్

విషయసూచిక

1. అక్షరప్రకరణము 1 - 8

1. అక్షరాలు 1
2. తెలుగుభాష – వర్ణములు 1
3. అక్షరాలు – భేదములు 2
4. అచ్చులు 2
5. ఉభయాక్షరములు 3
6. హల్లులు – అందలి భేదములు 4
7. హల్లులలోని ఇతర భాగములు 5
8. ఉత్పత్తి స్థానమును బట్టి వర్ణ విభాగము 7
9. ఉపధ 8
10. తెలుగున మొదటలేని వర్ణాలు 8

2. పదప్రకరణము 9 - 32

1. శబ్దము, పదము, ప్రత్యయము, ప్రకృతి, ప్రాతిపదికము, ధాతువు 9
2. తెలుగు పద విభాగము 10
3. భాషాభాగములు 11
4. సమాపక క్రియా రూపములు 18
5. ప్రశ్నార్థకం, సందేహార్థకం 20
6. కర్తృర్థకము, కర్మార్థకము 20
7. ప్రేరణార్థకము, స్వార్థకము, ఆత్మనేపదార్థకము 21

8. అసమాపక క్రియా రూపములు 21
9. భావార్థకము – వ్యతిరేకార్థక భావార్థకము 23
10. ధాతుజ విశేషణములు 24
11. లింగములు 25
12. పురుషలు 26
13. వచనములు 27
14. సముచ్చయములు – ఆశ్చర్యార్థకములు – విభక్తులు 28
15. కాలములు 29
16. విభక్తి ప్రత్యయములు 30
17. ఔప విభక్తికములు 31
18. తద్ధితములు – తద్ధితాంతములు 31
19. కృత్తులు–కృదంతములు 31
20. క్రియా విభక్తులు 32
21. కర్త, కర్మ, క్రియ 32

3. వాక్య ప్రకరణము **33 - 47**

1. వాక్యము 33
2. వాక్యభేదములు A 33
3. వాక్యభేదములు B 35
4. ప్రత్యక్ష కథనం – పరోక్ష కథనం 37
5. కర్తరివాక్యం–కర్మణివాక్యం 38
6. వ్యతిరేకార్థక వాక్యాలు 40
7. ఆధునిక వచన భాషా పరివర్తనం 41
8. విరామ చిహ్నములు 43

4. సంధి ప్రకరణము 48 - 69

1. సంధి 48
2. సంధి భేదములు 48
3. సంస్కృత సంధులు – తెలుగు సంధులు 49
4. అచ్సంధులు – హల్సంధులు 50
5. సంధికార్యములు 50
6. సంస్కృత సంధులు 53
7. తెలుగు సంధులు 58

5. సమాస ప్రకరణము 70 - 79

1. సమాసం 70
2. సమాస భేదములు - A 70
3. సమాసభేదములు - B 72
   (అవ్యయీభావ సమాసం, తత్పురుష సమాసం,
   కర్మధారయ సమాసం, ద్విగు సమాసం,
   ద్వంద్వ సమాసం, బహువ్రీహి సమాసం)
4. సమాసములకు ఉదాహరణలు 78

6. అలంకార ప్రకరణము 80-88

1. అలంకారములు – పరిచయము 80
2. శబ్దాలంకారములు 80
3. అర్థాలంకారములు 83

7. ఛందఃప్రకరణము 89 - 115

1. ఛందస్సు 89
2. లఘువుల లక్షణములు 89
3. గురువుల లక్షణములు 90
4. గణములు–భేదములు 91
5. పద్య భేదములు (వృత్తములు, జాతులు, ఉపజాతులు) 96
6. పద్య లక్షణములు 111

8. అనుబంధము 116 - 160

1. ప్రకృతి – వికృతులు 116
2. ప్రక్రియలు 120
3. నానార్థములు 123
4. పర్యాయ పదములు 126
5. వ్యుత్పత్యర్థములు 130
6. జాతీయములు 136
7. సొంత వాక్యములు 150

1. అక్షర ప్రకరణము

1. అక్షరాలు

'నక్షరం' – అక్షరం. క్షరం అంటే నాశనం. నాశనం లేనిది అక్షరం. ఏ భాషకయినా లిఖిత, వాగ్రూపాలకు అక్షరాలు ప్రాణాధారాలు. తెలుగు భాషలో ఏర్పడిన అక్షరాలు 56. వాటిని మూడు విభాగాలుగా విభజించడం జరిగింది. అవి. 1. అచ్చులు. 2. హల్లులు. 3. ఉభయాక్షరాలు.

2. తెలుగుభాష - వర్ణములు

తెలుగు భాషలో 56 అక్షరాలు ఉన్నాయి. అవి :

అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ౠ,

ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః

క ఖ గ ఘ ఙ

చ ఛ జ ఝ ఞ ఱ ఌ

ట ఠ డ ఢ ణ

త థ ద ధ న

ప ఫ బ భ మ

య ర ఱ ల ళ వ శ ష స హ క్ష

సాధారణంగా ఈవరుసలోనే అక్షరక్రమం వుంటుంది. ఇందులో కొన్ని అక్షరాలు ఇప్పుడు వాడకంలో లేవు.

అక్షరాలనే 'వర్ణాలు' అని అంటారు. అక్షరాల సముదాయాన్ని 'అక్షరమాల', అక్షరమాలిక, వర్ణ సమామ్నాయము అని కూడా అంటారు.

3. అక్షరాలు - భేదాలు

తెలుగు భాషలోని అక్షరాలను ప్రధానముగా మూడు విధములుగా విభజింపవచ్చును. అవి : 1) అచ్చులు 2) ఉభయాక్షరములు 3) హల్లులు.

4. అచ్చులు

1. **అచ్చులు :** అచ్చులకు ప్రాణములని, స్వరములని పేర్లు కలవు. ఇవి 16. 'స్వయం రాజంతే – ఇతి స్వరాః' ఇతర సహాయము లేకుండా వాటంతట అవే పలుకబడేవి అని అర్థం. అవి –

   అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ

   ఎ ఏ ఐ ఒ ఓ ఔ

2. **అచ్చులు – భేదములు :** అచ్చులు ఐదు విధములు. అవి : ఎ) హ్రస్వములు. బి) దీర్ఘములు. సి) ప్లుతములు. డి) వక్రములు. ఇ) వక్రతమములు.

ఎ. **హ్రస్వములు :** ఒక్క మాత్ర (రెప్పపాటు) కాలము ఉచ్చరింపబడు అచ్చులను 'హ్రస్వములు' అని అందురు. ఇవి మొత్తం ఏడు అవి.

అ – ఇ – ఉ – ఋ – ఎ – ఒ – ఌ

బి. **దీర్ఘములు :** రెండు మాత్రలకాలము ఉచ్చరింపబడు అచ్చులను 'దీర్ఘములు' అని అంటారు. ఇవి మొత్తం ఏడు (7). అవి :

ఆ - ఈ - ఊ - ఋూ - ఏ - ఓ - ౠ

3. **ప్లుతములు :** మూడు మాత్రల కాలము ఉచ్చరింపబడు అచ్చులను 'ప్లుతములు' అని అందురు. ఇవి రెండు (2) అవి : **ఐ - ఔ.**

4. **వక్రములు :** 'వక్రం' అంటే 'వంకర' అని అర్థం. వంకరగా వుండే అక్షరాలను 'వక్రములు' అని అంటారు. ఇవి రెండు (2) రకాలు.

అవి : 1) హ్రస్వవక్రములు → **ఎ - ఒ**

2) దీర్ఘవక్రములు → **ఏ - ఓ**

5. **వక్రతమములు :** మిక్కిలి వంకరగా వుండు అచ్చులు వక్రతమములు. ఇవి రెండు. **అవి : ఐ - ఔ**

5. ఉభయాక్షరములు

ఇవి అవసరాన్ని బట్టి అచ్చులుగాను, హల్లులుగాను కూడా తీసుకొన బడుతున్నందున వీటిని 'ఉభయాక్షరాలు' అని పిలవడం జరుగుతుంది. 'ఉభయం' అంటే రెండు అని అర్థం. అచ్చుల ధర్మాలను, హల్లుల ధర్మాలను కూడా కల్గి వుంటాయి. ఇవి మూడు (3).

ఉదాహరణ :

ం	ఁ	ః
↓	↓	↓
సున్న	అరసున్న	విసర్గ

Note : సున్నకు 'పూర్ణ బిందువు' అని, అరసున్నకు 'అర్ధబిందువు' అని పేర్లు కలవు.

6. హల్లులు - అందలి భేదాలు

హల్లులు ముప్పది ఏడు (37). అవి :

క ఖ గ ఘ ఙ
చ ఛ జ ఝ ఞ
ట ఠ డ ఢ ణ
త థ ద ధ న
ప ఫ బ భ మ
య ర ఱ ల ళ వ శ ష స హ

హల్లులకు ప్రాణులు, వ్యంజనములు అని పేర్లు కలవు. ప్రాణములైన అచ్చులను పొందుటచేత 'ప్రాణులు' అనియు, అచ్చుల సహాయము వలన పలుకబడుట వలన 'వ్యంజనములు' అనియు ఈ హల్లులకు పేర్లు వచ్చినవి.

హల్లులు ప్రధానముగా మూడు రకములు. అవి :

1) పరుషములు. 2) సరళములు. 3) స్థిరములు.

1. **పరుషములు :** కఠినముగా పలుకబడునవి పరుషములు. వీటికి 'శ్వాసములు' అను పేరు కూడా కలదు. ఇవి ఐదు (5).

   అవి : **క - చ - ట - త - ప.**

2. **సరళములు :** తేలికగా పలుకబడునవి సరళములు. వీటికి 'నాదములు' అని పేరుకూడా కలదు. ఇవి ఐదు (5)
అవి : **గ – జ – డ – ద – బ.**

3. **స్థిరములు :** పరుష, సరళములు కాక మిగిలినవి స్థిరములు, వ్యాకరణ కార్యములు జరుగునపుడు మార్పు చెందక స్థిరముగా ఉండునవి. ఇవి ఇరువది ఐదు (25). అవి –
ఖ – ఘు – ఙ – ఛ – ఝు – ఞ – ఠ – ఢ – ణ – థ – ధ – న
ఫ – భ – మ – య – ర – ఱ – ల – ళ – వ – శ – ష – స – హ

7. హల్లులలోని ఇతర భాగములు

1. **స్పర్శములు :** 'క' నుండి 'మ' వరకు గల 25 వర్ణములను 'స్పర్శములు' అని అందురు. ఉచ్చరించేటప్పుడు నోటి భాగాలతో బాగా గట్టి ప్రయత్నం ఉన్నందువల్ల వీటికి 'స్పర్శములు' అని పేరు. స్పర్శములు ఐదు వర్గములుగా విభజింపబడినవి.

క – వర్గము	→	క – ఖ – గ – ఘు – ఞ
చ – వర్గము	→	చ – చే – జ – జే – ఝు – ఞ
ట – వర్గము	→	ట – ఠ – డ – ఢ – ణ
త – వర్గము	→	త – థ – ద – ధ – న
ప – వర్గము	→	ప – ఫ – బ – భ – మ

2. **వర్గయుక్కులు :** 'యుక్కు' అంటే జత లేదా రెండు అని అర్థం.

వర్ణాక్షరాలలో సరి సంఖ్యలో వుండే అక్షరాలు. ఇవి వర్గ ద్వితీయ చతుర్థాక్షరములు. ఇవి మొత్తం పది (10).

అవి : ఖ - ఘ - ఛ - ఝ - ఠ - ఢ - �థ - ధ - ఫ - భ

3. **అనునాసికములు :** 'నాసిక' అంటే ముక్కు. ముక్కు సహాయమున పలుకబడునవి అనునాసికములు. ఐదు వర్గములలోని చివరి అక్షరాలు అనునాసికాక్షరాలు. ఇవి ఐదు (5).

   అవి : **ఙ-ఞ-ణ-న-మ**

4. **అంతస్థములు :** స్పర్శములకు, ఊష్మములకు మధ్య వుండు అక్షరములు "అంతస్థములు". ఇవి ఆరు (6).

   అవి : **య-ర-ఱ-ల-ళ-వ**

5. **ఊష్మములు :** ఊది పలుకబడునవి ఊష్మములు. ఇవి నాలుగు (4)

   అవి : శ-ష-స-హ

6. **ద్రుతము :** నకారానికి ద్రుతము అని పేరు. 'ద్రుతం' అంటే అవసరం లేనిచో కరిగిపోవునది అని అర్థం.

   ఉదా : నన్నున్, నిన్నున్ - ఇవన్నీ ద్రుతాలే.

7. **ద్రుతప్రకృతికము :** 'ద్రుతం' చివరగల పదాన్ని 'ద్రుతప్రకృతికము' అని అంటారు.

   ఉదా : అనెన్, కనెన్ - ఇవన్నీ నకారం (ద్రుతం) చివర కలిగినవి అవటం వలన ద్రుత ప్రకృతికములు.

8. **కళలు :** ద్రుతప్రకృతికములు కాని శబ్దములు 'కళలు'. ఈ కళలకు చివర నకారం ఉండదు.

   ఉదా : రాముడు, రాములు, హయము, విష్ణువు మొదలగునవి.

8. ఉత్పత్తి స్థానమును బట్టి వర్ణ విభాగము

ఉత్పత్తి స్థానమును బట్టి వర్ణములు తొమ్మిది (9) విధములుగా విభజింపబడినవి. అవి 1) కంఠ్యములు. 2) తాలవ్యములు. 3) మూర్ధన్యములు. 4) దంత్యములు. 5) ఓష్ఠ్యములు. 6) నాసిక్యములు. 7) కంఠతాలవ్యములు. 8) కంఠోష్ఠ్యములు. 9) దంతోష్ఠ్యములు –

1. **కంఠ్యములు :** కంఠము నుండి పుట్టిన వర్ణములను 'కంఠ్యములు' అని అందురు. అవి : **అ–ఆ–క–ఖ–గ–ఘ–ఙ–హ.**
2. **తాలవ్యములు :** తాలువుల నుండి (దౌడల నుండి) పుట్టిన వర్ణములను 'తాలవ్యములు' అని అందురు. అవి : **ఇ–ఈ–చ–ఛ–జ–ఝ–ఞ–య–శ.**
3. **మూర్ధన్యములు :** నోటి పైభాగము నుండి పుట్టిన వర్ణములను 'మూర్ధన్యములు' అని అందురు. అవి : **ఋ–ౠ–ట–ఠ–డ–ఢ–ణ–ర–ఱ–ల–ళ–ష.**
4. **దంత్యములు :** దంతముల నుండి పుట్టిన వర్ణములను 'దంత్యములు' అని అందురు. అవి : **త – థ – ద – ధ – న – ల – స – ఛ – జ**
5. **ఓష్ఠ్యములు :** పెదవుల నుండి పుట్టిన వర్ణములను "ఓష్ఠ్యములు" అని అందురు. అవి : **ఉ – ఊ – ప – ఫ – బ – భ – మ.**
6. **నాసిక్యములు :** ముక్కు నుండి పుట్టిన వర్ణములను 'నాసిక్యములు' అని అందురు. అవి : **ఁ – ఞ – ణ – న – మ.**
7. **కంఠతాలవ్యములు :** కంఠము–తాలువుల నుండి పుట్టిన వర్ణములను 'కంఠతాలవ్యములు' అని అందురు. అవి : **ఎ – ఏ – ఐ**

8. **కంఠోష్ఠ్యములు :** కంఠము – పెదవుల నుండి పుట్టిన వర్ణములను 'కంఠోష్ఠ్యములు' అని అందురు. అవి : **ఒ – ఓ – ఔ**

9. **దంత్యోష్ఠ్యము :** దంతము, పెదవుల నుండి పుట్టిన వర్ణమును 'దంత్యోష్ఠ్యము' అని అందురు. అది : **– వ.**

9. ఉపధ

తుది వర్ణమునకు ముందు వర్ణమును 'ఉపధ' అని అందురు.

ఒక పదంలో చివరి నుండి రెండవ వర్ణం. అక్షరాల క్రమం (అచ్చు హల్లు కలిపి)లో చివరి నుండి రెండవది ఉపధ.

ఉదా : అర్చి : అర్ + చ్ ఇ – 'చ' కారము ఉపధ

రాజి : ర్ ఆ + జ్ ఇ – 'జ' కారము ఉపధ

10. తెలుగున మొదట లేని వర్ణాలు

కేవలం తెలుగు పదాలలో యకారంతో, వుకారంతో, వూకారంతో, వోకారంతో మొదలయ్యే పదాలు లేవు.

ఉదా ॥ ఎవడు – ఎక్కడ – ఏమి – ఉండు – ఊరు – ఓడ – ఇలా ఉండాలి.

వీటిని యెవడు – యెక్కడ – యేమి – యేల – వుండు – వూరు, వొకడు – వోడ – అని వ్రాయకూడదు.

Note : సంధివల్ల యకార, వకారాలు రావచ్చుగాని సహజంగాలేవు. **వోధృ, వోధవ్య** అనే శబ్దాలు తప్ప సంస్కృత సమ శబ్దాలలో కూడా వు–వూ–వో–లనే అక్షరాలు ముందున్న శబ్దాలు లేవు.

2. పద ప్రకరణము

1. శబ్దము - పదము - ప్రత్యయము - ప్రకృతి - ప్రాతిపదికము - ధాతువు

1. **శబ్దము :** ఒక అక్షరముగాని, అంతకుమించి ఎక్కువ అక్షరములు గాని కల్గిన అర్థవంతమైన ధ్వనిని 'శబ్దము' అని అందురు.
2. **పదము :** విభక్తి ప్రత్యయము చేరిన శబ్దమును 'పదము' అని అందురు.
3. **ప్రత్యయము :** అర్థ విశేషమున శబ్దమునకు చేరెడి అక్షరమునుగాని, అక్షరములనుగాని 'ప్రత్యయము' లేక 'వర్ణకము' అని అందురు.
4. **ప్రకృతి :** ప్రత్యయము చేరుటకు అనువైన శబ్దమును 'ప్రకృతి' అని అందురు.
5. **ప్రాతిపదికము :** నామ విభక్తి ప్రత్యయములను, తద్ధిత ప్రత్యయములను చేరుటకు తగిన ప్రకృతిని 'ప్రాతిపదికము' అని అందురు.
   ఉదా : 'దుర్గను' అను పదమునందు – **'దుర్గ'** అనునది ప్రాతిపదికము, 'ను' అనునది కర్మార్థకమున వచ్చిన ద్వితీయా విభక్తి ప్రత్యయము.
6. **ధాతువు :** క్రియా విభక్తులును, కృత్ప్రత్యయములును చేరుటకు యోగ్యమైన ప్రకృతిని "ధాతువు" అందురు.

2. తెలుగు పద విభాగము

వ్యుత్పత్తిని అనుసరించి తెలుగు పదములను ఐదు విధములుగా విభజింపవచ్చును. అవి : 1.తత్సమములు. 2. తద్భవములు. 3. దేశ్యములు. 4. అన్యదేశ్యములు. 5. గ్రామ్యములు.

1. **తత్సమములు :** సంస్కృత, ప్రాకృతములతో సమానమయిన పదములను 'తత్సమములు' అని అందురు.
   ఉదా : రామః (సంస్కృతం) – రాముడు (తత్సమము)
   అగ్గీ (ప్రాకృతము) – అగ్గి (తత్సమము)
2. **తద్భవములు :** సంస్కృత, ప్రాకృతముల నుండి పలుమార్పులతో ఏర్పడిన పదములను 'తద్భవములు' అని అందురు.
   ఉదా : ఆకాశః (సంస్కృతం) – ఆకసము (తద్భవము)
   లచ్చీ (ప్రాకృతం) – లచ్చి (తద్భవము)
3. **దేశ్యములు :** తెలుగుదేశమునందు ప్రజల నిత్యవ్యవహారములలో ఉన్న పదములను 'దేశ్యములు' అని అందురు.
   ఉదా : ఊరు, పేరు, ముల్లు, ఇల్లు, కోట, పేట, దూడ, మేడ, కోత, లేత మొ॥
4. **అన్యదేశ్యములు :** సంస్కృత, ప్రాకృత భాషాపదములు తప్ప, ఇతర భాషా పదాలు వచ్చి తెలుగులో వ్యవహరింపబడు పదములను 'అన్యదేశ్యములు' అని అందురు.

ఉదా : కలము (పారశీకము) – అ2సలు (హిందీ) – రోడ్డు, స్టేషను (ఇంగ్లీషు), రోజు (అరబ్బీ) మొ.

5. **ఎ. గ్రామ్యములు :** గ్రామానికి సంబంధించినది గ్రామ్యము. వ్యాకరణ విరుద్ధములైన పదములను 'గ్రామ్యములు' అని అందురు.

ఉదా : వస్తాడు, తెస్తాడు, వచ్చిండు, తెచ్చిండు.

బి. అనింద్యగ్రామ్యము : వ్యాకరణ నియమాలవల్ల వీలుగాని పదాలు పెద్దలు ప్రయోగించినా అవి స్వీకరింపవచ్చు. అవి అనింద్య గ్రామ్యాలు. అలా అని మనం ప్రయోగింపరాదు.

ఉదా : కఱుకంఠుడు, ప్రాణగొడ్డము, జీవగఱ్ఱ, కపిలకన్నులు మొ.

3. భాషాభాగములు

భాషయందలి భాగాలను 'భాషాభాగాలు' అని అందురు. ఇవి ఐదు (5) విధములు. అవి 1) నామవాచకం. 2) సర్వనామం. 3) విశేషణం. 4) అవ్యయం. 5) క్రియ.

1. **నామవాచకం :** 'నామం' అంటే పేరు. పేర్లను తెలియజేయు పదములను 'నామవాచకములు' అని అందురు.

ఉదా : రాముడు, కృష్ణుడు, విజయవాడ, గుంటూరు మొ॥

నామవాచకం ఐదురకాలుగా వుంది. అవి A. జాతి నామవాచకం, B. సంజ్ఞానామవాచకం, C. గుణనామవాచకం D. సాముదాయక నామవాచకం E. క్రియానామవాచకము.

A. **జాతినామవాచకము :** సమానం అయిన స్వరూపాలు, స్వభావాలు, గల వస్తువుల సమూహాన్ని తెలియజేసేది 'జాతి నామవాచకం'.
ఉదా : గోవు, పులి, ఆవు, నక్క, మనుష్యులు మొదలయినవి.

B. **సంజ్ఞానామవాచకము :** 'సంజ్ఞ' అంటే గుర్తు. దాన్ని తెలియ జేసేవి సంజ్ఞలు. అంటే సాధారణంగా పేర్లు.
ఉదా : కృష్ణుడు, దుర్గ, శరత్, రుక్మిణి, శారద.

C. **గుణనామవాచకము :** 'గుణం' అంటే స్వభావం. అలా స్వభావాన్ని తెలియజేసేది 'గుణనామవాచకం'.
ఉదా : మంచి, చెడ్డ, పులుపు, తెలుపు మొ॥

D. **సాముదాయక నామవాచకము :** సాముదాయకం అంటే సముదాయాన్ని తెలియజేసే పదం. సముదాయం అంటే గుంపు గాని, కొన్ని వస్తువుల సమూహం కాని అవుతుంది. అలాంటి దాన్ని తెలియజేసేది "సాముదాయక నామవాచకము".
ఉదా : గుంపు – సంఘం – తండా – సమూహం.

E. **క్రియానామవాచకము :** 'క్రియ' అంటే చేసే పని. పనిని తెలియజేసే నామవాచకం 'క్రియా నామవాచకం'.
ఉదా : చేయు – పాడు – పండు – తిను.

2. **సర్వనామము :** 'సర్వ' మొదలయిన శబ్దాలు సర్వనామాలు. నామవా చకాలకు బదులుగా వాడే వాటిని 'సర్వనామాలు' అని అంటారు.
ఉదా : అతడు, ఆమె, నీవు, మీరు, నేను, మేము.

సర్వనామమును ఎనిమిది విధములుగా విభజింపవచ్చును. అవి :

1. సంబంధ సర్వనామము 2. విశేషణ సర్వనామము 3. సంఖ్యా వాచక సర్వనామము 4. సంఖ్యేయవాచక సర్వనామము 5. పురుషులకు సంబంధించిన సర్వనామము 6. నిర్దేశాత్మక సర్వనామము 7. అనిర్దిష్ట సర్వనామము 8. ప్రశ్నార్థక సర్వనామము.

I. **సంబంధ సర్వనామము :** 'సంబంధం' వుండే అర్థాన్ని తెలియ జేసే సర్వనామం 'సంబంధ సర్వనామం'.

ఉదా : ఈ పని ఎవడు చేస్తాడో వాడే దోషి. ఇక్కడ 'ఎవడు – వాడు' అనే రెండు సర్వనామాలు పని చేయటానికి, 'దోషి' అవటానికి వుండే సంబంధాన్ని తెలియజేస్తున్నాయి. కనుక, ఇలాంటివి 'సంబంధ సర్వనామాలు'.

II. **విశేషణ సర్వనామము :** సర్వనామ రూపంలో వున్న విశేషణ శబ్దాలు 'విశేషణ సర్వనామాలు'.

ఉదా : అందరూ అందరుకాదు. 'అందరూ' అనేది విశేషణ సర్వనామం.

III. **సంఖ్యా వాచక సర్వనామము :** సంఖ్యలు తెలియజేసే సర్వ నామాలు 'సంఖ్యావాచక సర్వనామాలు.'

ఉదా : ఒక నియమము. ఇద్దరూ ఒకటి.

ఇక్కడ ఒక – ఇద్దరూ అనేవి సర్వనామాలు.

IV. **సంఖ్యేయవాచక సర్వనామం :** ఇవి సంఖ్యచేత సంఖ్యగా చెప్ప బడతాయి. కాని నిర్దిష్టముగా ఎవరో ఏమిటో చెప్పవు. కనుక

'సంఖ్యేయ వాచక సర్వనామాలు' **ఉదా :** వారు ముగ్గురూ వీరే. ఆ ముగ్గురూ వీరే అంటే వారు పురుషులా ? స్త్రీలా ? లేకా స్త్రీ పురుషులా ? అని ఇక్కడ చెప్పబడి వుండలేదు.

V. **పురుషులకు సంబంధించిన సర్వనామం :** ప్రథమ, మధ్యమ, ఉత్తమ పురుషులకు సంబంధించిన సర్వనామాలను 'పురుషులకు సంబంధించిన సర్వనామాలు' అని అందురు.

ఉదా : 1. ప్రథమ పురుష : వాడు – వారు.

2. మధ్యమ పురుష : నీవు – మీరు.

3. ఉత్తమ పురుష : నేను – మేము.

VI. **నిర్దేశాత్మక సర్వనామం :** 'నిర్దేశించడం' అంటే ఇది నిర్దేశించి చెప్పటం. అలా వుండే సర్వనామాలు 'నిర్దేశాత్మక సర్వనామాలు'

ఉదా : అది – అవి – ఇది – ఇవి.

VII. **అనిర్దిష్టాత్మక సర్వనామం :** 'నిర్దిష్టం' అంటే నిర్దేశించి చెప్పడం. 'అనిర్దిష్టం' అంటే నిర్దేశించి చెప్పకపోవటం. 'ఇంత లేదా ఇన్ని లేదా ఇవి' అని చెప్పకుండా వుండి ఎంతోకొంతను తెలియజేసే సర్వనామ పదాలు' 'అనిర్దిష్టార్థక సర్వనామాలు'.

ఉదా : అన్ని, ఇన్ని, కొన్ని మొ॥

VIII. **ప్రశ్నార్థక సర్వనామం :** ప్రశ్నించేటట్లుగా అడుగబడే సర్వనామ పదాలు 'ప్రశ్నార్థక సర్వనామ పదాలు'.

ఉదా : ఎవరు ? ఎందుకు ? ఎలా ? మొ॥

3. విశేషణములు : నామవాచకములను, సర్వనామములను విశేషించు పదములు విశేషణములు.

ఉదా : మంచి – చెడు, ఎరుపు – తెలుపు మొ॥

జాతి మొదలయిన వాటి భేదంవల్ల విశేషణము ఆరువిధాలుగా ఉంది. అవి 1) జాతి ప్రయుక్త విశేషణము. 2) క్రియా ప్రయుక్త విశేషణము. 3) గుణ ప్రయుక్త విశేషణము. 4) ద్రవ్య ప్రయుక్త విశేషణము. 5) సంఖ్యా ప్రయుక్త విశేషణము. 6) సంజ్ఞా ప్రయుక్త విశేషణము.

I. జాతి ప్రయుక్త విశేషణము : జాతులను గూర్చిన పదములను తెలియజేయునవి "జాతి ప్రయుక్త విశేషణములు".

ఉదా : అతడు బ్రాహ్మణుడు. ఇక్కడ "బ్రాహ్మణత్వము" అనేది జాతిని తెలియజేసే పదం గనుక 'బ్రాహ్మణుడు' అనునది విశేషణం.

II. క్రియా ప్రయుక్త విశేషణము : క్రియా పదంతో కూడి యుండే విశేషణం క్రియా ప్రయుక్త విశేషణం.

ఉదా : వెళ్ళువాడు అర్జునుడు.

'వెళ్ళువాడు' అనేది క్రియా ప్రయుక్త విశేషణం. 'వెళ్ళు' క్రియ. దీనినే 'ధాతుజ విశేషణం' అని కూడా అంటారు.

III. గుణప్రయుక్త విశేషణము : 'గుణం' అంటే స్వభావం . గుణంతో కూడియున్న విశేషణం 'గుణ ప్రయుక్త విశేషణము'.

ఉదా : అతడు నల్లనివాడు.

అతడు ఎటువంటివాడో 'నల్లని' అనే పదం తెలియజేస్తున్నది. 'నలుపు' గుణం కనుక ఇది గుణప్రయుక్త విశేషణము.

IV. ద్రవ్య ప్రయుక్త విశేషణము : 'ద్రవ్యం' అంటే పదార్థం, ధనం మొదలయినవి. అటువంటి పదములు విశేషణంగా ఉంటే అవి "ద్రవ్య" ప్రయుక్త విశేషణాలు. **ఉదా :** రాముడు ధనవంతుడు
ఇక్కడ రాముడు ఎటువంటివాడో 'ధనవంతుడు' అనే పదం తెలియజేస్తూ, అది ద్రవ్య ప్రయుక్త విశేషణం అయింది.

V. సంఖ్యా ప్రయుక్త విశేషణము : 'సంఖ్య' ద్వారా తెలియజేయబడే విశేషణం 'సంఖ్యా ప్రయుక్త విశేషణం.' **ఉదా :** అతడొక్కడు బాలుడు.
'ఒక్కడు' అనేది సంఖ్యావాచక విశేషణం కనుక, అది సంఖ్యా ప్రయుక్త విశేషణం.

VI. సంజ్ఞా ప్రయుక్త విశేషణము : 'సంజ్ఞ' అంటే గుర్తు. వాటిని తెలియజేసే విశేషణం 'సంజ్ఞా ప్రయుక్త విశేషణం.
ఉదా : ఆమె దేవదత్తుని భార్య
'దేవదత్తుడు' 'సంజ్ఞావాచకం' కనుక, ఇది సంజ్ఞాప్రయుక్త విశేషణం.

4. అవ్యయాలు : లింగ వివక్షగాని, విభక్తి ప్రసక్తిగాని, వచన ఆకాంక్షగాని లేని పదములను 'అవ్యయాలు' అని అంటారు.
ఉదా : అక్కడ, ఇక్కడ, ఎక్కడ మొ॥
ఈ 'అవ్యయాలు' ప్రధానంగా మూడు (3) రకాలుగా విభజింప బడినాయి. అవి ఎ) ప్రతిపదోక్తాలు. బి) లాక్షణికాలు. సి) సముచ్చయావ్యయాలు.

ఎ. ప్రతిపదోక్తాలు : సహజంగా ఏర్పడే అవ్యయాలను 'ప్రతిపదోక్త అవ్యయాలు' అని అంటారు.
ఉదా : అక్కడ, ఇక్కడ, ఎక్కడ, ఎట్టకేలకు, ఎట్టకేని మొ॥

బి. **లాక్షణిక అవ్యయాలు :** 'లక్షణం' అంటే శాస్త్రం. వ్యాకరణశాస్త్ర ప్రకారం అవ్యయాలుగా మారినవి 'లాక్షణిక అవ్యయాలు'. అసమాపక క్రియలన్నీ లాక్షణిక అవ్యయాలే.

ఉదా : చేసి, పోయి, ఏది, వచ్చి, వెళ్ళి మొ॥

సి. **సముచ్చయావ్యయాలు :** 'యు–ను' అనేవి సమచ్చయార్థకాలు. 'యు' అనేది ఉకారాంతముగాని పదాల మీద, 'ను' అనేది ఉకారాంత పదాల మీద వస్తుంది. **ఉదా :** నీవును – మరియును.

5. క్రియలు : 'క్రియ' అనగా ధాతువు. పనులను, స్థితులను తెలియ జేయు పదములను 'క్రియలు' అని అందురు.

ఉదా : రాణి పాఠము చెప్పుచున్నది.

'చెప్పుట' అనేది చేసే పనిని తెలియజేస్తున్నది. కనుక, ఇది క్రియ.

క్రియలు – భేదములు : క్రియలు ముఖ్యముగా రెండు రకములు. అవి : 1) సమాపకక్రియ. 2) అసమాపకక్రియ.

I. **సమాపక క్రియ :** వాక్యము యొక్క భావాన్ని పూర్తి చేసే వాటిని 'సమాపక క్రియలు' అని అంటారు.

ఉదా : రాముడు పాఠము చదివెను. ఈ వాక్యంలో 'చదివెను' అను క్రియ వాక్యార్థమును పూర్తి చేసినది. కావున, ఇది సమాపక క్రియ.

II. **అసమాపక క్రియ :** వాక్యార్థమును పూర్తిచేయజాలని క్రియలు అసమాపక క్రియలు.

ఉదా : రాముడు పాఠమును చదివి పరుండెను. ఈ వాక్యములో 'రాముడు పాఠమును చదివి' అని అన్నపుడు వాక్యార్థము పూర్తికాదు. 'పరుండెను' అన్నప్పుడు మాత్రమే వాక్యార్థము పూర్తిఅగును. కావున, 'చదివి' అనునది అసమాపక క్రియ.

4. సమాపక క్రియారూపములు

సమాపక క్రియా రూపములు ఎనిమిది విధములు. 1) వర్తమానార్థకము. 2) భూతార్థకము. 3) భవిష్యదర్థకము. 4) తద్ధర్మార్థకము. 5) విధ్యర్థకము. 6) ప్రార్థనారకము. 7) ఉభయప్రార్థనార్థకము. 8) ఆశ్శీశ్శాపార్థకము.

I. **వర్తమానార్థకము :** జరుగుచున్న పనిని తెలియజేయు క్రియారూపము వర్తమానార్థకము.

ఉదా : నేను వ్రాయుచున్నాను.

నీవు తినుచున్నావు.

II. **భూతార్థకము :** జరిగిన పనిని తెలియజేయు క్రియారూపము భూతార్థకము.

ఉదా : నేను వ్రాసితిని.

నీవు చదివితివి.

III. **భవిష్యదర్థకము :** జరుగగల పనిని సూచించు క్రియారూపము భవిష్యదర్థకము.

ఉదా : నేను వ్రాయగలను.

నీవు వ్రాయగలవు.

IV. **తద్ధర్మార్థకము :** మూడు కాలములను సూచించు క్రియారూపము తద్ధర్మార్థకము.

ఉదా : నేను వ్రాయుదును.

నీవు వ్రాయుదువు.

V. **విధ్యర్థకము :** ఆజ్ఞలను, విధులను సూచించు క్రియా రూపము విధ్యర్థకము

ఉదా : నీవు వ్రాయుము.

నీవు వ్రాయునది.

VI. **ప్రార్థనార్థకము :** ప్రార్థనలను, అభ్యర్థనలను తెలియజేయు క్రియా రూపము ప్రార్థనార్థకము.

ఉదా : నీవు వ్రాయుము/వ్రాయుము/వ్రాయుమయ్యా !

VII. **ఉభయ ప్రార్థనార్థకము :** శ్రోతతోపాటు వక్త తనను కూడా చేర్చి చేయు ప్రార్థనలను, అభ్యర్థనలను సూచించే క్రియారూపము ఉభయ ప్రార్థనార్థకము.

ఉదా : మనము **చేయుదము.**

మనము **చేసెదము.**

VIII. **ఆశ్శీశ్శాపార్థకము :** ఆశ్శీస్సు, శాపములను తెలియజేయు క్రియా రూపము ఆశ్శీశ్శాపార్థకము.

ఉదా : మీకు **శుభములు కలుగుగాక.** (ఆశ్శీస్సు)

నీకు **కీడు కలుగుగాక.** (శాపం)

5. ప్రశ్నార్థకం - సందేహార్థకం

I. **ప్రశ్నార్థకము :** ప్రశ్నించుటకు వాడబడు క్రియారూపము 'ప్రశ్నార్థకము'.

ఉదా : నీవు **వ్రాయుచున్నావా** ?

మీరు **వ్రాయుచున్నారా** ?

II. **సందేహార్థకము :** సందేహమును తెలియజేయు క్రియారూపము 'సందేహార్థకము'.

ఉదా : మీరు **వ్రాసినారో ! లేదో !**

6. కర్తర్థకము - కర్మార్థకము

1. **కర్తర్థకము :** కర్తను తెలియజేయు క్రియారూపము 'కర్తర్థకము'.
ఉదా : కృష్ణుడు కంసుని చంపెను. ఈ వాక్యంలో ఎవరు చంపెను? అని ప్రశ్నించినప్పుడు 'కృష్ణుడు' అని సమాధానముగా కర్తవచ్చును. కావున, 'చంపెను' అనునది కర్తర్థకము.
2. **కర్మార్థకము :** కర్మను తెలియజేయు క్రియారూపము కర్మార్థకము.
ఉదా : రావణుడు రామునిచే చంపబడెను. ఈ వాక్యమునందు 'ఎవరు చంపబడెను' అని ప్రశ్నించినప్పుడు, సమాధానముగా 'రావణుడు' అను కర్మవచ్చును. కావున పై వాక్యమునందు 'చంప బడెను' అనునది కర్మార్థకము.

7. ప్రేరణార్థకము - స్వార్థకము - ఆత్మనేపదార్థకము

1. **ప్రేరణార్థకము :** ప్రేరణను సూచించు క్రియారూపము ప్రేరణార్థకము. ఇతరులచేత చేయించుటను 'ప్రేరణము' అని అందురు.

   ఉదా : దేవదత్తుడు రామునిచేత అన్నము వండించెను.

   ఈ వాక్యంలో 'వండించెను' అనునది ప్రేరణార్థకము.

2. **స్వార్థకము :** స్వార్థమును తెలియజేయు క్రియారూపము స్వార్థకము. తనకు తాను చేయుట 'స్వార్థము' అని అందురు.

   ఉదా : దేవదత్తుడు అన్నము వండెను.

   ఈ వాక్యమునందు 'వండెను' అనునది స్వార్థకము.

3. **ఆత్మనేపదార్థకము :** కర్తకు మాత్రమే క్రియాఫలము చెందించు క్రియా రూపము 'ఆత్మనేపదార్థకము'.

   ఉదా : రాముడు అన్నము వండుకొనెను.

   ఈ వాక్యమునందు 'వండు కొనెను' అనునది ఆత్మనేపదార్థకము.

8. అసమాపక క్రియారూపములు

అసమాపక క్రియలు ప్రధానముగా ఆరు విధములు. అవి –

1) క్త్వార్థకము. 2) వ్యతిరేక క్త్వార్థకము. 3) శత్రర్థకము.
4) తుమున్నర్థకము. 5) ఛేదర్థకము. 6) ఆనంతర్యార్థకము.

1. **క్త్వార్థకము :** ఒక కర్తను ఆశ్రయించియున్న పనులలో ముందు జరిగిన పనిని తెలియజేయు క్రియారూపము 'క్త్వార్థకము'.

   ఉదా : సీత పుస్తకమును చదివి నిద్రపోయెను. ఈ వాక్యమునందు 'సీత అను కర్త 'చదువుట' 'నిద్రపోవుట' అను రెండు పనులను చేసినది. ఈ రెండు పనులలో పాఠమును 'చదువుట' ముందుగా జరిగెను. ఈ పని సూచించు క్రియారూపమైన 'చదివి' అనునది 'క్త్వార్థకము'.

2. **వ్యతిరేక క్త్వార్థకము :** క్త్వార్థము యొక్క వ్యతిరేకరూపము వ్యతిరేక క్త్వార్థకము.

   ఉదా : తిని (క్త్వార్థకము), తినక (వ్యతిరేక క్త్వార్థకము).

3. **శత్రర్థకము :** ఒక కర్తను ఆశ్రయించి ఏక కాలములో జరిగిన రెండు పనులలో ముందు చెప్పబడిన పనిని తెలియజేయు క్రియా రూపము శత్రర్థకము.

   ఉదా : **రాముడు చదువుచు వ్రాయుచున్నాడు.** ఈ వాక్యములో రాముడు చదువుట, వ్రాయుట అనే రెండు పనులను ఒకే సమయ ములో చేయుచున్నాడు. ఈ రెండు పనులలో ముందు చెప్పబడిన 'చదువుట'ను తెలియజేయు 'చదువుచు' అను క్రియారూపము 'శత్రర్థకము'.

4. **తుమున్నర్థకము :**

   ఒక పనికి నిమిత్తమైన మరియొక పనిని తెలియజేయు క్రియా రూపము తుమున్నర్థకము.

ఉదా : కృష్ణుడు చదువంబోయెను. ఈ వాక్యమునందు 'పోవుట'కు నిమిత్తము 'చదువుట'. 'చదువంబోయెను' అనగా 'చదువుటకు పోయెను' అని అర్థం. అందుచే పోవుటకు నిమిత్తమైన 'చదువన్' అను క్రియా రూపము తుమున్నర్థకము.

5. **ఛేదర్థకము :** కార్యకారణ సంబంధమును తెలియజేయు రెండు క్రియలలో కారణవాచకమైన క్రియారూపము ఛేదర్థకము.

ఉదా : వానలు కురిసిన పంటలు పండును. ఈ వాక్యమునందు 'పంటలు పండుట' అను కార్యమునకు 'వానలు కురియుట' కారణము. కావున, కారణమును సూచించు 'కురిసిన' అనునది చేదర్థకము.

6. **ఆనంతర్యార్థకము :** 'ఆనంతర్యము' అనగా తరువాత అని అర్థం ఈ అర్థములో ఉపయోగించు క్రియారూపము ఆనంతర్యార్థకము.

ఉదా : చంద్రుడు పొడమెడున్ కలువలు వికసించెను. ఈ వాక్యము నందు ఆనంతర్యమును సూచించు 'పొడమెడున్' (ఉదయించిన) అనునది ఆనంతర్యార్థకము.

9. భావార్థకము - వ్యతిరేక భావార్థకము

1. **భావార్థకము :** ధాతువు (క్రియ) యొక్క స్వార్థమును తెలియజేయునది భావార్థకము. ధాతువుపై 'ట' వర్ణము చేర్చుట వలన ఇది ఏర్పడును.

ఉదా : చదువుట, వ్రాయుట, తినుట, వినుట, చూచుట.

2. **వ్యతిరేక భావార్థకము :** భావార్థకమునకు విరుద్ధమైనది 'వ్యతిరేక భావార్థకము'.ధాతువు (క్రియ)నకు 'అమి' చేర్చుట వలన ఇది ఏర్పడును.
ఉదా : వ్రాయమి, చదువమి, చూడమి.

10. ధాతుజ విశేషణములు

ధాతువు అనగా క్రియ. ధాతువు వలన పుట్టిన విశేషణములను 'ధాతుజ విశేషణములు', అని అందురు. వీటికే 'క్రియాజన్య విశేషణములు' అను మరియొక పేరు కూడా కలదు.

ఉదా : చదువుచున్న బాలుడు, చదివిన బాలుడు, చదువగల బాలుడు మొ॥ ధాతుజ విశేషణములు మొత్తం ఐదు (5) విధములు. అవి :

1. వర్తమానార్థక ధాతుజ విశేషణము.
2. భూతార్థక ధాతుజ విశేషణము.
3. భవిష్యదర్థక ధాతుజ విశేషణము.
4. తద్ధర్మార్థక ధాతుజ విశేషణము.
5. వ్యతిరేకార్థక ధాతుజ విశేషణము.

1. **వర్తమానార్థక ధాతుజ విశేషణము :** వర్తమాన కాలమును (జరుగుచున్న కాలము) తెలియజేయు ధాతుజ విశేషణము "వర్తమానార్థక ధాతుజ విశేషణము".
ఉదా : చదువుచున్న బాలుడు (చేయుచున్నపని).

2. **భూతార్థక ధాతుజ విశేషణము :** భూతకాలమును (జరిగిన కాలమును) తెలియజేయు ధాతుజ విశేషణము 'భూతార్థక ధాతుజ విశేషణము.
ఉదా : చదివిన బాలుడు (చేసిన పని).

3. **భవిష్యదర్థక ధాతుజ విశేషణము :** భవిష్యత్కాలమును (జరుగబోవు) సూచించు ధాతుజ విశేషణము 'భవిష్యదర్థక ధాతుజ విశేషణము'
ఉదా : చదువగల బాలుడు (చేయగల పని).

4. **తద్ధర్మార్థక ధాతుజ విశేషణము :** మూడు కాలములను (వర్తమాన–భూత–భవిష్యత్) తెలియజేయు ధాతుజ విశేషణము 'తద్ధర్మార్థక ధాతుజ విశేషణము'
ఉదా : చదువు బాలుడు (చేయుపని).
చదివెడు బాలుడు (చేసెడిపని).

5. **వ్యతిరేకార్థక ధాతుజ విశేషణము :** మూడు కాలములలోను వ్యతిరేకార్థమును తెలియజేయు ధాతుజ విశేషణము "వ్యతిరేకార్థక ధాతుజ విశేషణము".
ఉదా : చదువని బాలుడు (చేయనిపని).

11. లింగములు

స్త్రీ పురుషాది జాతిభేదము లింగము. ఇది మూడు విధములు. అవి:

1. పుంలింగము – మహద్వాచకము – మహత్తు.
2. స్త్రీ లింగము – మహతీవాచకము – మహతి.
3. నపుంసక లింగము – అమహద్వాచకము – అమహతి.

1. **పుంలింగము :** పురుషులను, వారి విశేషణములను 'పుంలింగములు' లేక మహద్వాచకములు, లేక మహత్తులు అని అందురు.
   ఉదా : శ్రీరాముడు గుణవంతుడు.
2. **స్త్రీ లింగము :** స్త్రీలను, వారి విశేషణములను 'స్త్రీ లింగములు' లేక మహతీ వాచకములు, లేక మహతులు అని అందురు.
   ఉదా : సీత బుద్ధిమంతురాలు.
3. **నపుంసక లింగము :** వృక్షములను, నిర్జీవులను, జంతువులను, వారి విశేషణములను 'నపుంసక లింగములు' లేక, 'అమహద్వాచకములు', లేక 'అమహత్తులు' అని అందురు.
   ఉదా : గోవు బహుక్షీర.

12. పురుషలు

పురుషలు మూడు (3) రకములు.

అవి : 1) ప్రథమ పురుష. 2) మధ్యమ పురుష. 3) ఉత్తమ పురుష. ఇందు సులభ సూత్రము : తాను – ఉత్తమ; ఎదుట – మధ్యమ; ఎక్కడో – ప్రథమ.

1. **ప్రథమ పురుష :** ఎవరిని, లేక వేటిని గురించి మాట్లాడుచున్నామో వానిని సూచించునది ప్రథమ పురుష. లేక ఎక్కడో ఉన్న వారిని గురించి తెలియజేయునది 'ప్రథమపురుష' అనికూడా చెప్పవచ్చు.
   ఉదా : వాడు, ఆమె, అది.

2. **మధ్యమ పురుష :** ఎదుట ఉన్నవారిని గురించి తెలియజేయునది "మధ్యమ పురుష".

   ఉదా : నీవు, మీరు.

3. **ఉత్తమ పురుష :** తనను గురించి తెలియజేయునది 'ఉత్తమ పురుష'

   ఉదా : నేను, మేము.

13. వచనములు

'ఉచ్యతే' ఇతి వచనం. చెప్పబడునది 'వచనం' అని అర్థం. సంఖ్యలను తెలియజేయునవి వచనములు. అవి సంస్కృతంలో మూడు రకాలుగా వున్నాయి. 1) ఏకవచనం 2) ద్వివచనం 3) బహువచనం

1. **ఏక వచనము :** ఒక వస్తువునుగాని, ఒక వ్యక్తినిగాని తెలియజేయునది 'ఏక వచనము'.

   ఉదా : పుస్తకము, నది, రాముడు మొ॥

2. **ద్వివచనము :** రెండు వస్తువులనుగాని, ఇద్దరు వ్యక్తులనుగాని తెలియజేయునది 'ద్వివచనము'.

   ఉదా : రెండు పుస్తకములు – ఇద్దరు రాములు.

3. **బహువచనము :** మూడు అంతకుమించిన వస్తువులనుగాని, వ్యక్తులను గాని తెలుపునది 'బహువచనము.'

   ఉదా : పుస్తకములు, నదులు, రాములు.

Note : తెలుగుభాషలో ఏకవచన, బహువచనములు మాత్రమే కలవు.

A. నిత్యైక వచనములు : ఏక వచనము మాత్రమే ఉండి బహువచనము లేని పదములు 'నిత్యైకవచనములు'.

ఉదా : వరి–జొన్న–రాగి–అక్కడ–ఇక్కడ–ఇంగువ–ఉప్పు–ఇనుము–బంగారము మొదలయినవి.

B. నిత్య బహువచనములు : బహువచనము మాత్రమే కలిగి యుండి ఏకవచనము లేని పదములు 'నిత్య బహు వచనములు'.

ఉదా : రాగులు – కందులు – అందరు – కొందరు– మొదలయినవి.

14. సముచ్చయములు - ఆశ్చర్యార్థకములు - విభక్తులు

1. సముచ్చయములు : వాక్యములోని పదములను కలుపునవి సముచ్చయములు.

ఉదా : 1) కృష్ణుడును, రాముడును వచ్చిరి.

ఈ వాక్యములో 'ను' సముచ్చయము.

2) కృష్ణుడు మరియు రాముడు వెళ్ళిరి.

ఈ వాక్యమునందు 'మరియు' సముచ్చయము.

2. ఆశ్చర్యార్థకములు : ఆశ్చర్యము, భయము, సంతోషము, జుగుప్స మొదలగువాటిని తెలియజేయు పదములు ఆశ్చర్యార్థకములు.

ఉదా : 1. ఆహా ! దుర్గ ఎంత మంచిది.

2. అయ్యో ! రాజీవ్ మరణించినాడు.

3. అమ్మో ! నాకు భయము.

ఈ పై వాక్యములలోని 'ఆహా ! అయ్యో ! అమ్మో!' అనునవి ఆశ్చర్యార్థకములు.

3. **విభక్తులు :** వాక్యములోని పదముల పరస్పర సంబంధమును తెలియ జేయునవి విభక్తులు.

ఉదా : ఆ సంచీలో పుస్తకము ఉన్నది. ఈ వాక్యములో 'లో' అనునది 'సంచీ'కు 'పుస్తకము'నకు గల సంబంధమును తెలియజేయుచున్నది. కావున 'లో' అనునది విభక్తి.

15. కాలములు

కాలములు ప్రధానముగా మూడు విధములు. అవి 1) వర్తమాన కాలము. 2) భూతకాలము. 3) భవిష్యత్కాలము. కొందరు నాలుగవదిగా తద్ధర్మకాలమును కూడా పేర్కొందురు.

1. **వర్తమానకాలము :** జరుగుచున్న పనిని తెలియజేయునది 'వర్తమాన కాలము'.
   ఉదా : 1) రాముడు చదువుచున్నాడు.
   2) సీత చదివినది.
2. **భూతకాలము :** జరిగిన పనిని తెలియజేయునది "భూతకాలము".
   ఉదా : 1) రాముడు చదివెను.
   2) సీత చదివెను.
3. **భవిష్యత్కాలము :** జరుగబోవు పనిని తెలియజేయునది 'భవిష్యత్కాలము.
   ఉదా : 1) రాముడు చదువగలడు.
   2) సీత చదువగలదు.
4. **తద్ధర్మ కాలము :** సహజ సిద్ధముగా జరుగుపనులను తెలియ జేయునది 'తద్ధర్మ కాలము'.

ఉదా : 1) సూర్యుడు ఉదయించును.
2) పక్షులు ఎగురును.
3) నదులు ప్రవహించును.

16. విభక్తి ప్రత్యయములు

'విభాగం' అనే అర్థం కలది విభక్తి. సంస్కృతంలో సుప్పులకు, తిఙ్గులకు విభక్తులు అనిపేరు. విభక్తులుగా వాడబడు పదములను, ప్రత్యయములను 'విభక్తి ప్రత్యయములు' అని అందురు. విభక్తులు ముఖ్యంగా ఏడు రకాలు. ఇందులో సంబోధన ప్రథమావిభక్తి అదనంగా వచ్చి చేరుతుంది. దానితో విభక్తులు ఎనిమిది అవుతాయి.

తెలుగుభాషలో విభక్తులు :

విభక్తి		ప్రత్యయాలు
1. ప్రథమా విభక్తి	↔	డు, ము, వు, లు
2. ద్వితీయావిభక్తి	↔	నిన్, నున్, లన్, కూర్చి, గుఱించి
3. తృతీయా విభక్తి	↔	చేతన్, చేన్, తోడన్, తోన్
4. చతుర్థీ విభక్తి	↔	కొఱకున్, కయి
5. పంచమీ విభక్తి	↔	వలనన్, కంటెన్, పట్టి
6. షష్ఠీ విభక్తి	↔	కిన్, కున్, యొక్క, లోన్, లోపలన్
7. సప్తమీవిభక్తి	↔	అందున్, నన్
8. సంబోధన ప్రథమావిభక్తి	↔	ఓ, ఓయీ, ఓరీ, ఓసీ

17. ఔప విభక్తికములు

ఉపవిభక్తులను 'ఔపవిభక్తికములు' అని అందురు. ఇవి విభక్తికి ముందు చేరుతాయి.

'ఇ – టి – తి' అనే అక్షరాలు ఔప విభక్తికాలు. ఇవి విభక్తులను ఆధారం చేసుకుని, ఆదేశాలుగాను, ఆగమాలుగాను శబ్దాలకు వస్తాయి.

18. తద్ధితములు - తద్ధితాంతములు

నామవాచకములకు అర్థ విశేషమున చేరునట్టి ప్రత్యయములను "తద్ధితములు" అని అందురు. తద్ధితములు అంతమందుగల పదములను "తద్ధితాంతములు" అని అందురు.

ఉదా : తద్ధితము – తద్ధితాంతము

1. తనము – మంచితనము
2. ఇక – కలయిక
3. ఱికము – చుట్టఱికము

19. కృత్తులు - కృదంతములు

ధాతువులకు (క్రియలకు) అర్థవిశేషము చేరునట్టి ప్రత్యయములను 'కృత్తులు' అని అందురు. కృత్తుతి అంతమందు (చివర)గల పదములను 'కృదంతములు' అని అందురు.

ఉదా : **కృత్తు - కృదంతము**

1. త - చేత
2. బడి - ఏలుబడి

20. క్రియా విభక్తులు

క్రియలకు (ధాతువులకు) భూత, భవిష్యత్, వర్తమాన కాలములలో చేరెడి ప్రత్యయములను 'క్రియావిభక్తులు' అని అందురు.

ఉదా : చున్న - తినుచున్న, వ్రాయుచున్న.

కల - తినగల, వ్రాయగల.

21. కర్త - కర్మ - క్రియ

1. **కర్త :** క్రియకు ఆశ్రయమైనది 'కర్త.'

   ఉదా : రాముడు రావణుని చంపెను.

   ఈ వాక్యమునందు 'చంపెను' అను క్రియకు ఆశ్రయమైన 'రాముడు' కర్త.

2. **కర్మ :** క్రియాఫలములను పొందునది కర్మ.

   ఉదా : రాముడు రావణుని చంపెను. ఈ వాక్యమునందు 'చంపెను' అను క్రియ యొక్క ఫలమును పొందిన 'రావణుడు' కర్మ.

3. **క్రియ :** పనిని, స్థితిని తెలియజేయునది 'క్రియ'

   ఉదా : రాముడు రావణుని చంపెను. ఈ వాక్యమునందు 'చంపెను' అనునది క్రియ.

3. వాక్య ప్రకరణము

1. వాక్యము

అక్షరాల సముదాయం మాట. మాటల సముదాయం వాక్యం. అనేక వాక్యాల సముదాయం మహావాక్యం. అనేక మహావాక్యాల సముదాయం ఒక గ్రంథం. సంపూర్ణ అర్థము నిచ్చు పదముల సముదాయమే వాక్యమని సామాన్య నిర్వచనం.

ఉదా : రాముడు పాఠమును చదివెను.

2. వాక్య భేదములు - A

విషయబోధనను అనుసరించి వాక్యములు నాలుగు విధములు. అవి:

1. నిశ్చయార్థక వాక్యము.
2. ప్రశ్నార్థక వాక్యము.
3. ప్రార్థనాధ్యర్థకవాక్యము.
4. ఆశ్చర్యార్థక వాక్యము.

1. **నిశ్చయార్థక వాక్యము :** ఒక విషయమును తెలియజేయు వాక్యము నిశ్చయార్థక వాక్యము.

   ఉదా : రాముడు పాఠము చదివెను.

   ఈ నిశ్చయార్థక వాక్యములు రెండు విధములు. అవి :

   A) భావార్థక వాక్యము B) వ్యతిరేకార్థక వాక్యము

A. **భావార్థక వాక్యము :** ఒక విషయము జరిగినది అని తెలుపు వాక్యము భావార్ధక వాక్యము.

ఉదా : రాముడు బడికి వెళ్ళెను.

B. **వ్యతిరేకార్థక వాక్యము :** ఒక విషయము జరుగలేదు అని తెలియజేయు వాక్యము వ్యతిరేకార్థక వాక్యము.

ఉదా : రాముడు బడికి వెళ్ళలేదు.

2. **ప్రశ్నార్థక వాక్యము :** ప్రశ్నించుటకు ఉపయోగించు వాక్యము ప్రశ్నార్థక వాక్యము.

ఉదా : 1) సీత ఎక్కడకు వెళ్ళెను ?

2) రాముడు అన్నము తిన్నాడా ?

3. **ప్రార్థనాద్యర్థక వాక్యము :** ప్రార్థననుగాని, విధినిగాని, ఆజ్ఞనుగాని తెలియజేయు వాక్యము ప్రార్థనాద్యర్థక వాక్యము.

ఉదా : 1) దేవదేవా! రమ్ము, నను రక్షింపుమయ్యా ! (ప్రార్థన)

2) ఇటురమ్ము, అటువెళ్ళుము. (విధి)

3) నీవు దానిని చేయవలెను. (ఆజ్ఞ)

4. **ఆశ్చర్యార్థక వాక్యము :** ఆశ్చర్యము, భయము, సంతోషము, బాధ మొదలగువానిని తెలియజేయు వాక్యము ఆశ్చర్యార్థక వాక్యము.

ఉదా : భళిరే ! మేము జయించితిమి. (సంతోషం)

అయ్యో ! ఆమె మరణించినది. (బాధ)

3. వాక్య భేదములు - B

వాక్య నిర్మాణమును బట్టి వాక్యములు మూడు విధములు. అవి : 1) సామాన్య వాక్యము. 2) సంశ్లిష్ట వాక్యము. 3) సంయుక్త వాక్యము.

1. **సామాన్య వాక్యము :** ఒక సమాపక క్రియతో కూడిన వాక్యమును 'సామాన్య వాక్యము' అని అందురు.

   ఉదా : రాముడు ఊరికి వెళ్ళెను.

2. **సంశ్లిష్ట వాక్యము :** అనేక అసమాపక క్రియలు కల్గియుండి ఒక సమాపక క్రియగల వాక్యమును 'సంశ్లిష్టవాక్యము' అని అందురు.

   ఉదా : రాము ఇంటికి వచ్చి, అన్నం తిన్నాడు.

3. **సంయుక్త వాక్యం :** రెండుగాని, అంతకంటే ఎక్కువ సమాపక క్రియలుగల వాక్యమును 'సంయుక్త వాక్యము' అని అందురు.

   ఉదా : 1) రాముడు పాఠము చదివెను (మరియు) బడికి వెళ్ళెను.

   2) రాముడు రేపు వచ్చును లేక ఎల్లుండి వచ్చును.

A. సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యాలుగా మార్చుట.

నెం.	సామాన్య వాక్యం	సంయుక్త వాక్యం
1.	విమల తెలివైనది. విమల అందమైనది.	విమల తెలివైనదీ, అందమైనదీ.
2.	శాంత అక్క, సీత చెల్లెలు.	శాంత, సీత అక్క చెల్లెళ్ళు
3.	ఆయన పెద్దవాడు. ఈయన పెద్దవాడు.	ఆయనా, ఈయనా పెద్దవారు.
4.	ఆయన ప్రొఫెసరా ? ఆయన డాక్టరా?	ఆయన ప్రొఫెసరా ? డాక్టరా ?

5.	ఆమెకు మగపిల్లవాడా ? ఆమెకు ఆడపిల్లా ?	ఆమెకు మగపిల్లవాడా ? ఆడపిల్లా?
6.	రవి కవిత్వం రాస్తాడు. కథలు రాస్తాడు.	రవి కవిత్వమూ, కథలూ రాస్తాడు.
7.	మార్పులు ఉన్నాయి. పరిణామాలు ఉన్నాయి.	మార్పులూ పరిణామాలుకూడా ఉన్నాయి.
8.	రాణి గుంటూరు వెళ్ళిందో ? రాణి తెనాలి వెళ్ళిందో.	రాణి గుంటూరు వెళ్ళిందో ? తెనాలి వెళ్ళిందో ?
9.	చంపినవారు కొందరు. చచ్చినవారు కొందరు.	చంపినవారు, చచ్చినవారు కొందరే.
10.	ఆనాడు సైకిళ్ళు లేవు. ఆనాడు మోటారులూ లేవు.	ఆనాడు సైకిళ్ళు, మోటారులు లేవు.

B. సామాన్య వాక్యాలను సంశ్లిష్టవాక్యాలుగా మార్చుట.

నెం.	సామాన్య వాక్యం	సంశ్లిష్ట వాక్యం
1.	రాము ఇంటికి వచ్చాడు. రాము అన్నం తిన్నాడు.	రాము ఇంటికి వచ్చి, అన్నం తిన్నాడు.
2.	రాధ లైబ్రరీకి వెళ్ళింది. రాధ పుస్తకం తెచ్చింది.	రాధ లైబ్రరీకి వెళ్ళి, పుస్తకం తెచ్చింది.
3.	సీత అడవులకు వెళ్ళింది. సీత బాధలుపడింది.	సీత అడవులకు వెళ్ళి, బాధలు పడింది.
4.	దుర్గ మార్కెట్‌కి వెళ్ళింది. దుర్గ కూరలు తెచ్చింది.	దుర్గ మార్కెట్‌కి వెళ్ళి, కూరలు తెచ్చింది.
5.	రామారావు రాజకీయాల్లోకి వచ్చాడు. రామారావు ముఖ్యమంత్రి అయ్యాడు.	రామారావు రాజకీయాల్లోకి వచ్చి, ముఖ్యమంత్రి అయ్యాడు.

C. సంశ్లిష్ట వాక్యాలను సామాన్య వాక్యాలుగా మార్చుట

నెం.	సంశ్లిష్టవాక్యం	సామాన్య వాక్యం
1.	అతను మాట్లాడుతూ, అన్నం తింటున్నాడు.	అతడు మాట్లాడుతున్నాడు. అన్నం తింటున్నాడు.
2.	రాము కాఫీ తాగుతూ, చదువుతున్నాడు.	రాము కాఫీ తాగుతున్నాడు. రాము చదువుతున్నాడు.
3.	రాము మెట్లు దిగుతూ, దిక్కులు చూస్తున్నాడు.	రాము మెట్లు దిగుతున్నాడు. రాము దిక్కులు చూస్తున్నాడు.
4.	ఆమె బాగా పనిచేసి, అలసిపోయింది.	ఆమె బాగా పని చేసింది. ఆమె బాగా అలసిపోయింది.
5.	రాము బాగాతిని, బలిష్ఠంగా వున్నాడు.	రాము బాగా తిన్నాడు. రాము బలిష్ఠంగా ఉన్నాడు.

4. ప్రత్యక్ష కథనం - పరోక్ష కథనం (Direct & Indirect Sentence)

1. ప్రత్యక్ష కథనం : ఒక వ్యక్తి చెప్పిన మాటలను యథాతథంగా ఉన్నదున్నట్లు చెప్పటం ప్రత్యక్ష కథనం.

ఉదా : 1) 'నేను చదువుచున్నాను' అని సరళ చెప్పినది.
2) 'నేను వస్తాను' అని అతడు అన్నాడు.

2. పరోక్ష కథనం : వేరేవాళ్ళు చెప్పినదాన్ని, మన మాటల్లో చెబితే అది పరోక్ష కథనం

ఉదా : నేను చదువుతున్నానని సరళ చెప్పింది.

ప్రత్యక్ష వాక్యాలను పరోక్ష వాక్యాలుగా మార్చుట.

నెం.	ప్రత్యక్ష కథనం	పరోక్ష కథనం
1.	నేను నీతో "నేను సినిమాకు వెళ్తున్నాను" అని చెప్పాను.	నీతో నేను సినిమాకు వెళ్తున్నా నని చెప్పాను.
2.	అతడు నీతో 'నీవు ఇక్కడే వుండు' అని అన్నాడు.	అతడు నీతో నిన్ను ఇక్కడే ఉండమని అన్నాడు.
3.	అతడు నాతో "నీతో నేను తోడుగా ఉంటాను" అని అన్నాడు.	అతడు నాతో తాను తోడుగా ఉంటానని అన్నాడు.
4.	నీవు అతనితో "నీవు తొందరగా రా" అన్నావు.	నీవు అతనితో అతనిని తొందరగా రమ్మని అన్నావు.
5.	'నేను నా కూతురు దగ్గర ఉన్నాను' అని తాత అన్నాడు.	తాత తన కూతురు దగ్గర ఉన్నానని చెప్పాడు.

5. కర్తరివాక్యం - కర్మణి వాక్యం

'కర్త' ప్రధానంగా కలిగే వాక్యాలు 'కర్తరి వాక్యాలు'.

'కర్మ' ప్రధానంగా కలిగే వాక్యాలు 'కర్మణి వాక్యాలు'.

'కర్మణి వాక్యాల్లో 'కర్మ' ప్రధానంగా వుంటుంది. చేసే పనిని తెలియజేసే పదం 'కర్మ' అయితే, ఆ పనిని చేసేవాడు 'కర్త'. 'కర్మణి' అర్థంలో అంటే కర్మ ప్రధానంగా గల వాటిలో 'బడు, బడి' అనేవి క్రియకు

అనుసరించి ప్రయోగింప బడతాయి. దీని అసలురూపం 'పడు' అనేది. ఈ పడు అనేది ధాతువునకు (క్రియకు) వచ్చి చేరుతుంది. కర్మణి ప్రయోగం అంటే కర్మను బట్టి క్రియకు వచనాదులు వచ్చి చేరుతాయి. కర్తరి ప్రయోగమున కర్తను బట్టి క్రియావచనాలు వుంటాయి.

కర్మణి వాక్యం: 1) రామునిచే విభీషణుడు రక్షింపబడెను.

2) రామునిచే రాక్షసులు సంహరింపబడిరి.

మొదటి వాక్యంలో ఏకవచనం, రెండవ వాక్యంలో బహువచనం ఉన్నందున క్రియ మొదటిదాంట్లో ఏకవచనంగాను, రెండవదాంట్లో బహు వచనంగాను వుంది.

'కర్మణి ప్రయోగం' అనేది తెలుగు భాషలో లేదు. తెలుగు భాషకు సహజంకాదు. ఇది ఇతర భాషల నుండి వచ్చినది.

ఉదా ॥ రామునిచే విభీషణుడు రక్షింపబడ్డాడు.

రక్షించినవాడు రాముడు – కర్త.

రక్షణ పొందినవాడు విభీషణుడు – కర్మ.

కర్మ ప్రధానంగా కలిగినవి కనుక, ఈ వాక్యాలు కర్మణివాక్యాలు. దీన్ని కర్తరి వాక్యంలోనికి మారిస్తే 'రాముడు రావణుని రక్షించాడు' అని అవుతుంది.

Note :కర్తరి వాక్యంలో కర్తకు ప్రథమా విభక్తి వస్తుంది. కర్మకు ద్వితీయా విభక్తి వస్తుంది. ఒకోసారి కర్మణి వాక్యంలో కర్తకు తృతీయా విభక్తి, కర్మకు ప్రథమావిభక్తి వస్తుంది.

కొన్ని ఉదాహరణలు :

నెం.	కర్తరి వాక్యం	కర్మణి వాక్యం
1.	రాముడు సీతను పెండ్లాడాడు.	సీత రామునిచే పెండ్లాడ బడింది.
2.	ఇందిరను మతోన్మాదులు చంపారు.	ఇందిర మతోన్మాదులచే చంప బడెను.
3.	రాముడు రాక్షసులను సంహరించాడు.	రామునిచే రాక్షసులు సంహరింపబడిరి.
4.	చాసో బొండుమల్లెలు రచించారు.	బొండుమల్లెలు చాసోచేత రచింపబడినది.
5.	శివాజి రోషనారను తిరస్కరించాడు.	రోషనార శివాజీచే తిరస్కరింపబడింది.
6.	దాన్ని నేను రచించాను.	అది నాచే రచింపబడినది.
7.	'చేనేతదృక్పథం' రచయిత గోరా శాస్త్రి.	గోరా శాస్త్రిచేత 'చేనేత దృక్పథం' రచింపబడినది.

6. వ్యతిరేకార్థక వాక్యాలు

సూచన : మూడవ తరగతి నుండి వ్యతిరేక పదాలను నేర్చుకుంటున్నాం. 'ఔను' అంటే 'కాదు' 'లేదు' అనడమే వ్యతిరేకం. వ్యతిరేకార్థకం క్రియా పదానికే సాధారణంగా వస్తుంది. కనుక, దాన్ని గమనించుకుంటూ పోతే చాలా సులభంగా ఈ విషయంలో మంచి పరిజ్ఞానం సాధింపవచ్చు.

కొన్ని ఉదాహరణలు :

నెం.	సామాన్య వాక్యం	వ్యతిరేక వాక్యం
1.	అందరూ ఒక్కసారిగా మాట్లాడుతున్నారు.	అందరూ ఒక్కసారిగా మాట్లాడటం లేదు.
2.	రాముడు నిన్న వచ్చాడు.	రాముడు నిన్న రాలేదు.
3.	సీత బాగా చదువుచున్నది.	సీత బాగా చదవడం లేదు.
4.	నీవు బాగా పాడతావు.	నీవు బాగా పాడవు.
5.	నేను పొద్దున్న అన్నం తింటాను.	నేను పొద్దున్న అన్నం తినను.
6.	కృష్ణ ఉద్యోగం చేస్తున్నాడు.	కృష్ణ ఉద్యోగం చేయడం లేదు.
7.	కవులకు కొన్ని అభిమాన పదాలు వుంటాయి.	కవులకు కొన్ని అభిమాన పదాలు వుండవు.
8.	రాము కాలేజీలో చేరుతాడు.	రాము కాలేజీలో చేరడు.
9.	హీరోలకు అభిమానులు ఉంటారు.	హీరోలకు అభిమానులు ఉండరు.
10.	చిట్టి బావురుమన్నది.	చిట్టి బావురుమనలేదు.

7. ఆధునిక వచన భాషాపరివర్తనం (Modern Prose)

సూచన : కావ్య భాషకు సంబంధించి లేదా శిష్ట వ్యావహారికానికి సంబంధించిన వాక్యాలను ఇచ్చి, నేడు మనం మామూలుగా మాట్లాడుకొనే భాషా వాక్యాలుగా అంటే వ్యవహారిక భాషా వాక్యాలుగా వ్రాయటాన్నే 'ఆధునిక

వచన భాషాపరివర్తనం' అని అంటారు. సాధారణంగా కావ్యభాష నుండి ఆధునిక భాషలోనికి మార్చేటప్పుడు ఈ మార్పు పదాల్లోనూ, ప్రత్యయాల్లోనూ కనిపిస్తుంది.

కొన్ని ఉదాహరణలు :

నెం.	గ్రాంథిక భాష	ఆధునిక భాష
1.	మా వలని మోహంబు విడిచి యరుగుము.	మా మీద మోహం విడిచి వెళ్ళు.
2.	ప్రాణభయంబున గగనంబున కెగసి చనెను.	ప్రాణభయంతో ఆకాశానికి ఎగిరిపోయింది.
3.	ఈ పరతంత్ర జీవన మెట్లు భరింతురు ?	ఈ పరతంత్ర జీవనాన్ని ఎలా భరిస్తారు ?
4.	తక్కిన వాటితోపాటిదియు పండును.	తక్కిన వాటితోపాటు ఇదీ పండుతుంది.
5.	పచ్చికవోలె మృదువైనవాడను.	పచ్చికలా మృదువైనవాడిని.
6.	దైవ కృతమున కిల నసాధ్యంబుగలదే.	దైవకృతానికి ఇలమీద అసాధ్యం లేదు.
7.	కూడు తినెడి చోట కులభేద మేలకో.	కూడు తినే చోట కులభేదమెందుకో.
8.	నేను కఠినుడనని అందరందురు.	నేను కఠినుడను అని అందరూ అంటారు.
9.	అతని కతండె సాటి ఇమ్మహీతలంబునన్.	అతనికి అతడే సాటి ఈ మహీతలంలో.
10.	విధికృతము గడవ నేరగలావే.	విధికృతం దాటటం శక్యమా ?

8. విరామ చిహ్నములు (Marks of Punctuation)

చదువునపుడు, వ్రాయునపుడు పదాలమధ్య, వాక్యాలమధ్య ఎక్కడ ఆపాలో, ఎక్కడ ఆగాలో, ఎలా అర్థం చేసుకోవాలో తెలిపేవి విరామ చిహ్నములు.

విరామము అంటే ఆపటం. చిహ్నం అంటే గుర్తు.

విరామ చిహ్నములు పది. అవి :

1. బిందువు లేక ఫుల్‌స్టాప్ (Full stop)
2. వాక్యాంశ బిందువు లేక కామా (Comma)
3. అర్ధ బిందువు లేక సెమికోలన్ (Semi colon)
4. న్యూన బిందువు లేక కోలన్ (Colon)
5. అనుకరణ చిహ్నము లేక ఉద్ధరణ చిహ్నము లేక క్వటేషన్ మార్క్స్ (Quotation Marks)
6. ప్రశ్నార్థకము లేక క్వశ్చన్ మార్క్ (Question Mark)
7. ఆశ్చర్యార్థకము లేక ఎక్స్‌క్లమేటరీ మార్క్ (Exclamatory mark)
8. పొడవు గీత (Em dash)
9. కుండలీకరణములు (బ్రాకెట్స్) (Brackets)
10. మూడు చుక్కలు

1. బిందువు (•) ఫుల్‌స్టాప్ : వాక్యం పూర్తి అయినప్పుడు పూర్తి అయినట్లుగా తెలియజేయటాన్ని సూచించటానికి (.) బిందువు పెడతారు.

1. నిశ్చయార్థక, ప్రార్థనాద్యర్థక వాక్యముల చివర బిందువు వచ్చును.
   ఉదా : రాముడు బుద్ధిమంతుడు, ఇటురమ్ము.

2. సంక్షిప్త రూపములలో కూడా బిందువు వచ్చును.

ఉదా : క్రీ.శ. (క్రీస్తు శకము)
కి.మీ. (కిలోమీటరు)
సి.నా.రె. (సి. నారాయణరెడ్డి)
శ్రీ.శ్రీ. (శ్రీరంగం శ్రీనివాసరావు)

2. వాక్యాంశ బిందువు (,) కామా

చెప్పవలసిన అంశం ముగియనప్పుడు, అసమాపక క్రియలనువాడి, వాక్యం పూర్తిగానప్పుడు వాక్యాంశ బిందువును (కామా) ఉపయోగిస్తాము. వాక్యాంశ బిందువు ఏక మాత్రకాలపు విరామమును సూచించును. ఇది ఈ క్రింది స్థలములలో వచ్చును.

→ వ్యక్తుల పేర్ల తరువాత చేర్చు డిగ్రీలకు, బిరుదులకు, పదవులకు ముందు వచ్చును.

ఉదా : 1) శ్రీ వి. వేణుగోపాలరావు, బి.ఎస్.సి., బి.ఇడి.
2) శ్రీ ఎస్.ఎల్. ప్రసన్నాంజనేయ శర్మ, ఎం.ఎ. (తెలుగు), ఎం.ఎ. (సంస్కృతం), పి.హెచ్.డి. (సంస్కృతం).
3) శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, కవిసామ్రాట్.

→ అన్వయమునందు సమీపబంధము కలిగిన నామవాచకములు, విశేషణములు, అసమాపక క్రియలు వరుసగా వచ్చినప్పుడు వాటి మధ్య ఈ వాక్యాంశ బిందువు వచ్చును.

ఉదా : 1) కందుకూరి వీరేశలింగం గొప్పకవి, నవలారచయిత, సంఘ సంస్కర్త.

2) శ్రీరాముడు బుద్ధిమంతుడు, గుణవంతుడు. (విశేషణములు)

3) దుర్గ గుంటూరు వెళ్ళి, కాలేజీలో చేరి, బాగా చదివి, పట్టభద్రురాలైనది. (అసమాపక క్రియలు)

→ ఉత్తరము వ్రాయునప్పుడు ప్రారంభంలోను, చివరను చేయు సంబోధనముల చివర ఈ వాక్యాంశ బిందువు వచ్చును.

ఉదా : 1) ప్రియమైన రవికి, నీ స్నేహితుడు.

2) పూజ్యులైన నాన్నగార్కి, మీ కుమారుడు.

3. అర్థబిందువు (;) సెమీకోలను :

ఒక పెద్దవాక్యములో భాగంగా వుండే చిన్న వాక్యాల చివర అర్థ బిందువు వస్తుంది. ఇది ద్విమాత్రకాలపు విరామమును సూచించును.

ఉదా : 1) ప్రేమ అడిగిపుచ్చుకునేది కాదు; కాని, అడిగినా ప్రేమించరు కొందరు.

2) జీవితేచ్ఛ లేకపోతే సృష్టిలేదు; స్థితిలేదు; లయము లేదు.

4. న్యూన బిందువు (:) కోలన్ :

వాక్యాల్లో వరుసగా కొన్ని పదాల పట్టిక ఇచ్చుటకు ముందు న్యూన బిందువు (కోలన్) వచ్చును. ఇది మూడు మాత్రల కాలపు విరామమును సూచించును.

ఉదా : భాషా భాగములు ఐదు. అవి : నామవాచకము, సర్వనామము, క్రియ.....

5. అనుకరణ చిహ్నములు (“ – ”) క్వటేషన్ మార్క్స్ :

ప్రత్యక్షానుకరణమునందును, ఉద్ధరణ వాక్యములను ఉదహరించు నపుడును అనుకరణ చిహ్నములు వచ్చును.

ఉదా : 1) "ఓం నమోనారాయణాయ" అని స్వామి నాకు మంత్రోపదేశం చేశారు.

2) "ప్రకృత్యారాధనా హృదయం ఉండాలి" అని భావకవులు చెప్తారు.

3) "నేను వస్తున్నాను" అని రవి అన్నాడు.

6. ప్రశ్నార్థకము (?) క్వశ్చన్ మార్క్ :

ఏదైనా విషయాన్ని గూర్చి ఎదుటివారిని అడిగేటప్పుడు ఆ వాక్యం చివర ప్రశ్నార్థక చిహ్నమును (?) ఉపయోగిస్తారు.

ఉదా : 1) శ్రీరాముడు ఎటువంటి రాజు ?

2) వాక్యకరణ విజ్ఞానం ఏం చెబుతున్నది ?

7. ఆశ్చర్యార్థకం (!) ఎక్స్‌క్లమేటరీ మార్క్ :

ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని, భయాన్ని, వింతను, మెచ్చుకోలును, తెలిపే పదాల చివర ఈ గుర్తు '!' ఉపయోగిస్తారు.

ఉదా : 1) అయ్యో ! ఎంత కష్టకాలము.

2) భళా ! బాగున్నావురా !

3) అబ్బా ! ఎంత ఆశ్చర్యము.

8. పొడవుగీత (–) ఎండాష్

వాక్యంలో వచ్చే విషయాలకు వివరణ ఇచ్చేటప్పుడు పొడవుగీతను వాడుతారు.

ఉదా : 1) శ్రీరాముడు –దశరథుని కుమారుడు – అయోధ్యకు రాజు.

2) రాముడు–యాదవ వంశంలోవాడైన బలరాముడు – రోహిణిని వివాహమాడినవాడు

3) దుర్యోధనుడు – ధృతరాష్ట్రుని కుమారుడు – రారాజు.

9. కుండలీకరణము (బ్రాకెట్) :

భాషా పదాల వివరణ ఇచ్చుటకు, ఇతర నామాలు తెలుపుటకు, వివరణ ఇచ్చుటకు, అంకెలను అక్షరములలో వ్రాయునప్పుడును ఈ 'కుండలీకరణము' ను వాడుదురు.

ఉదా : 1) కాంతివేగము (సెకనుకు మూడు లక్షల కిలో మీటర్లు)ను నక్షత్రముల మధ్య దూరమును కొలుచుటకు ఉపయోగించుదురు.

2) మనోవేగాన్ని (కొలుచుటకు వీలులేని వేగాన్ని) ఇదీ అని వివరింపలేము.

3) వ్యాకరణము (Grammar), వేదయుగం (Vedic period).

10. మూడు చుక్కలు : ...

వాక్యములో చెప్పవలసిన మాటలు లోపించినప్పుడు అక్కడ ఏవో మాటలు ఉన్నాయని చెప్పటాన్ని సూచించడానికిగాను మూడు చుక్కలను ఉపయోగిస్తారు. వాక్యాంతములో బిందువుతో కలసి మొత్తం నాలుగు చుక్కలు అగును.

ఉదా : 1) "అతడు పాఠమును ...

2) ఒక అండిలో శాసనం ఇలా వుంది

స్వస్తిశ్రీ శక సంవత్సరం 1896లో కృష్ణవర్మ మహారాజు తమ ... పేరిట ఈ దానశాసనాన్ని వ్రాయించారు.

4. సంధి ప్రకరణము

1. సంధి

సూత్రం : "పూర్వ పరస్వరంబులకుం బరస్వరం బేకాదేశంబగుట సంధియనం బడు". అనగా మొదటి అచ్చునకు తరువాతి అచ్చుపరము కాగా ఆ రెండు అచ్చులకు మారుగ రెండవ అచ్చే ఆదేశమగుటను 'సంధి' అని అందురు.

ఉదా : రాముడు + అతడు = రాముడతడు.

ఎవరు + ఏమి = ఎవరేమి.

2. సంధి - భేదములు

సంధులు సంస్కృతంలో స్థూలంగా చెప్పుకోవాలంటే మూడు రకములు. అవి. 1) ఆగమ సంధులు 2) ఆదేశ సంధులు 3) ఏకాదేశ సంధులు

1. **ఆగమ సంధులు :** ఆగమము అనగా మిత్ర వదాగమః మిత్రునివలె వచ్చి పక్కన చేరునది. అంటే సంధి జరుగుతున్నప్పుడు పూర్వ, పర వర్ణాలమధ్య వున్న అక్షరాలను వేటిని తొలగించకుండా వాటి రెంటి మధ్యా మరొక అక్షరం వచ్చి చేరితే అది 'ఆగమం' అయి, అలా ఆగమములుగా వచ్చే అక్షరాలతో ఏర్పడే సంధులు 'ఆగమ సంధులు' అవుతాయి. సంస్కృతంలో తుగాగమ, దుగాగమ, యడా

గమ సంధులు. ఇలాంటివి తెలుగులో యడాగమంతో ప్రారంభమయి, పుగాగమ, టుగాగమ, నుగాగమ, దుగాగమ, రుగాగమ అంటూ ఎన్నో వున్నాయి.

2. **ఆదేశ సంధులు :** ఆదేశం అంటే 'శతృవదాదేశ' అని చెప్పవచ్చు. సంధి జరిగేటప్పుడు ఉన్న అక్షరాలను తొలగించి వేరే అక్షరాలు వాటి స్థానంలో రావటం 'ఆదేశం' అని అంటారు. ఇలా ఆదేశాలుగా వస్తున్న అక్షరాలతో సంధి జరిగితే అవి 'ఆదేశ సంధులు'. సంస్కృతంలో యణాదేశ సంధి, అనునాసిక సంధులు ఆదేశ సంధులు. తెలుగులో పుంప్వాదేశ, గసడదవాదేశ సంధులను ఆదేశ సంధులుగా పేర్కొనవచ్చు.
3. **ఏకాదేశ సంధులు :** పూర్వపర వర్ణముల రెంటి స్థానంలో ఒకటి మాత్రమే వస్తే అది ఏకాదేశం. సంస్కృతంలో సవర్ణ, గుణ, వృద్ధి సంధులు వంటివి ఏకాదేశ సంధులు. ఉకార, ఇకార సంధుల లాంటివి తెలుగులో ఏకాదేశ సంధులు.

3. సంస్కృత సంధులు - తెలుగు సంధులు

1. **సంస్కృత సంధులు :** సంస్కృత పదముల మధ్య జరుగు సంధులను 'సంస్కృత సంధులు' అని అందురు.
   ఉదా : సవర్ణ, గుణ, వృద్ధి మొ॥ సంధులు
2. **తెలుగు సంధులు :** తెలుగు పదముల మధ్య జరుగు సంధులను 'తెలుగు సంధులు' అని అందురు.
   ఉదా : అకార, ఇకార, త్రిక మొ॥ సంధులు

4. అచ్సంధులు - హల్సంధులు

1. **అచ్సంధి :** అచ్చుల మధ్య జరుగు సంధిని 'అచ్సంధి' అని అందురు.
   ఉదా : 1. విద్యా + ఆలయము = విద్యాలయము. (సవర్ణదీర్ఘసంధి)
   2. దేవ + ఇంద్రుడు = దేవేంద్రుడు. (గుణసంధి).
2. **హల్సంధి :** హల్లుల మధ్య జరుగు సంధిని 'హల్సంధి'
   ఉదా : 1. జగత్ + నాటకము = జగన్నాటకము. (అనునాసిక సంధి)
   2. శరత్ + చంద్ర = శరచ్చంద్ర. (శ్చుత్వ సంధి)

5. సంధి కార్యములు

1. **ఆదేశము :** 'శత్వవదాదేశః' అంటే ఒక అక్షరమును తొలగించి, వేరొక అక్షరము శత్వవువలె వచ్చి చేరుటను 'ఆదేశము' అని అందురు.
   ఉదా : 1) నడు + ఇల్లు = నట్టిల్లు.
   2) కడు + ఎదురు = కట్టెదురు.
   సంధి పదములలో ద్విరుక్త టకారమ (ట్ట్) ఆదేశముగా వచ్చినది
2. **ఆగమము :** 'మిత్రవదాగమః' అంటే రెండు పదముల మధ్య మరొక అక్షరము మిత్రునివలె అదనముగా వచ్చి చేరుటను 'ఆగమము' అని అందురు.
   ఉదా : మా + అమ్మ = మాయమ్మ (యడాగమ సంధి)
3. **ఏకాదేశం :** రెండు పదాలుండే సంధిలో పూర్వపదం చివర వుండే అక్షరానికి, పరపదం మొదట వుండే అక్షరానికి ఆ రెండింటిలో

ఏదో ఒకటిగాని, లేదా రెండింటినీ తీసేసి మరొక అక్షరం ఒక్కటిగాని వచ్చి చేరటాన్ని 'ఏకాదేశం' అంటారు.

ఉదా : రామ + ఆలయం → రామ్+అ+ఆ+లయం – ఈ రెండు అ ఆకారాలస్థానంలోనూ పరపదం మొదటి అక్షరం అయిన 'ఆ' అనేది ఒక్కటేవచ్చి చేరింది. అప్పుడు 'రామాలయం' అయింది.

4. **నిత్యము :** విధించిన సంధి కార్యము తప్పని సరిగా జరుగుటను 'నిత్యము' అని అందురు.

   ఉదా : సీత + అమ్మ = సీతమ్మ.

   రామ + అయ్య = రామయ్య.

5. **విభాష (వైకల్పికము) :** విధించిన సంధి కార్యము ఒకసారి వచ్చుట, మరియొకసారి రాకపోవుటను 'విభాష' లేక వైకల్పికము అని అందురు.

   ఉదా : ఏమి + అంటివి = ఏమ్మంటివి. (సంధికార్యము జరిగినప్పుడు) ఏమియంటివి (సంధికార్యము జరుగనప్పుడు).

6. **బహుళము :** విధించిన కార్యము నిత్య, నిషేధ, వికల్ప, అన్య విధములుగా జరుగుటను 'బహుళము' అని అందురు.

   ఉదా : 1) సీత + అమ్మ = సీతమ్మ. (నిత్యం)

   2) మేన + అల్లుడు = మేనల్లుడు. (వికల్పం)

   3) అమ్మ + ఇచ్చెను = అమ్మఇచ్చెను. (నిషేధము)

   4) ఒక + ఒక = ఒకానొక. (అన్యవిధము)

7. **ద్విత్వము :** ఒక హల్లు క్రింద అదేహల్లు వచ్చినచో దానిని 'ద్విత్వము' అని అందురు.

   ఉదా : అమ్మ – నాన్న వీటి యందు 'మ్మ' 'న్న' అనునవి ద్విత్వములు

8. **ద్విరుక్తము :** రెండుసార్లు చెప్పబడినది 'ద్విరుక్తము'

   ఉదా : ఔర+ఔర = ఔరౌర. ఇందు 'ఔర' అనునది ద్విరుక్తము.

9. **సంయుక్తము :** ఒక హల్లు క్రింద వేరొక హల్లు వచ్చి ఉండటాన్ని 'సంయుక్తం' అంటారు. 'సంయుక్తం' అంటే కూడిక, కలిసి అని అర్థాలు.

   ఉదా : రత్నము, జోత్స్న వీటిలో 'త్న' 'త్స్న' అనునవి సంయుక్తములు. ఎన్ని యితర హల్లులయినా ఒక దాని క్రింద ఒకటి కలసి వుండవచ్చు.

10. **సంశ్లేషము :** సంధికార్యము జరుగనప్పుడు మొదటి పదము చివరి హల్లు, రెండవపదము మొదటి హల్లుతో చేరుటను 'సంశ్లేషము' అని అందురు.

    ఉదా : పూచెన్ + కలువలు = పూచెఁగలువలు, పూచెంగలువలు, పూచెన్గలువలు.

    ఇందు 'న్గ' అనునది సంశ్లేషము జరిగిన తరువాత ఏర్పడినది.

11. **ఆమ్రేడితము :** రెండుసార్లు చెప్పబడిన పదములలోని రెండవ పదము ఆమ్రేడితము.

    ఉదా : ఔర + ఔర = ఔరౌర.

    ఇందులో రెండవసారి చెప్పబడిన 'ఔర' ఆమ్రేడితము.

12. **తపరకరణం :** అత్తు, ఇత్తు, ఉత్తు అని ఇలా చెప్పటాన్ని 'తపరకరణం' అని అంటారు. ఇలా తపరకరణం చేసి చెబితే అది హ్రస్వము అయిన అక్షరాన్ని నిర్దేశిస్తోందని అర్థం.

ఉదా : 1) అత్తు – హ్రస్వమయిన అకారం అని అర్థం – 'అ'

2) ఇత్తు – హ్రస్వమయిన ఇకారం అని అర్థం – 'ఇ' మొ॥

13. భృశార్థం : 'మిక్కిలి' అని చెప్పడానికి 'భృశార్థం' అంటారు.

ఉదా : కడ + కడ = కట్టకడ ఇక్కడ. 'కడ' అనేది 'బాగా', 'మిక్కిలి' అనే అర్థంతో వాడబడింది.

14. స్వత్వము : 'స్వత్వం' అంటే ప్రకృతి భావము. 'స్వత్వం' అంటే 'సహజం' అని అర్థం. చిన్నయసూరి "స్వత్వం బనగా ద్రుతంబునకు ప్రకృతి భావంబు" అని చెప్పియుండెను.

ఉదా : పూచెను + కలువలు = పూచెఁగలువలు.
పూచెంగలువలు.
పూచెన్గలువలు.
పూచెనుఁగలువలు.

ఇందులో 'పూచెనుఁగలువలు' అని ఉండటాన్ని స్వత్వరూపము అని అంటారు.

6. సంస్కృత సంధులు

1. సవర్ణదీర్ఘ సంధి : అ – ఇ – ఉ – ఋ అనే అచ్చులకు అవే అచ్చులు పరం అయితే (సవర్ణాచ్చులు పరమయితే) వాటి దీర్ఘం ఏకాదేశంగా వస్తుంది.

ఉదా : 1. ప్రళయ + అగ్ని = ప్రళయాగ్ని.

2. గౌరి + ఈశ = గౌరీశ.

3. భాను + ఉదయము = భానూదయము.

4. పితృ + ఋణము = పిత్రృణం.

2. గుణసంధి : అకారమునకు ఇ-ఉ-ఋలు పరమగునపుడు క్రమముగా ఏ - ఓ - అర్‌లు ఏకాదేశమగును.

'ఏ - ఓ - అర్' లను గుణములు అని అందురు.

ఉదా : 1) ఉప + ఇంద్రుడు = ఉపేంద్రుడు.

2) పురుష + ఉత్తముడు = పురుషోత్తముడు.

3) మహా + ఋషి = మహర్షి.

3. వృద్ధి సంధి : అకారమునకు ఏ - ఐలు పరమగునపుడు 'ఐ' కారమును, 'ఓ-ఔ'లు పరమగునపుడు 'ఔ' కారమును ఏకాదేశమగును.

'ఐ - ఔ'లను వృద్ధులు అని అందురు.

ఉదా : 1) ఏక + ఏక = ఏకైక

2) మహా + ఓషధి = మహౌషధి

4. యణాదేశ సంధి : ఇ - ఉ - ఋ లకు అసమానమయిన అచ్చులు పరమగునప్పుడు క్రమంగా య - వ - ర - లు ఆదేశమగును.

య - వ - ర - లను 'యణ్ణులు' అని అందురు.

ఉదా : 1) ప్రతి + అక్షము = ప్రత్యక్షము.

2) గురు + ఆజ్ఞ = గుర్వాజ్ఞ.

3) పితృ + ఆర్జితము = పిత్రార్జితము.

5. అనునాసిక సంధి : క – చ – ట – త ప లకు న – మ లు పరమైతే క్రమంగా ఙ – ఞ – ణ – న – మలు ఆదేశమగును.

ఉదా : 1) వాక్ + మయము = వాఙ్మయము.

2) ప్రాక్ + ముఖము = ప్రాఙ్ముఖము.

3) దిక్ + నాగుడు = దిఙ్నాగుడు.

4) జగత్ + నాటకము = జగన్నాటకము.

5) మత్ + మయము = మృణ్మయము.

6. శ్చుత్వసంధి : స–కార, తవర్గములకు, శ – కార, చ–వర్గము పరమగునపుడు శ–కార, చ–వర్గములు వచ్చును.

ఉదా : 1) మనస్ + శాంతి = మనశ్శాంతి.

2) సత్ + జనులు = సజ్జనులు.

3) సత్ + చరిత్రము = సచ్చరిత్రము.

4) శరత్ + చంద్రుడు = శరచ్చంద్రుడు.

7. జస్త్వసంధి : క – చ – ట – త పలకు అచ్చులు, వర్గ తృతీయాక్షరములు (గ–జ–డ–ద–బలు) హ – య – వ – ర లు పరమగునపుడు క్రమముగా గ – జ – డ – ద – బ లు ఆదేశమగును.

ఉదా : 1) వాక్ + ఈశుడు = వాగీశుడు.

2) సత్ + వంశము = సద్వంశము.

3) సుప్ + అంతము = సుబంతము.

4) షట్ + అంగములు = షడంగములు.

5) జగత్ + ఈశుడు = జగదీశుడు.

6) వాక్ + యుద్ధము = వాగ్యుద్ధము.

8. పరసవర్ణసంధి : 'పదాంతమందున్న' 'త' కారమునకు 'ల' కారము పరమగునపుడు 'ల' కారము ఆదేశముగా వచ్చును.

ఉదా : 1) సత్ + లాపము = సల్లాపము

2) విద్యుత్ + లత = విద్యుల్లత

9. ష్టుత్వ సంధి : స-కార, తవర్గలకు, ష-కార, ట-వర్గలతో యోగం ఉన్నప్పుడు క్రమంగా ష-కార, ట-వర్గలు ఆదేశంగా వస్తాయి.

ఉదా : 1) తత్ + టీకా = తట్టీకా.

2) పేష్ + తా = పేష్టా.

3) రామస్ + షష్ఠః = రామష్షష్ఠః.

10. విసర్గ సంధి :

1. హ్రస్వ అకారం మీది విసర్గకు 'అవర్ణం'గాని, వర్గ తృతీయ, చతుర్థ పంచమాక్షరాలుగాని, హ-య-వ-ర-ల అనే అక్షరాలు గాని పరం అయితే విసర్గకు లోపం వచ్చి దానికి ముందున్న హ్రస్వ అకారానికి ఓకారం ఆదేశంగా వస్తుంది.

ఉదా : 1) ఇతః + అధికం = ఇతోధికం.

2) పయః + ధరం = పయోధరం.

3) శిరః + వేదన = శిరోవేదన.

2. విసర్గకు ముందు అకారేతర అచ్చు పరమగునపుడు విసర్గకు రేఫం - అంటే 'ర' కారం వస్తుంది.

ఉదా : 1) ముహుః + ముహుః = ముహుర్ముహుః.

2) చతుః + ముఖుడు = చతుర్ముఖుడు.

3) ధనుః + బాణములు = ధనుర్బాణములు.

3. అహస్, స్వస్, అంతస్, ప్రాతస్, పునస్ శబ్దాల 'స' కారానికి రేఫ అంటేర కారం వస్తుంది.

ఉదా : 1) అహస్ + నిశలు = అహర్నిశలు.

2) పునస్ + ముద్రించు = పునర్ముద్రించు.

3) అంతము + జాతీయ = అంతర్జాతీయము.

4) పునస్ + ఉద్ధరణ = పునరుద్ధరణ.

4. విసర్గకు శ – ష – స లు పరమగునపుడు శ – ష – స లే ఆదేశమగును.

ఉదా : 1) తపః + శక్తి = తపశ్శక్తి.

2) చతుః + షష్టి = చతుష్షష్టి.

3) ఉచ్చైః + స్వరము = ఉచ్చైస్స్వరము.

4) నభః + సుమం = నభస్సుమం.

5. ఇస్ – ఉస్ అంతమందుగల పదాలలోని సకారం 'ష' కారంగా మారుతుంది.

ఉదా : 1) బహిస్ + కారం = బహిష్కారం.

2) దుస్ + కరం = దుష్కరం.

3) నిస్ + కారణం = నిష్కారణం.

4) ధనుస్ + ఖండం = ధనుష్కండం.

6. విసర్గకు క – ఖ – ప – ఫ లు పరమగునపుడు విసర్గాదేశమే అగును అనగా మార్పు వుండదు.

ఉదా : 1) శిరః + కంపము = శిరఃకంపము.

2) తేజః + పుంజము = తేజఃపుంజము.

3) మనః + ఫలకము = మనఃఫలకము.

4) తపః + ఫలము = తపఃఫలము.

7. తెలుగు సంధులు

1. ఉకార సంధి :

సూత్రం : 'ఉత్తునకచ్చు పరంబగునపుడు సంధియగు'. హ్రస్వ ఉకారమునకు అచ్చుపరమగునపుడు సంధి జరుగును.

ఉదా : 1) రాముడు + అతడు = రాముడతడు.

2) మనము + ఉంటిమి = మనముంటిమి.

3) దిక్కు + ఇది = దిక్కిది.

2. అకార సంధి :

సూత్రం : 'అత్తునకు సంధి బహుళముగానగు'

ఉదా : 1) మేన + అల్లుడు = మేనల్లుడు, మేనయల్లుడు.

2) పుట్టిన + ఇల్లు = పుట్టినిల్లు, పుట్టినయిల్లు.

Note : బహుళ గ్రహణంబుచేత స్త్రీవాచక, తత్సమ సంబోధ నాంతంబులకు సంధిలేదు.

1. అమ్మ + ఇచ్చెను = అమ్మయిచ్చెను.
2. దూత + ఇతడు = దూతయితడు.

3. ఇకార సంధి :

సూత్రం : 1) 'ఏమ్యాదుల యిత్తునకు సంధి వైకల్పికముగానగు'

ఉదా : 1) ఏమి + అయ్యె = ఏమయ్యె, ఏమియయ్యె.

2) మఱి + ఏమి = మరేమి, మరియేమి.

3) హరికిన్ + ఇచ్చె = హరికిచ్చె, హరికినిచ్చె.

ఏమి – మఱి – కి – అది – అవి, ఇది – ఇవి,

ఏది – ఏమి అనునవి ఏమ్యాదులు

2. క్రియాపదంబులందిత్తునకు సంధివైకల్పికముగానగు.

ఉదా : 1) వచ్చితిరి + అప్పుడు = వచ్చితిరప్పుడు, వచ్చిరియప్పుడు.

2) వచ్చితిమి + ఇప్పుడు = వచ్చితిమిప్పుడు, వచ్చితిమియిప్పుడు.

3. మధ్యమ పురుష క్రియల యందిత్తునకు సంధియగు.

ఉదా : 1) ఏలితివి + అపుడు = ఏలితివపుడు.

2) ఏలితి + ఇపుడు = ఏలితిపుడు.

3) ఏలితిరి + ఇపుడు = ఏలితిరిపుడు.

4. క్త్వార్థంబైన యిత్తునకు సంధిలేదు.

ఉదా : వచ్చి + ఇచ్చెను = వచ్చియిచ్చెను.

4. యడాగమ సంధి :

సూత్రం : సంధిలేనిచోట స్వరంబుకంటెం బరంబయిన స్వరంబునకు యడాగమంబగు.

ఉదా : 1) మా + అమ్మ = మాయమ్మ.

2) మీ + ఇల్లు = మీ యిల్లు.

3) మా + ఊరు = మాయూరు.

5. ద్విరుక్తటకారా దేశసంధి :

సూత్రం : కుఱు – చిఱు – కడు – నడు – నిడు శబ్దముల 'అ – డ' లకచ్చు పరంబగునపుడు ద్విరుక్తటకారంబగు.

ఉదా : 1) కుఱు + ఉసురు = కుట్టుసురు.

2) చిఱు + ఎలుక = చిట్టెలుక.

3) కడు + ఎదురు = కట్టెదురు.

4) నడు + ఇల్లు = నట్టిల్లు.

5) నిడు + ఊరుపు = నిట్టూరుపు.

6. అపదాదిస్వరసంధి :

సూత్రం : అంద్వవగాగ మంబులందప్పన పదాది స్వరంబు పరంబ గునపుడచ్చునకు సంధియగు.

ఉదా : 1) మూర + ఎడు = మూరెడు.

2) వీసె + ఎడు = వీసెడు.

3) అర్థ + ఇంచు = అర్థించు.

4) నిర్జి + ఇంచు = నిర్జించు.

7. సరళాదేశ సంధి :

సూత్రం : 1) ద్రుత ప్రకృతికము మీది పరుషములకు సరళములగు.

ఉదా : 1) పూచెను + కలువలు = పూచెనుగలువలు

2) తోచెను + చుక్కలు = తోచెనుజుక్కలు

3) చేసెను + టక్కులు = చేసెనడక్కులు

2) ఆదేశ సరళములకు ముందున్న ద్రుతమునకు బిందు సంశ్లేషములు విభాషనగు.

ఉదా : పూచెను + గలువలు = పూచెంగలువలు

పూచెఁగలువలు, పూచెన్గలువలు, పూచెను గలువలు

3) ద్రుతమునకు సరళ స్థిరంబులు పరంబగునపుడు సంశ్లేషలు విభాషణగు.

ఉదా : వచ్చెను + గోవులు = (సరళము).

వచ్చెగోవులు. (లోపము).

వచ్చెన్గోవులు. (సంశ్లేషము).

వచ్చెను గోవులు. (స్వత్వము).

మెఱసెను + ఖడ్గము = (స్థిరము).

మెఱసె ఖడ్గము. (లోపము)

మెఱసెన్ఖడ్గము (సంశ్లేషము)

మెఱసెనుఖడ్గము (స్వత్వము.)

4) వర్గయుక్సరళములు పరమగునపుడొకానొకచో ద్రుతమునకు పూర్ణ బిందువును గానంబడియెడి.

ఉదా : 1) వచ్చెను + ధాత్రీపతి = వచ్చెంధాత్రీపతి.

2) పాడెను + గంధర్వుడు = పాడెంగంధర్వుడు.

8. గసడదవాదేశ సంధి :

సూత్రం : 1) ప్రథమ మీది పరుషములకు గసడదవలు బహుళముగానగు.

ఉదా : 1) వాడు + కొట్టె = వాడుఁగొట్టె, వాడుకొట్టె.

2) నీవు + టక్కరి = నీవుడక్కరి, నీవుటక్కరి.

3) వారు + పోరు = వారువోరు, వారుపోరు.

4) రారు + కదా = రారుగదా, రారుకదా.

2) తెలుగు మీది సాంస్కృతిక పరుషములకు గసడదవలురావు.

ఉదా : 1) వాడు + కంసారి = వాఁడుకంసారి.

2) వీడు + చక్రపాణి = వీఁడుచక్రపాణి.

3) ఇది + పథ్యము = ఇది పథ్యము.

3) ద్వంద్వంబుపయి పరుషములకు గసడదవలగు.

ఉదా : 1) కూర + కాయ = కూరగాయలు.

2) కాలు + చేయి = కాలుసేతులు.

3) తల్లి + తండ్రి = తల్లిదండ్రులు.

9. టుగాగమ సంధి : సూత్రం :

1) కర్మధారయంబులందుత్తున కచ్చుపరంబగునపుడు టుగాగమంబు విభాషనగు.

ఉదా : 1) కఱకు + అమ్ము = కఱకుటమ్ము.

2) నిగ్గు + అద్దము = నిగ్గుటద్దము.

3) సరసము + అలుక = సరసపుటలుక.

2) కర్మధారయంబునందుఁబేర్వాది శబ్దములకచ్చుపరంబగునపుడు టుగాగమంబు విభాషనగు.

ఉదా : 1) పేరు + ఉరము = పేరుటురము, పేరురము.

2) చిగురు + ఆకు = చిగురుటాకు, చిగురాకు.

3) పొదరు + ఇల్లు = పొదురుటిల్లు, పొదరిల్లు.

10. రుగాగమ సంధి :

1) పేదాది శబ్దంబుల కాలు శబ్దము పరంబగునపుడు కర్మధారయంబు నందు రుగాగమంబగు.

ఉదా : 1) పేద + ఆలు = పేదరాలు.

2) బీద + ఆలు = బీదరాలు.

2) కర్మధారయంబునం దత్సమంబుల కాలుశబ్దము పరంబగునపుడత్వంబున కుత్వంబును రుగాగమంబునగు.

ఉదా : 1) ధీర + ఆలు = ధీరురాలు.

2) గుణవంత+ఆలు = గుణవంతురాలు.

11. అమ్రేడిత సంధి :

1) అచ్చున కామ్రేడితంబు పరంబగునపుడు సంధి తరచుగానగు.

ఉదా : 1) ఔర + ఔర = ఔరౌర.

2) ఓహో + ఓహో = ఓహోహో.

3) ఏమి + ఏమి = ఏమేమి, ఏమియేమి.

2) ఆమ్రేడితంబు పరంబగునపుడు కడాదులందు తొలియచ్చు మీది వర్ణంబులకెల్ల నదంతంబగు ద్విరుక్తటకారంబగు.

ఉదా : 1) కడ + కడ = కట్టకడ.

2) ఎదురు + ఎదురు = ఎట్టయెదురు.

3) ఆమ్రేడితంబు పరంబగునపుడు విభక్తిలోపంబు బహుళంబు గానగు.

ఉదా : 1) అప్పటికిన్ + అప్పటికిన్ = అప్పటప్పటికిన్,
అప్పటికప్పటికిన్.

2) అక్కడన్ + అక్కడన్ = అక్కడక్కడన్, అక్కడనక్కడన్.

12. త్రికసంధి :

1) అ - ఈ - ఏ లు త్రికంబనబడు.

2) త్రికంబు మీది యసంయుక్త హల్లునకు ద్విత్వంబు బహుళంబు గానగు.

ఉదా : 1) అ + కన్య = అ + క్కన్య.

2) ఈ + కాలము = ఈ + క్కాలము.

3) ఆ + చోటు = ఆ + చ్చోటు.

4) ఏ + అది = ఏ + య్యది.

3) ద్విరుక్తంబగు హల్లు పరంబగునపుడు ఆచ్చికంబగు దీర్ఘంబునకు హ్రస్వంబగు.

ఉదా : 1) అ + క్కన్య = అక్కన్య.

2) ఈ + క్కాలము = ఇక్కాలము.

3) ఆ + చ్చోటు = అచ్చోటు.

4) ఏ + య్యది = ఎయ్యది.

13. పుంప్వాదేశ సంధి :

సూత్రం : "కర్మధారయంబులందు మువర్ణమునకుం బుంపులగు"

ఉదా : 1) సరసము + మాట = సరసపుమాట, సరసంపుమాట.

2) విరసము + వచనము = విరసపు వచనము,
విరసంపువచనము.

14. నుగాగమ సంధి :

సూత్రం :

1) ఉదంతమగు తద్ధార్థ విశేషణమున కచ్చుపరమగునపుడు నుగాగమంబగు.

ఉదా : 1) చేయు + అతడు = చేయునతడు.

2) చేసెడు + అతడు = చేసెడునతడు.

2) షష్ఠీ సమాసమునందుకార ఋకారములకచ్చు పరంబగునపుడు నుగాగమంబగు.

ఉదా : 1) రాజుయొక్క + ఆజ్ఞ = రాజునాజ్ఞ.

2) విధాతృయొక్క + ఆనతి = విధాతృనానతి.

3) ఉదంత స్త్రీసమంబులకును బుంపులకు నదంత గుణవాచకంబులకును దనంబు పరంబగునపుడు నుగాగమంబగు.

ఉదా : 1) సొగసు + తనము = సొగసుందనము,
సొగసుఁదనము.
సొగసున్దనము.

2) సరసపు + తనము = సరసపుందనము.
సరసపుఁదనము.
సరసంపున్దనము.

15. పడ్వాది సంధి :

సూత్రం : పడ్వాదులు పరంబులగునపుడు మువర్ణకంబునకు లోప పూర్ణ బిందువులు విభాషనగు.

ఉదా : 1) భయము + పడె = భయపడె.
భయంపడె.
భయముపడె.

2) సూత్రము + పట్టె = సూత్రపట్టె.
సూత్రంపట్టె.
సూత్రముపట్టె.

16. దుగాగమ సంధి :

సూత్రం : యుష్మ దస్మ దాత్మార్థకంబులకు ఉత్తరపదంబు పరంబగున పుడు దుగాగమంబు విభాషనగు.

ఉదా : 1) నీ + కరుణ = నీదుకరుణ, నీ కరుణ.
2) నా + రూపము = నాదురూపము, నారూపము.
3) తన + పేరిమి = తనదుపేరిమి, తన పేరిమి.

17. లు – ల – న – ల సంధి :

సూత్రం : లు – ల – నలు పరంబగునపు డొకానొకచో ముగామంబు నకు లోపంబును దత్పూర్వస్వరంబునకు దీర్ఘంబును విబాషణనగు.

ఉదా : 1) వజ్రము + లు = వజ్రాలు.

2) పగడము + లన = పగడాలను.

3) వజ్రము + న = వజ్రాన.

18. సమానాధికరణ సంధి : సూత్రములు :

1. సమానాధికరణంబగు ఉత్తర పదంబు పరంబగునపుడు మూడు శబ్దము డువర్ణమునకు లోపంబును మీది హల్లునకు ద్విత్వంబగు

2. ద్విరుక్తంబగు హల్లు పరంబగునపుడాచ్చికంబగు దీర్ఘంబునకు హ్రస్వంబగు.

ఉదా : 1) మూడు + మారు = ముమ్మారు

2) మూడు + పాతిక = ముప్పాతిక

3) మూడు + లోకములు = ముల్లోకములు.

3. నాడు, నాళ్ళ పరమయినప్పుడు మూడు శబ్దములోని దీర్ఘము నకు హ్రస్వము కాదు.

ఉదా : మూడు + నాళ్ళు = మూన్నాళ్ళు

19. ప్రాతాది సంధి :

సూత్రములు :

1) సమాసంబునం ప్రాతాదుల తొలియచ్చు మిాది వర్ణంబుల కెల్ల లోపంబు బహుళంబుగానగు.

ఉదా : 1) ప్రాత + ఇల్లు = ప్రాయిల్లు, ప్రాఁతయిల్లు.

2) లేత + దూడ = లేదూడ, లేతదూడ.

3) పూవు + రెమ్మ = పూరెమ్మ, పూవురెమ్మ.

2) లుప్తశేషంబునకుం బరుషములు పరములగునపుడు నుగాగమంబగు.

ఉదా : 1) ప్రాత + కెంపు = ప్రాఁగెంపు.

2) లేత + కొమ్మ = లేఁగొమ్మ.

3) పూవు + తోట = పూఁదోట.

4) చెన్ను + తోవ = చెందోవ.

5) కెంపు + తామర = కెందామర.

6) మీదు + కడ = మీఁగడ.

3) క్రొత్త శబ్దమున కాద్యక్షర శేషంబునకుం గొన్ని యెడల నుగాగమంబును, గొన్ని యెడల మీది హల్లునకు ద్విత్వంబునగు.

ఉదా : 1) క్రొత్త + కారు = క్రొక్కారు.

2) క్రొత్త + తావి = క్రొత్తావి.

3) క్రొత్త + చాయ = క్రొంజాయ.

4) క్రొత్త + చెమట = క్రొంజెమట.

5) క్రొత్త + పసిడి = క్రొంబసిడి.

→ పరుషేతరంబులు పరంబగునపుడు నుగాగమ ప్రాప్తి లేమింజేసి వానికి ద్విత్వంబగు.

ఉదా : 1) క్రొత్త + గండి = క్రొగ్గండి.

2) క్రొత్త + నన = క్రొన్నన.

3) క్రొత్త + మావి = క్రొమ్మావి.

4) కెంపు, చెన్ను, ముందు మొదలైన శబ్దాలలో చివరి అక్షరానికి లోపము వచ్చిన తరువాత ప్రాతాది సంధి జరుగుతుంది.

ఉదా : 1) కెంపు + తమ్మి = కెందమ్మి.

2) చెన్ను + కావి = చెంగావి.

3) ముందు + చేయి = ముంజేయి.

5) క్రిందు శబ్దంలో తొలి అచ్చు మీది వర్ణాలకు లోపము, తొలి అచ్చుకు దీర్ఘము వస్తుంది.

ఉదా : 1) క్రిందు + కన్ను = క్రీఁగన్ను.

2) క్రిందు + నీడ = క్రీనీడ.

6) అన్యంబులకు సహిత మిక్కార్యంబు కొండొక చోఁగానం బడియెడి.

ఉదా : 1) పది + తొమ్మిది = పందొమ్మిది.

2) తొమ్మిది + పది = తొంబది.

3) నెఱ + నడుము = నెన్నడుము.

4) నెఱ + మది = నెమ్మది.

5) నెఱ + వడి = నెవ్వడి.

6) నిండు + వెఱగు = నివ్వెఱగు.

7) సగము + కోరు = సంగోరు.

8) నిండు + వెఱ = నివ్వెఱ.

9) నెఱ + తరి = నెత్తరి.

10) నెఱ + నడుము = నెన్నడుము.

5. సమాస ప్రకరణము

1. సమాసం

"సమర్థంబులగు పదంబు లేక పదంబగుట సమాసంబు". ఇది చిన్నయ సూరిగారి సూత్రం.

వివరణ : వేరు వేరు అర్థములుగల పదములు ఒకే అర్థము గల పదముగా రూపొందుట సమాసము.

ఉదా : ఉమాపతి (ఉమ + పతి)

ఉమ – అను పదమునకు 'పార్వతి' అని అర్థము

పతి – అను పదమునకు 'భర్త' అని అర్థము

ఈ రెండు పదములు కలసి ఏర్పడిన 'ఉమాపతి' అను సమాసమునకు "శివుడు" అని అర్థము. ఈ రీతిగా వేరు వేరు అర్థములు గల రెండు పదములు కలసి ఒకే అర్థముగల పదముగా రూపొందుటను 'సమాసము' అని అందురు.

2. సమాస భేదములు - A

అసలు సమాసం మూడు విధములు.

అవి : 1) సాంస్కృతికం. 2) ఆచ్చికం. 3) మిశ్రమం.

1. **సాంస్కృతికం :** సంస్కృత పదములచేగాని, తత్సమ పదములచేగాని ఏర్పడిన సమాసమును "సాంస్కృతికం" అని అంటారు.

ఈ 'సాంస్కృతికం' మరల రెండు విధములు. అవి :

ఎ) సిద్ధము బి) సాధ్యము

ఎ. **సిద్ధ సమాసము :** కేవలం సంస్కృత పదములతో మాత్రమే సమాసం ఏర్పడితే దానిని 'సిద్ధసమాసం' అని అంటారు.

ఉదా : 1) రాజాజ్ఞ = రాజు యొక్క ఆజ్ఞ.

2) తటాకోదకము = తటాకమునందలి ఉదకము.

3) లక్ష్మీవల్లభుడు = లక్ష్మి యొక్క వల్లభుడు.

Note : ఇందులో సమాస పదాలన్నీ సంస్కృతపదాలు.

బి. **సాధ్య సమాసము :** సంస్కృత పదములు కాకుండా సంస్కృతంతో సమానమైన (తత్సమ శబ్దాలు) శబ్దాలు కొన్ని ఉన్నాయి. సంస్కృత సమాలయిన పదాలతో సమాసం ఏర్పడితే దానిని 'సాధ్యసమాసం' అని అంటారు.

ఉదా : 1) రాజు నాజ్ఞ 2) లక్ష్మి వల్లభుడు 3) తటాకంబునుదకము ఇచ్చట తత్సమ శబ్దాలతో సమాసం చేయబడినందున ఇది 'సాధ్య సమాసం' అయింది.

2. **ఆచ్చిక సమాసము :** కేవలం తెలుగు పదాలతో ఏర్పడే సమాసాన్ని 'ఆచ్చిక సమాసం'అని అంటారు.

ఉదా : లచ్చిమగడు, చెఱువునీరు, తేని యానతి

3. **మిశ్రమ సమాసము :** సంస్కృత సమ పదములకు, తెలుగు పదములకు కలుగు సమాసం 'మిశ్రమ సమాసము'.

ఉదా : రాజుముదల సిరివల్లభుడు, చెఱువునుదకము.

3. సమాస భేదములు - B

పదముల అర్థప్రాధాన్యతను బట్టి సమాసములను నాలుగు విధములుగా విభజింపవచ్చును. అవి -

I) అవ్యయీభావ సమాసము. II) తత్పురుష సమాసము.

III) ద్వంద్వ సమాసము. IV) బహువ్రీహి సమాసము.

I. అవ్యయీభావసమాసము : అవ్యయమునకు ఇతర పదములకు కల్గిన సమాసము అవ్యయీభావ సమాసము. ఈ సమాసంలో పూర్వపదం అవ్యయంగా వుంటుంది.

ఉదా : 1) యథాశక్తి - శక్తిని అనుసరించి

2) అనురూపము - రూపమును అనుసరించి

II. తత్పురుష సమాసము : ఉత్తర పదార్థము ప్రధానముగా గలది తత్పురుష సమాసము. ఈ సమాసము రెండు విధములు. అవి : ఎ) వ్యధికరణం. బి) సమానాధికరణం.

ఎ. వ్యధికరణం : ద్వితీయాదులకు మీది పదంబు తోడ సమాసంబు వ్యధికరణంబు. ఇందు ఏడు విభక్తులతో ఏడుభేదాలు, మరియు నఞ్ తత్పురుషతో కలసి మొత్తం ఎనిమిది రకాల తత్పురుష భేదాలు ఉన్నాయి.

1. ప్రథమాతత్పురుష సమాసము : ప్రథమా విభక్తి చివర కలిగిన పూర్వ పదం, వేరే విభక్తి (ఇందులో రెండవ పదం కూడా ప్రథమా విభక్తి) కలిగి వుండి, ఉత్తర పదార్థ ప్రాధాన్యం కలది ప్రథమా తత్పురుష సమాసం.

ఉదా : 1) మధ్యాహ్నము – అహ్నము యొక్క మధ్యభాగము.
2) నడిరేయి – రేయి యొక్క నడిమి భాగము.

Note : కొందరు ప్రథమాతత్పురుష సమాసం లేదని, 'ఏకదేశ సమాసం' అని దీన్ని అంటారని చెబుతారు. అయినా ప్రథమాతత్పురుషం వ్యవహారంలో ఉంటూనే వుంది.

2. **ద్వితీయాతత్పురుష సమాసము :** ద్వితీయా విభక్తితో కూడిన పూర్వ పదముగల తత్పురుష సమాసము "ద్వితీయా తత్పురుష సమాసము"
ఉదా : 1) కృష్ణాశ్రితుడు – కృష్ణుని ఆశ్రయించినవాడు.
2) నెలతాల్పు – నెలను తాల్చినవాడు.

3. **తృతీయాతత్పురుష సమాసము :** తృతీయా విభక్తితో కూడిన పూర్వ పదముకల తత్పురుష సమానము "తృతీయా తత్పురుష సమాసము"
ఉదా : 1) వాక్కులహము – వాక్కుచేత కలహము.
2) వంశహీనుడు – వంశముచేత హీనుడు.

4. **చతుర్థీతత్పురుష సమాసము :** చతుర్థీ విభక్తితో కూడిన పూర్వ పదముగల తత్పురుష సమాసము "చతుర్థీతత్పురుష సమాసము'.
ఉదా : 1) ధనాశ – ధనము కొఱకు ఆశ.
2) గోసుఖం – గోవుల కొఱకు సుఖం.

5. **పంచమీతత్పురుష సమాసము :** పంచమీ విభక్త్యంతమైన పూర్వ పదము గల తత్పురుష సమాసము' 'పంచమీ తత్పురుష సమాసము'

ఉదా : 1) దొంగభయము – దొంగ వలన భయము.

2) పాపముక్తుడు – పాపము వలన ముక్తుడు.

6. షష్ఠీతత్పురుష సమాసము : షష్ఠీ విభక్త్యంతమైన పూర్వ పదముగల తత్పురుష సమాసము' 'షష్ఠీతత్పురుష సమాసము'.

ఉదా : 1) రాజపుత్రుడు – రాజు యొక్క పుత్రుడు.

2) యజ్ఞఫలము – యజ్ఞము యొక్క ఫలము.

7. సప్తమీ తత్పురుష సమాసము : సప్తమీ విభక్త్యంతమైన పూర్వ పదముగల తత్పురుష సమాసము 'సప్తమీ తత్పురుష సమాసము".

ఉదా : 1) నీతిపారగుడు – నీతి యందు పారగుడు

2) మాటనేర్పరి – మాటయందు నేర్పరి.

8. నఞ్ తత్పురుష సమాసము : అన్, అ లు పూర్వ పదముగా వున్న సమాసము 'నఞ్ తత్పురుష సమాసము.'

ఉదా : 1) అసత్యము – సత్యము కానిది.

2) అన్యాయము – న్యాయము కానిది.

3) అధర్మము – ధర్మము కానిది.

4) అసాధ్యము – సాధ్యముకానిది.

బి. సమానాధికరణము భేదాలు (కర్మధారయ సమాసం) :

"విశేషణంబు విశేష్యంబుతోఁ సమాసంబు సమానాధికరణంబన బడు. ఇదియే కర్మధారయంము' ఇది చిన్నయసూరిగారి లక్షణం.

సమాసం అయిన పదంలో ఒకపదం విశేషణం, మరొక పదం విశేష్యం అయితే అది 'సమానాధికరణం' అవుతుంది. ఇదే కర్మధారయం అవుతుంది. విశేషణము యొక్క స్థానముబట్టి, తీరును బట్టి కర్మధార యము ఏడు విధములు.

1. **విశేషణ పూర్వపద కర్మధారయ సమాసము :** విశేషణము పూర్వ పదముగా గల కర్మధారయ సమాసము "విశేషణ పూర్వపద కర్మధారయము".

   ఉదా : 1) నల్లకలువ – నల్లనయిన కలువ
   2) దివ్యశక్తి – దివ్యమైన శక్తి

2. **విశేషణ ఉత్తరపద కర్మధారయ సమాసము :** విశేషణము ఉత్తర పదముగా గల కర్మధారయము "విశేషణ ఉత్తరపదకర్మధారయ సమాసము".

   ఉదా : 1) బ్రాహ్మణ శ్రేష్ఠుడు – శ్రేష్ఠుడైన బ్రాహ్మణుడు
   2) కపోతవృద్ధము – వృద్ధమైన కపోతము

3. **విశేషణ ఉభయపద కర్మధారయము :** రెండు పదములు విశేషణము లుగా కలిగిన కర్మధారయము 'విశేషణ ఉభయ పద కర్మధారయ సమాసము'.

   ఉదా : 1) మృదుమధురము – మృదువైనది + మధురమైనది.
   2) సరసగంభీరము – సరసమైనది, గంభీరమైనది.

4. **ఉపమాన పూర్వపద కర్మధారయ సమాసము :** 'ఉపమానము' పూర్వ పదముగా వుండే సమాసము' 'ఉపమాన పూర్వ పద కర్మధారయ సమాసం'.

ఉదా : 1) ఘనశ్యాముడు – ఘనమువలె శ్యాముడు.

2) రతిసుందరి – రతివలె సుందరి.

5. **ఉపమాన ఉత్తర పద కర్మధారయ సమాసము :** 'ఉపమానము' ఉత్తర పదముగాగల సమాసము 'ఉపమాన ఉత్తర పద కర్మధారయ సమాసము'.

ఉదా : 1) తనూలత – లత వంటి తనువు.

2) నరసింహుడు – సింహము వంటి నరుడు.

6. **సంభావనా పూర్వపద కర్మధారయ సమాసము :** 'సంభావనా' పదము పూర్వపదముగా గల సమాసము 'సంభావనా పూర్వపద కర్మధారయ సమాసము'.

ఉదా : 1) కృష్ణానది – కృష్ణ అనుపేరు గల నది.

2) ద్వారకాపురి – ద్వారకా అను పేరుగల పట్టణము.

7. **అవధారణా పూర్వపద కర్మధారయ సమాసము (రూపక సమాసము):** 'అవధారణం' అంటే నిర్ధారించటం ఇలా నిర్ధారింపబడిన పదం పూర్వపదమందుండి తరువాత నామవాచకం వుంటే అది "అవ ధారణా పూర్వపద కర్మధారయం" దీన్నే తరచుగా' రూపక సమాసం' అని అంటారు.

ఉదా : 1) సంసారసాగరం – సంసారమనెడి సాగరం.

2) కోపాగ్ని – కోపము అనెడి అగ్ని.

ద్విగు సమాసము : సంఖ్యావాచక విశేషణము పూర్వపదముగా గల సమాసము 'ద్విగుసమాసము'.

ఉదా : 1) దశదిశలు – పదియైన దిశలు.

2) పంచపాండవులు – అయిదుగురైన పాండవులు.

III. **ద్వంద్వ సమాసము :** ఉభయ పదార్థ ప్రాధాన్యము గల సమాసము 'ద్వంద్వ సమాసము'.

ఉదా : 1) సీతారాములు – సీతమును, రాముడును.

2) కృష్ణార్జునులు – కృష్ణుడును, అర్జునుడును.

3) నలదమయంతులు – నలుడును, దమయంతియును

IV. **బహువ్రీహి సమాసము :** అన్య పదార్థ ప్రధానము గలది బహువ్రీహి సమాసము. అనగా సమాసములో వున్న పదముల అర్థము కాక మరియొక క్రొత్త అర్థమును ఇచ్చు సమాసము. దీనికి 'కలది'. 'కలవాడు', 'లేనిది' 'లేనివాడు' అని అర్థము వచ్చును.

ఉదా :

1) ముక్కంటి – మూడు కన్నులు కలవాడు. (శివుడు).

2) చంద్రముఖి – చంద్రుని వంటి ముఖము కలది. (స్త్రీ).

3) అవివేకి – వివేకము లేనివాడు. (మూర్ఖుడు)

4) అబల – బలము లేనిది. (స్త్రీ)

4. సమాసములకు ఉదాహరణలు

Note : ఉన్నత పాఠశాల విద్యార్థులకు, కొన్ని పోటీ పరీక్షలలో పాల్గొను విద్యార్థులకు ఉపయోగపడేందుకుగాను సమాసములకు ఉదాహరణలు ఇచ్చు ఈ పద్ధతిని ఇచ్చుచున్నాము. దీనిని విద్యార్థులు ఉపయోగించు కోగలరని ఆశిస్తున్నాము.

నెం.	సమాసము పేరు	ఉదాహరణలు
1.	అవ్యయీభావ సమాసం	– యథాశక్తి, యథావిధి.
2.	తత్పురుష సమాసం	– దొంగభయము, గోహితం.
3.	ప్రథమాతత్పురుష	– మధ్యాహ్నము, పూర్వకాయము.
4.	ద్వితీయాతత్పురుష	– జలధరము, నెలతాల్పు.
5.	తృతీయా తత్పురుష	– రాజపూజితుడు, విద్యాహీనుడు.
6.	చతుర్థీతత్పురుష	– ధనాశ, భూతబలి.
7.	పంచమీ తత్పురుష	– చోరభయము, శనిదోషము.
8.	షష్ఠీ తత్పురుష	– యజ్ఞఫలము, పూజార్హుడు.
9.	సప్తమీతత్పురుష	– పురుషోత్తముడు, పురవీధి.
10.	నఞ్‌తత్పురుష	– అన్యాయము, అసత్యము.
11.	కర్మధారయ సమాసము	– హితోక్తి, నీలోత్పలము.
12.	విశేషణ పూర్వపద కర్మధారయము	– మధురఫలము, దివ్యశక్తి.

13. విశేషణ ఉత్తర పదకర్మధారయము – వృక్షరాజము, వృద్ధకపోతము.

14. విశేషణ ఉభయ పదకర్మధారయము – మృదుమధురము, సరసగం భీరము.

15. ఉపమాన పూర్వపద కర్మధారయము – తేనెమాట, సుధామధురము.

16. ఉపమానోత్తర పద కర్మధారయము – తనూలత, నరసింహుడు.

17. సంభావనా పూర్వపద కర్మధారయము – గంగానది, మధురానగరము.

18. అవధారణా పూర్వపద కర్మధారయము – సంసారసాగరము, వచనా మృతము.

19. బహువ్రీహి సమాసము – ముక్కంటి, చంద్రముఖి.

20. ద్వంద్వ సమాసము – సీతారాములు, తల్లిదండ్రులు.

21. ద్విగు సమాసము – దశదిశలు, పంచకావ్యములు.

6. అలంకార ప్రకరణము

1. అలంకారములు - పరిచయము

భాషకు సౌందర్యమును కలుగజేసెడివి అలంకారములు. అలంకారములు రెండు విధములు. అవి : 1) శబ్దాలంకారములు 2) అర్థాలంకారములు

2. శబ్దాలంకారములు

శబ్దమే ప్రధానంగా కలిగిన అలంకారాలను 'శబ్దాలంకారాలు' అని అంటారు. ఈ శబ్దాలంకారాలు ప్రధానంగా మూడు విధములు. అవి :

1) అనుప్రాసము. 2) యమకము. 3) ముక్తపదగ్రస్తము.

1. **అనుప్రాసము :** ఒక అక్షరముగాని లేక అక్షరముల సముదాయముగాని, పదముగాని మరల మరల వచ్చిన 'అనుప్రాస' మని అందురు. అనుప్రాసము నాలుగు విధములు అవి : ఎ) వృత్యనుప్రాసము. బి) ఛేకానుప్రాసము. సి) లాటానుప్రాసము. డి) అంత్యానుప్రాసము.

ఎ. **వృత్యనుప్రాసము :**

లక్షణము : ఒకటిగాని, అంతకంటే ఎక్కువగాని హల్లులు అనేకసార్లు వచ్చినట్లయితే అది 'వృత్యనుప్రాసాలంకారము' అగును.

ఉదా : కటకచరత్కరేణు కరకంపిత సాలము శీతశైలమున్

వివరణ : పై ఉదాహరణ వాక్యమునందు 'క' అనే హల్లు అనేక సార్లు తిరిగి తిరిగి వచ్చినందువలన ఇది 'వృత్యనుప్రాసాలంకారం' అయింది.

బి. ఛేకానుప్రాసము :

లక్షణము : అర్థభేదము కలిగిన పదాలు వ్యవధానం లేకుండా ప్రయోగింపబడితే అది 'ఛేకానుప్రాసాలంకారం' అవుతుంది.

ఉదాహరణ : కందర్ప దర్పదములగు సుందర దరహాసరుచులు

వివరణ : పై ఉదాహరణలో 'దర్ప-దర్ప', 'దర-దర' అనే రెండేసి హల్లుల జంటలు అర్థభేదంతో వెంటవెంటనే ప్రయోగింపబడినాయి. కావున ఇది ఛేకానుప్రాసాలంకారము.

సి. లాటానుప్రాసము :

లక్షణము : అర్థభేదములేక, తాత్పర్య భేదము కలుగునట్లు వెంటవెంటనే ప్రయోగింపబడితే అది 'లాటాను ప్రాసాలంకారము.

ఉదాహరణ : కమలాక్షునర్చించు కరములు కరములు.

వివరణ : 'కరములు' అనగా చేతులు. 'కరములు కరములు'అని రెండు సార్లు ప్రయోగింపబడటం వల్ల 'ఆ చేతులే చేతులు మిగిలినవి కావు' అని తాత్పర్యము వస్తున్నది. కావున ఇది లాటాను ప్రాసాలంకారము.

డి. అంత్యానుప్రాసము :

లక్షణము : ఒక పదము వాక్యాంతమున మాటిమాటికి ఆవృత మైనచో 'అంత్యనుప్రాసాలంకారము'.

ఉదాహరణ : ఉన్నాఁడు లెస్సరాఘవుఁ
డున్నాడు కపుంగూఁడియురు గతిరానై
యున్నాడు నిన్నుగొనిపో
నున్నాడిది నిజము నమ్ము ముర్వీతనయా !

వివరణ : ఈ ఉదాహరణయందు ప్రతి వాక్యము చివర 'ఉన్నాడు' అను పదము మాటిమాటికి ఆవృత్తమైనది. కావున ఇది అంత్యను ప్రాసాలంకారము

2. యమకము :

లక్షణము : అర్థభేదము గల అక్షరముల సమూహము మరలమరల వచ్చినచో అది 'యమకము'.

ఉదాహరణ : పురమునందు నంతి పురమునందు.

వివరణ : ఈ ఉదాహరణయందు 'పురము' అను పదము అర్థభేదముతో మరల మరల ప్రయోగింపబడినది. కావున ఇది యమకాలంకారము.

3. ముక్తపద గస్తము :

లక్షణము : వాక్యాంతము నందుగాని, పాదాంతము నందుగాని విడిచిన పద భాగములను వ్యవధానము లేకుండగా ప్రయోగింప బడినచో అది "ముక్తపదగ్రస్తాలంకారము".

ఉదాహరణ : సుదతీ నూతన మదనా
మదనా తురంగ పూర్ణమణిమయసదనా
సదనా మయ గజరదనా
రదనాగేంద్రనిభకీర్తిరస నరసింహా !

వివరణ : ఈ ఉదాహరణ మధ్యము నందు 'మదనా' 'సదనా' 'రదనా' అను పదములు ఒక పాదము విడువడి తరువాతి పాదమున అవ్యవధానముగా ప్రయోగింపబడినవి. కావున ఇది ముక్తపద గ్రస్తము.

3. అర్థాలంకారములు

అర్థమును ఆశ్రయించియుండు అలంకారములు అర్థాలంకారములు. ఇవి అనేకరకములు. వీటిలో కొన్ని ముఖ్యమయిన అలంకారములను పరిశీలిద్దాం.

1. **ఉపమాలంకారము :**

లక్షణము : ఉపమానమునకు, ఉపమేయమునకు సుందరమైన సాదృశ్యము చెప్పినచో అది ఉపమాలంకారము.

ఉదాహరణ : ఓ కృష్ణా ! నీ కీర్తి రాజహంసవలె ఆకాశగంగయందు మునుగుచున్నది.

వివరణ : ఇచ్చట 'కీర్తి' ఉపమేయము. 'హంస' ఉపమానము. 'వలె' అనునది ఉపమాన వాచకము. ఉపమానోపమేయములకు అందమైన పోలిక చెప్పబడుటచే ఇది 'ఉపమాలంకారము'.

2. **రూపకాలంకారము :**

లక్షణము : ఉపమానమునకును ఉపమేయమునకును అభేదము చెప్పబడినచో అది 'రూపకాలంకారము'.

ఉదాహరణ : ఈ మహారాజు సాక్షాత్తు ఈశ్వరుడే.

వివరణ : ఇచ్చట 'మహారాజు' ఉపమేయం. ఈశ్వరుడు 'ఉపమానం'. 'సాక్షాత్తు' అను పదం ద్వారా రాజునకు ఈశ్వరునికి అభేదం చెప్పబడింది. కావున ఇది 'రూపకాలంకారము'.

3. ఉత్ప్రేక్షాలంకారము :

లక్షణము : ఉపమానమునందున్న ధర్మాలు ఉపమేయమునందు కూడా ఉండటం వల్ల ఉపమేయాన్ని ఉపమానంగా ఊహించినచో అది 'ఉత్ప్రేక్షాలంకారము'.

ఉదాహరణ : ఈ చీకటిని చక్రవాకాంగనల విరహాగ్ని ధూమముగా తలచుచున్నాను.

వివరణ : ఇందు చీకటి చక్రవాక విరహాగ్ని ధూమము (పొగ)గా ఊహించ బడినది. కావున ఇది 'ఉత్ప్రేక్షాలంకారము'.

4. అతిశయోక్తి అలంకారము :

లక్షణము : ఒక వస్తువును ఉన్నదానికంటే అధికముగా వర్ణించినచో అది 'అతిశయోక్తి అలంకారము' అగును.

ఉదాహరణ : ఈనగర సౌధాగ్రములు ఆకాశమును అంటుచున్నవి.

వివరణ : ఈ ఉదాహరణయందు మేడలు మిక్కిలి ఎత్తైనవని చెప్పుటకు ఆకాశమును అంటుచున్నవని చెప్పుటవలన ఇది అతిశయోక్తి అలంకారము.

5. అర్థాంతరన్యాసాలంకారము :

లక్షణము : సామాన్యమును విశేషము చేతగాని, విశేషమును సామాన్యము చేతగాని సమర్థించినచో అది 'అర్థాంతరన్యాసాలంకారము'.

ఉదాహరణ : హనుమంతుడు సముద్రమును దాటెను. మహాత్ములకు సాధ్యముకానిదేమున్నది.

వివరణ : ఈ ఉదాహరణ వాక్యమునందు విశేషము సామాన్యము చేత సమర్థింపబడినది. కావున ఇది 'అర్థాంతరన్యాసాలంకారము'.

6. వ్యతిరేకాలంకారము :

లక్షణము : ఉపమేయ, ఉపమానములలో ఒకదానికి ఆధిక్యము చెప్పినచో 'వ్యతిరేకాలంకారము' అగును.

ఉదాహరణ : మహాత్ములు పర్వతములవలె సమున్నతులు. కాని వారి స్వభావము ప్రకృతి కోమలము.

వివరణ : ఇందు మహాత్ములు ఉపమేయము. పర్వతములు ఉపమానము. సమున్నతత్వమనెడు గుణము ఈ రెండింటికి సమానము కాని మహాత్ములయందు కోమలత్వం ఎక్కువగా ఉన్నట్లు చెప్పబడినది. కోమలత్వము పర్వతములకు ఉండదు. కావున ఇది వ్యతిరేకాలంకారము.

7. దీపకాలంకారము :

లక్షణము : ఉపమానమునకును, ఉపమేయమునకును ఏక ధర్మాన్వయము చెప్పినచో అది 'దీపకాలంకారము'.

ఉదాహరణ : ఏనుగు మదము చేతను, రాజు పరాక్రమము చేతను ప్రకాశించును.

వివరణ : ఈ ఉదాహరణ వాక్యమునందు 'ఏనుగు' ఉపమానము. 'రాజు' ఉపమేయము. 'ప్రకాశించుట' ఏకధర్మాన్వయము. ఈ ధర్మము రాజునకు, ఏనుగునకును సమానము. కావున ఇది దీపకాలంకారము.

8. విరోధాభాసాలంకారము :

లక్షణము : విరోధమునకు ఆభాసము చెప్పబడినచో విరోధాభాసాలంకారము.

ఉదాహరణ : ఓ రాజా ! నీవక్షఃస్థలము హారము లేకున్నను హారియైవున్నది.

వివరణ : ఈ ఉదాహరణ వాక్యమునందు హారము లేకున్నను హారముండుట విరోధము. 'హరి' అనగా 1) హారము కలది, 2) మనోహరమైనది అను అర్థములు కలవు. మొదట అర్థములో విరోధమున్నను రెండవ అర్థములో విరోధము కనిపించదు. కావున ఇది విరోధాభాసాలంకారము.

9. స్వభావోక్తి అలంకారము :

లక్షణము : జాతి – గుణ – క్రియాదులను ఉన్నవి ఉన్నట్లు సుందరముగా వర్ణించినచో అది 'స్వభావోక్తి అలంకారము'.

ఉదాహరణ : ఆ ఉద్యాన వనమున లేళ్ళు చెవులు రిక్కించి, చంచల నేత్రములతో అటునిటు గంతులిడుచున్నవి.

వివరణ : ఈ ఉదాహరణ వాక్యమునందు ఉద్యానవనములోని లేళ్ళ స్థితి స్వాభావికముగా వర్ణింపబడినది. కావున ఇది స్వభావోక్తి అలంకారము.

10. శ్లేషాలంకారము :

లక్షణము : నానార్థములను ఇచ్చు పదములను ఉపయోగించి వేరు వేరు భావములను కల్గించినచో అది 'శ్లేషాలంకారము'.

ఉదాహరణ : రాజు కువలయానందకరుడు.

వివరణ : 'రాజు' అను శబ్దమునకు 'చంద్రుడు – రాజు' అను రెండు అర్థములవున్నవి. అట్లే 'కువలయము' అను పదమునకు 'భూమి – కలువ' అను రెండు అర్థములు ఉన్నవి. అందుచే ఈ వాక్యమున 'చంద్రుడు కలువలకు ఆనందము కలిగించును', 'రాజు భూమిని ఆనందపరచును' అను రెండు అర్థాలు ఉన్నవి. అందుచే ఇది శ్లేషాలంకారము.

11. దృష్టాంతాలంకారము :

లక్షణము : ఉపమానోపమేయములందున్న భిన్న ధర్మములను బింబ ప్రతిబింబ భావమున చెప్పినచో అది 'దృష్టాంతాలంకారము' అగును.

ఉదాహరణ : ఓ రాజా ! నీవే కీర్తివంతుడవు. చంద్రుడే కాంతివంతుడు.

వివరణ : ఈ వాక్యమునందు ఉపమేయము రాజు. ఉపమానము చంద్రుడు. రాజు యొక్క ధర్మము కీర్తి. చంద్రుని ధర్మము కాంతి. ఈ రెండును భిన్నములు. దిగంతములకు వ్యాపించుట రెండింటి యొక్క సమానధర్మము. ఈ రెండును బింబ ప్రతిబింబ భావముచే చెప్పబడినవి. కావున ఇది దృష్టాంతాలంకారము.

12. ఉల్లేఖాలంకారము :

లక్షణము : ఒక వస్తువును అనేకులు అనేక విధములుగా తలచినచో అది 'ఉల్లేఖాలంకారము'.

ఉదాహరణ : ఆ రాజ స్త్రీలు మన్మధునిగను, యాచకులు కల్పవృక్షము గను, శత్రువులు యమునిగను తలంతురు.

వివరణ : ఈ వాక్యమునందు రాజును స్త్రీలు, యాచకులు, శత్రువులు అనేక విధములుగా భావించిరి. అందుచే ఇది ఉల్లేఖాలంకారము.

13. అనన్వయాలంకారము :

లక్షణము : ఒకే వస్తువునకు ఉపమానత్వమును, ఉపమేయత్వమును చెప్పినచో అది 'అనన్వయాలంకారము'.

ఉదాహరణ : రామరావణ యుద్ధము రామరావణ యుద్ధమువలె వున్నది.

వివరణ : ఈ వాక్యమునందు రామరావణయుద్ధమునకు ఉపమానత్వ మును, ఉపమేయత్వమును కల్పించబడినది. అందుచే ఇది అనన్వ యాలంకారము.

14. ప్రతీపాలంకారము :

లక్షణము : ఉపమానముగా ప్రసిద్ధమయిన దానిని, ఉపమేయంగా కల్పించి చెప్పటం 'ప్రతీపాలంకారం'.

ఉదాహరణ : పద్మము నీలోచనముతో సమానం.

వివరణ : ప్రసిద్ధమయిన పద్మాన్నే ఉపమేయంగాచేసి, వర్ణింపదలచిన లోచనంతో పోల్చటం వల్ల ఇది ప్రతీపాలంకారం.

15. అప్రస్తుత ప్రశంసాలంకారం :

లక్షణము : ప్రస్తుతమును ఆశ్రయించుకొని, అప్రస్తుతమును తలచు కొన్నచో అది 'అప్రస్తుత ప్రశంసాలంకారము'.

ఉదాహరణ : ఇంద్రుని తప్ప ఇంకొకని యాచింపని చాతక పక్షి యొక్కటియే పక్షులలో ధన్యము.

వివరణ : ఈ వాక్యమునందు చాతక పక్షి ధన్యత వర్ణింపబడినది. ఇది అప్రస్తుతం. దీని వల్ల రాజును తప్ప వేరొకని యాచింపని యాచకుని వృత్తాంతము స్ఫురించుచున్నది. ఇది ప్రస్తుతము. ఇక్కడ అప్రస్తుతమయిన చాతక పక్షి ప్రశంసించడం వల్ల ఇది అప్రస్తుత ప్రశంసాలంకారము.

7. ఛందఃప్రకరణము

1. ఛందస్సు

పద్య లక్షణములను గురించి తెలుపునది ఛందస్సు. కొన్ని గణముల కూర్పుచేత పద్యములు ఏర్పడుచున్నవి. గురులఘువుల కూర్పుచేత గణములు ఏర్పడుచున్నవి.

గురువు గుర్తు — 'U' **లఘువు గుర్తు** — 'I'

2. లఘువుల లక్షణములు

1) హ్రస్వాచ్చులు : I అ I ఇ I ఉ I ఋ I ఒ I ఎ

2) హ్రస్వాచ్చులతో కూడిన హల్లులు :

I I I I I I I
క గ చ ట తి పు మె

3) హ్రస్వాలయిన ద్విత్వాక్షరాలు :

I I I I I I I
క్క గ్గ చ్చ ట్ట త్తి ప్పు మ్మె

4) హ్రస్వాలయిన సంయుక్తాక్షరాలు :

I I I I I I I
క్య గ్ర చ్ల ట్ర త్మ ప్ల మ్నె

5) తేల్చి పలుకబడే రేఫ (రకారం ఒత్తు) లు ముందున్న అక్షరాలు

I	I	I		I	I	I	I	I	I
అ	ర్ర	చు		వి	ర్ర	చు	క	ర్ర	వ

3. గురువుల లక్షణములు

1) దీర్ఘములయిన అచ్చులు :

U	U	U	U	U	U	U
ఆ	ఈ	ఊ	ఋూ	ఏ	ఓ	ఔ

2) దీర్ఘాచ్చులతో కూడిన హల్లులు :

U	U	U	U	U	U	U
కా	మీ	గూ	క్ళూ	పే	బో	వౌ

3) ద్విత్వాక్షరాలకు ముందున్న హ్రస్వాక్షరాలు :

UI	UI	UI	UI	U I
అక్క	నక్క	ముల్లు	తియ్య	దుమ్ము

4) సంయుక్తాక్షరాలకు ముందున్న హ్రస్వాక్షరాలు :

UI	UI	UI	UI	UI
అన్య	వక్ర	లక్ష్మి	కన్య	ధైన్య

5) నిండుసున్నతో కూడి వున్న అక్షరాలు :

U	U	U	U	U	U
అం	కం	మం	నం	వం	యం

6) విసర్గతో కూడి వున్న అక్షరాలు :

U	U	U	U	U	U
కః	అః	వః	మః	యః	నః

7) పొల్లు హల్లులతో కూడి వున్న హ్రస్వ అక్షరాలు :

U	U	U	U	U	U	U
నన్	పల్	విర్	యన్	చర్	ముల్	కల్

8) పద మధ్యంలో రేఫ సంయుక్తం వున్న దాని ముందున్న హ్రస్వాక్షరాలు :

U I I	U I I	U I I
చక్రము	నక్రము	చట్రము

4. గణములు - భేదములు

గురులఘువుల కలయిక వల్ల గణాలు ఏర్పడతాయి అనుకున్నాము. ఇప్పుడు అక్షర సంఖ్యను బట్టి గణాల స్వరూపాన్ని తెలుసుకుందాం.

1. ఏకాక్షర గణాలు : ఒకే అక్షరం గల గణాలు ఏకాక్షర గణాలు. ఇందులో ఒక గురువుగాని, ఒక లఘువుగాని వుంటుంది. అదే గణం అవుతుంది.

U
శ్రీ = గ
I
ల = ల

2.ద్వ్యక్షరగణాలు : రెండేసి అక్షరాలు గల గణాలు ద్వ్యక్షరగణాలు. ఇవి నాలుగు. ఒక గురువు ఒక లఘువు, ఒక లఘువు ఒక గురువు, రెండూ గురువులు, రెండూ లఘువులు – ఇలా నాలుగు గణాలు ద్వ్యక్షర గణాలలో వుంటాయి.

గుర్తు	గణం పేరు	ఉదాహరణ	మరొక పేరు
UI	గల	UI రామ	హగణం
IU	లగ	IU రమా	వగణం
UU	గగ	UU రామా	గా
I I	లల	I I రమ	లా

3.త్ర్యక్షర గణాలు : మూడేసి అక్షరాలు గల గణాలు త్ర్యక్షర గణాలు. ఇవి ఎనిమిది. మూడక్షరాల్లోనూ ఒక అక్షరం దేని గురించి – అంటే లఘువుని చెబుతుంటే మిగిలిన రెండక్షరాలు గురువులు కావచ్చు. అలాగే ఒక అక్షరం గురువుని చెబుతుంటే మిగిలినవి లఘువులు కావచ్చు.

మూడక్షరాల గణాలు ఏర్పడే విధానం

	లక్షణం	గణం పేరు	గుర్తులు	ఉదాహరణ
1.	ఆది గురువు	'భ' గణం	UII	U I I రాముడు
2.	మధ్య గురువు	'జ' గణం	IUI	I U I జయమ్ము

3.	అంత్యగురువు	'స' గణం	IIU	I I U రమణీ
4.	ఆది లఘువు	'య' గణం	IUU	I U U రమాశ్రీ
5.	మధ్య లఘువు	'ర' గణం	UIU	U I U రాముడా
6.	అంత్య లఘువు	'త' గణం	UUI	UUI శ్రీరామ
7.	అన్ని గురువులు	'మ'గణం	UUU	UUU శ్రీరామా
8.	అన్ని లఘువులు	'న'గణం	I I I	I I I యమున

4. చతురక్షర గణాలు :

నాలుగక్షరాల గణాలు చతురక్షర గణాలు. మూడక్షరాల గణాలమీద గురువుగాని, లఘువుగాని ఏర్పడితే చతురక్షర గణాలు వస్తాయి.

నగణం మీద లఘువు అయితే "నలము" - IIII

నగణం మీద గురువు అయితే "నగము" - IIIU

సగణం మీద లఘువు అయితే "సలము" - IIUI

ఈ రకంగా మూడక్షరాల గణాల మీద లఘువులు గురువులు చేర్చిన నాలుగక్షరాల గణాలు వస్తాయి.

5. ఇంద్రగణములు : నల – నగ – సల – భ – ర – త అను ఆరు గణములు ఇంద్రగణములు.

6. సూర్య గణములు : స – హ అను రెండు గణములు సూర్యగణములు

7. యతి : ప్రతి పాదము యొక్క మొదటి అక్షరమును 'యతి' అని అందురు. పద్యంలోని ప్రతిపాదము మొదటి అక్షరముతో సమానమైన అక్షరము పద్యమిశ్రమ స్థానములా వచ్చుటను 'యతిమైత్రి' అని అందురు.

ఉదా : కమలాక్షునర్చించుకరములుకరములు

ఈ పద్యములోని మొదటి అక్షరమైన 'క' మూడవ గణమొదటి అక్షరమైన 'క'తో యతిమైత్రి కల్గియున్నది.

యతిమైత్రి చెల్లు వర్ణములు :

1. అ – ఆ – ఐ – ఔ – య – హ – లకు యతి చెల్లును.
2. ఇ – ఈ – ఋ – ౠ – ఎ – ఏ
3. ఉ – ఊ – ఒ – ఓ
4. ఋ – రి – రీ – రె – రే
5. క – ఖ – గ – ఘ
6. చ – చే – ఛ – జ – జే – ఝ – శ – ష – స
7. ట – ఠ – డ – ఢ
8. త – థ – ద – ధ

9. ప – ఫ – బ – భ – మ
10. ణ – న – జ్ఞ
11. ల – ళ – డ
12. ద – డ
13. పు – పు – బు – భు – ము
14. ంప – ంఫ – ంబ – ంభ – ంయ – ంర – ంల
    ంవ – ంశ – ంష – ంస – ంహ – మ
15. ంట – ంఠ – ండ – ంఢ – ంత – ంథ – ంద – ంధ– న – ణ
16. అ – య – హ – ్య (యావడి)
17. ర – ఱ – (క్రావడి)
18. సంశ్లిష్టాక్షరము నందలి యే హల్లునైన మిత్రాక్షరముగా గైకొనవచ్చును.

3 అక్షరాల గణాలను గుర్తించే మరొక పద్ధతి :



8. ప్రాసయతి : పద్య మిశ్రమ స్థానమునందు యతికి మారుగ ప్రాస నియమమును పాటించుటను 'ప్రాసయతి' అని అందురు.

ఉదా : రామ చంద్రుడు నన్నేలుఁబ్రేమదోడ

9. పద్యము : పాదనియమము కలిగి యతి ప్రాసలతో కూడిన పదసమూహమును 'పద్యము' అని అందురు.

5. పద్య భేదములు

పద్యములు ప్రధానముగా మూడు రకములు. అవి :

1) వృత్తములు 2) జాతులు 3) ఉపజాతులు

1. వృత్తములు

1) ఉత్పలమాల :

లక్షణం : 1) ఈ వృత్తమునకు నాలుగు పాదాలు ఉంటాయి.

2) భ - ర - న - భ - భ - ర - వ అనే గణాలు ఉంటాయి.

3) 10వ అక్షరము యతి స్థానము.

4) ప్రాస నియమం వుంటుంది.

5) పాదానికి 20 అక్షరాలు వుంటాయి.

భ	ర	న	భ	భ	ర	వ
U I I	U I U	I I I	U I I	I I I	U I U	I U
ఉదా : ఎక్కడి	**మంత్రతం**	**త్రముల**	**వెక్కెడి**	**చక్రము**	**లేడపా**	**చికల్.**

సమన్వయము :

1) భ – ర – న – భ – భ – ర – వ అనే గణాలు వచ్చాయి.
2) 'ఎ' అనే మొదటి అక్షరానికి 10వ అక్షరానికి 'వె' అనే దానిలో ఉన్న 'ఎ' అనే దానికి యతి చెల్లింది.
3) ప్రాసనియమము కలదు.
4) పాదానికి 20 అక్షరాలు ఉన్నవి.

2) చంపకమాల :

లక్షణము : 1) న–జ–భ–జ–జ–జ–ర అనే గణాలు వస్తాయి.
2) 11వ అక్షరం యతి స్థానం.
3) ప్రాసనియమం కలదు.
4) పాదానికి 21 అక్షరాలు ఉంటాయి.

ఈ వృత్తంలో మొత్తం నాలుగు పాదాలు ఉంటాయి.

న	జ	భ	జ	జ	జ	ర
I I I	I U I	U I I	I U I	I U I	I U I	U I U

ఉదా : బలియు దుసూక్ష్మ దీపము గపట్టు నవార్పు దెగాలి భాస్కరా

సమన్వయము :

1) న–జ–భ–జ–జ–జ–ర అనే గణాలు వచ్చాయి.
2) 1వ అక్షరం "బ" అనే దానికి 11వ అక్షరం "ప" అనే అక్షరానికి యతి చెల్లింది.
3) ప్రాసనియమం కలదు.
4) పాదానికి 21 అక్షరాలు వచ్చాయి.

3) శార్దూలం :

లక్షణము :

1) మ-స-జ-స-త-త-గ అనే గణాలు ఉంటాయి.
2) ప్రాసనియమం కలదు.
3) 1వ అక్షరానికి 13వ అక్షరానికి యతి ఉంటుంది.
4) పాదానికి 19 అక్షరాలుంటాయి.
5) ఈ వృత్తంలో నాలుగు పాదాలు ఉంటాయి.

	మ	స	జ	స	త	త	గ
	UUU	I I U	I U I	I I U	UUI	UUI	U
ఉదా:	**గాకూలం**	**కషపె**	**క్కుభంగు**	**లువివే**	**కభ్రష్ట**	**సంపాత**	**ముల్**

సమన్వయము :

1) పై పద్యపాదంలో 'మ-స-జ-స-త-త-గ' అనే గణాలు ఉన్నాయి.
2) 1వ అక్షరానికి 13వ అక్షరానికి యతి చెల్లింది.
3) ప్రాసనియమ ఉంది.
4) పాదానికి 19 అక్షరాలు ఉన్నాయి.

4) మత్తేభం :

లక్షణము :

1) స-భ-ర-న-మ-య-వ అనే గణాలు ఉంటాయి.
2) ప్రాసనియమం కలదు.
3) 1వ అక్షరానికి 14వ అక్షరానికి యతి ఉంటుంది.
4) పాదానికి 20 అక్షరాలుంటాయి.

5) ఈ వృత్తంలో నాలుగు పాదాలు ఉంటాయి.

స	భ	ర	న	మ	య	వ
I I U	U I I	U I U	I I I	U U U	I U U	I U
ఉదా : ఎవరో	**మోక్షము**	**నిచ్చువా**	**రలని**	**మీకేలా**	**వృధాభ్రాం**	**తిమీ**

సమన్వయం :

1) స–భ–ర–న–మ–య–వ అనే గణాలు వచ్చాయి.
2) ప్రాస నియమం ఉంది.
3) 1వ అక్షరం అయిన "ఎ" అనే దానికి 14వ అక్షరం (నీకు+ఏల) 'కే'లో వున్న 'ఏ' అనే దానికి యతి చెల్లింది.
4) పాదానికి 20 అక్షరాలున్నాయి.

5) మత్తకోకిల :

లక్షణములు :

1) ఈ వృత్తమునకు నాలుగు పాదములు వుండును
2) ప్రతి పాదమునందు ర–స–జ–జ–భ–ర అనే గణాలు ఉంటాయి.
3) యతి స్థానము 11వ అక్షరము.
4) ప్రాసనియమము కలదు.
5) ప్రతి పాదమునందు 18 అక్షరములు ఉండును.

ఉదా :

ర	స	జ	జ	భ	ర
U I U	I I U	I U I	I U I	U I I	U I U
శ్రావణా	**భరణాం**	**కవిన్ర**	**సజాభ**	**రేఫల**	**ద్విగ్వీరా**

సమన్వయము :

1) ఈ పద్యపాదమునందు 'ర-స-జ-జ-భ-ర' అను గణములు ఉన్నవి.
2) పాదములోని మొదటి అక్షరమైన 'శ్రా' లోని 'శ' కారమునకు 11వ అక్షరమైన 'జ'కును యతిమైత్రి చెల్లినది.
3) ప్రాసనియమము ఉన్నది.

2. జాతులు

Note : జాతి పద్యములు సూర్య, ఇంద్రగణములతో కూడి ఉండును. వీటికి యతిప్రాస నియమములు ఉండును. 'ప్రాసయతి' ఉండదు. యతుల యందు హల్లులతోపాటు అచ్చులమైత్రియును పాటింపవలయును.

1. కందము :

లక్షణము :

1) నాలుగు పాదాలుంటాయి. మొదటి రెండు పాదాలూ ఒక భాగంగా, తరువాతి రెండు పాదాలూ ఒక భాగంగా వుంటాయి.
2) ఒక్కొక్క భాగంలో మొదటి పాదంలో 3 గణాలు, రెండోపాదంలో 5 గణాలు కలిపి 8 గణాలుంటాయి.
3) భ-జ-స-నల-గగ అనే గణాలు మాత్రమే వాడాలి.
4) 2, 4 పాదాల చివరి అక్షరం గురువై వుండాలి. అంటే "గగ" కాని 'స' గణం కాని వాడాలి.

5) ఆరవగణం (రెండు భాగాల్లోనూ) 'నలం' కాని 'జగణం' కాని వాడాలి.

6) బేసిలో అంటే 1-3-5-7 గణాల్లో జగణం ఉండకూడదు.

7) 2-4 పాదాల్లో మొదటిగణం మొదటి అక్షరానికి, నాల్గవగణం మొదటి అక్షరానికి యతి చెల్లుతుంది.

8) ప్రాసనియమం ఉంది

9) ప్రాసయతి వాడరాదు.

ఉదాహరణ :

1	2	3
భ	స	నల
U I I	I I U	I I I I
ఎక్కడి	**యరుణా**	**స్పద పుర**

4	5	6	7	8
భ	స	జ	గగ	స
U I I	I I U	I U I	U U	I I U
మెక్కడి	**తుహినా**	**ద్రిక్రొవ్వి**	**యేరా**	**దగునే**

1	2	3
భ	నల	భ
U I I	I I I I	U I I
యక్కట	**మునుసను**	**దెంచిన**

4	5	6	7	8
భ	నల	నల	స	స
U I I	I I I I	I I I I	I I U	I I U
దిక్కిది	**యనియెఱు**	**గవెడలు**	**తెరువె**	**య్యదియో !**

సమన్వయం :

1) 1, 3 పాదాలు 3 గణాలుగానూ, 2, 4 పాదాలు 5 గణాలుగానూ మొత్తం 8 గణాలు వాడబడ్డాయి.
2) భ-జ-స-నల-గగ అనే గణాలే వాడబడ్డాయి.
3) "క్క" అనే అక్షరం ప్రాసాక్షరంగా వాడబడింది.
4) 2 - 4 పాదాల్లో చివరి అక్షరాలు గరువులయ్యాయి.
5) 1-3-5-7 గణాలలో జగణం రాలేదు.
6) 6వ గణంగా "నల" "జ" గణాలు వాడబడ్డాయి.
7) 2వ పాదంలో మొదటి గణం ప్రథమాక్షరం అయిన "మె" (పురము+ ఎక్కడ) అను దానిలోని "ఎ" అనే దానికి, నాల్గవ గణం మొదటి అక్షరం "యే" - అనే దానిలోని "ఏ" అనే దానికి యతికుదిరింది. 4వ పదంలో మొదటి గణం ప్రథమాక్షరం "ది" అనే దానికి నాల్గవగణం ప్రథమాక్షరం "తె" అనే దానికి యతి చెల్లింది.
8) ప్రాసయతి వాడబడలేదు.

2. ద్విపద : లక్షణము :

1) ద్విపద యందు రెండు పాదములు మాత్రమే ఉంటాయి.
2) ప్రతి పాదమునకు మూడు ఇంద్రగణములు తరువాత ఒక సూర్యగణము ఉంటాయి. (3 ఇంద్ర + 1 సూర్య)

3) ప్రాసయతి చెల్లదు.

4) మూడవ గణము మొదటి అక్షరము యతి స్థానము.

5) ప్రాసనియమము కలదు.

6) రెండు పాదములకంటే ఎక్కువ పాదములు గల 'ద్విపద'ను 'ద్విపదమాలిక' అని అందురు.

	నల		సల	సల	హ
	I I U I		I I U I	I I U I	U I
ఉదా :	నడు	రాత్రి	యరుదెంచె	న ర లో క	నాథ

I I	U I	U I I	I I U I	U I
కడు	డస్సి	నాడవు	కనుమోడ్తు	గాక

సమన్వయము :

1) ఈ రెండు పాదములు 'ద్విపద' పాదములు.

2) ప్రతి పాదములోను మూడు ఇంద్రగణములు, ఒక సూర్యగణము ఉన్నవి.

3) మొదటి పాదములోని మొదటి గణము మొదటి అక్షరమైన 'న'కును, మూడవ గణము మొదటి అక్షరమైన 'న'కును, అట్లే రెండవ పాదము మొదటి గణము మొదటి అక్షరమైన 'క'కును, నాల్గవ గణము మొదటి అక్షరమైన 'క'కును యతిమైత్రి చెల్లినది.

3. ఉపజాతులు

Note : జాతుల ఆధారముగా ఉపజాతులు ఏర్పడినవి. వీటియందు కూడా మాత్రాగణములే ఉపయోగింపబడును. ప్రాసనియమము లేదు. యతుల యందు అచ్చులతో పనిలేదు. హల్లులకు మాత్రమైనను యతి చెల్లింపవచ్చును.

1. తేటగీతి :

సూర్యడొక్కరుండు సురరాజులిద్దరు
దినకరద్వయంబు తేటగీతి.

సురరాజు = ఇంద్రుడు → ఇంద్రగణాలు ద్వయంబు = రెండు.
దినకర = సూర్యుడు → సూర్యగణాలు.

1) ఒక సూర్యగణం + 2 ఇంద్రగణాలు + 2 సూర్యగణాలు (5 గణాలు) ప్రతి పాదంలోనూ ఉంటాయి.
2) ప్రాసనియమం లేదు.
3) మొదటి గణం మొదటి అక్షరం, నాల్గవ గణం మొదటి అక్షరం యతి చెల్లుతుంది. యతికి బదులు ప్రాసయతి వాడవచ్చును.

ఉదా : అనుచు గ్రమ్మఱు వేళ నీహార వారి
బెరసి తత్పాద లేపంబు గరగి పోయె
గరగి పోవుట యెఱుగ డద్ధరణి సురుడు
దైవ కృతమున కిల నసాధ్యంబు గలదె

1 సూర్యగణం	2 ఇంద్రగణాలు		2 సూర్యగణాలు		5 గణాలు
న I I I **అ నుచు**	భ U I I **గ్రమ్మఱు**	ర U I U **వే ళ నీ**	గల U I **హా ర**	గల U I **వా రి**	మామూలు యతి
న I I I **బెరసి**	త U U I **తత్పాద**	త U U I **లేపంబు**	న I I I **గరగి**	గల U I **పోయె**	ప్రాసయతి
న I I I **గరగి**	భ U I I **పో వుట**	నగ I I I U **యెఱుగడ**	న I I I **ద్ధరణి**	న I I I **సురుడు**	ప్రాసయతి
గల U I **దై వ**	నల I I I I **కృతమున**	నగ I I I U **కిలనసా**	గల U I **ధ్యంబు**	న I I I **గలదె**	మామూలు యతి

సమన్వయం :

1) నాలుగు పాదాల్లోను 1 సూర్యగణం – 2 ఇంద్రగణాలు – 2 సూర్య గణాలు వచ్చాయి.
2) ప్రాసనియమం లేదు.
3) ప్రతి పాదం మొదటి అక్షరానికి, నాల్గవ గణం మొదటి అక్షరానికి యతి చెల్లింది.
4) 1, 4 పాదాలు మామూలు యతి
   2, 3 పాదాలు ప్రాసయతి పడింది.

2. ఆటవెలది :

ఇనగణత్రయంబు నింద్రద్వయంబును
హంసపంచకంబు నాట వెలది

ఇన గణాలు = సూర్యగణాలు.

ఇంద్ర = ఇంద్రగణాలు.

హంస = సూర్య గణాలు.

లక్షణం : 3 సూర్య గణాలు + 2 ఇంద్రగణాలు → 1 - 3 పాదాలు.

5 సూర్య గణాలు → 2, 4 పాదాలు.

1) 1, 3 పాదాలు 3 సూర్య గణాలు, 2 ఇంద్రగణాలుగాను ఉంటాయి.

   2, 4 పాదాలు 5 సూర్య గణాలు ఉంటాయి.

2) ప్రతి పాదం మొదటి గణం మొదటి అక్షరం, నాల్గవ గణం మొదటి అక్షరంతో యతి చెల్లుతుంది.

3) యతికి బదులుగా ప్రాసయతి వాడవచ్చు.

4) ప్రాసనియమం లేదు.

ఉదా :

అన్నమయములైన నన్ని జీవమ్ములు
కూడు లేక జీవకోటి లేదు
కూడు తినెడి కాడ కులభేద మేలకో
కాళికాంబ హంస కాళికాంబ

	1	2	3	4	5	
	గల	న	గల	ర	భ	3 సూర్య గణాలు
మామూలుయతి +	U I	I I I	U I	U I U	U I I	2 ఇంద్ర గణాలు
ప్రాసయతి	**అన్న**	**మయము**	**లైన**	**న న్ని జే**	**వమ్ములు**	

	గల	గల	గల	గల	గల	
	U I	U I	U I	U I	UI	5 సూర్య గణాలు
మామూలు యతి	**కూడు**	**లేక**	**జీవ**	**కోటి**	**లేదు**	
	1	2	3	4	5	

	గల	న	గల	సల	ర	
	U I	I I I	UI	I U I	U I U	3 సూర్య గణాలు
మామూలు యతి	**కూడు**	**తినెడి**	**కాడ**	**కులభేద**	**మేలకో**	2 ఇంద్ర గణాలు
	1	2	3	4	5	

	గల	గల	గల	గల	గల	
	U I	U I	U I	U I	U I	5 సూర్య గణాలు
మామూలు యతి +	**కాళి**	**కాంబ**	**హంస**	**కాళి**	**కాంబ**	
ప్రాసయతి	1	2	3	4	5	

సమన్వయం :

1) 1, 3 పాదాలలో 3 సూర్యగణాలు + 2 ఇంద్రగణాలు వచ్చాయి. 2, 4 పాదాలలో 5 సూర్యగణాలు వచ్చాయి.
2) ప్రాసనియమం లేదు.
3) ప్రతి పాదంలోను మొదటి గణం మొదటి అక్షరానికి, నాల్గవ గణం మొదటి అక్షరానికి యతి చెల్లింది.
4) 1, 4 పాదాలలో మాములు యతితో పాటు, ప్రాసయతి కూడ ఉన్నది.

3. సీసం :

ఇంద్రగణములారు నినగణంబులు రెండు
పాద పాదమునను వఱలుచుండు

లక్షణం :

1) నాలుగు పెద్ద పాదాలుంటాయి.
2) ఆటవెలది పద్యంగాని, తేటగీతి పద్యంగాని ఉంటుంది.
3) ప్రతిపాదంలోను ఆరు ఇంద్రగణాలు + 2 సూర్య గణాలు ఉంటాయి.
4) ఒక్కొక్క పాదాన్ని నాలుగేసి గణాలకు విరిచి, రెండు సమ భాగాలు చేయవచ్చు. (4 × 2 = 8 పాదాలు)
5) మొదటి భాగంలో 1-3 గణాల తొలి అక్షరానికి, రెండవ భాగంలో 5-7 గణాల తొలి అక్షరానికి యతి చెల్లుతుంది.
   (4 × 2 = 8 పాదాలు చేసిన దానిలో ప్రతి పాదంలోను 1వ గణం మొదటి అక్షరం, మూడవగణం మొదటి అక్షరం యతి కుదురుతుంది.)
6) యతికి బదులుగా ప్రాసయతిని కూడా వాడవచ్చు.
7) ప్రాస ఉండాలన్న నియమంలేదు. ఉంటే ఉండవచ్చు.

ఉదాహరణ :

	నగ	నగ	త	ర
	I I I U	I I I U	U U I	U I U
4 ఇంద్రగణాలు	**ఇరులుకో**	**కిలములై**	**ఎచ్చోట**	**కూయునో**
	1	2	3	4

2 ఇంద్రగణాలు 2 సూర్య గణాలు (4 + 4 = 8)	త	నల	న	గల
	U U I	I I U I	I I I	U I
	అచ్చోట	మధుమాస	మవత	రించు
	5	6	7	8

4 ఇంద్రగణాలు	నగ	నగ	త	ర
	I I I U	I I I U	U U I	U I U
	ఇరులెతు	మ్మొదలుగా	ఏవేళ	పాడునో
	1	2	3	4

2 ఇంద్రగణాలు + 2 సూర్యగణాలు (4 + 4 = 8)	త	నల	గల	గల
	U U I	I I U I	U I	U I
	ఆవేళ	లవసంత	మంద	గించు
	5	6	7	8

4 ఇంద్రగణాలు	నల	ర	సల	ర
	I I I I	U I U	I I U I	U I U
	ఇరులెమ	యూరమై	ఎటనాట్య	మాడునో
	1	2	3	4

2 ఇంద్రగణాలు + 2 సూర్యగణాలు (4 + 4 = 8)	సల	త	గల	గల
	I I U I	U U I	U I	U I
	అటనేన	వాషాఢ	మావ	హించు
	5	6	7	8

	నగ	నగ	త	ర	
4 ఇంద్రగణాలు	I I I U	I I I U	U U I	U I U	
	ఇరులెఱు	**త్పలములై**	**ఏనాడు**	**పూచునో**	→ **మామూలు యతి**
	1	2	3	4	

	త	ర	గల	గల	
2 ఇంద్రగణాలు +	U U I	U I U	U I	U I	
2 సూర్యగణాలు	**ఆ రోజు**	**కార్తిక**	**మ్మాగ**	**మించు**	→ **మామూలు**
(4 + 4 = 8)	5	6	7	8	**యతి**

సమన్వయం :

1) సీసం నాలుగు పెద్ద పాదాల్లోను 6 ఇంద్రగణాలు, 2 సూర్య గణాలు వాడబడ్డాయి. (8 గణాలు)
2) ఒక్కొక్క పాదాన్ని నాలుగేసి గణాలకు విరిచి, రెండు భాగాలు చేయబడ్డాయి. (4 × 2 = 8 పాదాలు)
3) మొదటి భాగంలో 1 – 3 గణాల తొలి అక్షరానికి, రెండవ భాగంలో 5–7 గణాల తొలి అక్షరానికి యతి (మామూలు యతి) చెల్లింది.
4) రెండు భాగాలు చేసిన పెద్ద పాదాల్లో మొదటి పాదాలు – అంటే 1 –3, 5–7 పాదాలలో రేఫ ప్రాస నియమం పాటింపబడింది.
5) సీసానికి తోడుగా ఆటవెలది పద్యం వాడబడింది. ఆటవెలది పద్యంలో సైతం నాలుగు పాదాల్లోను రేఫప్రాస పాటింపబడింది.
   మొదటి పాదంలో మామూలు యతి, మిగిలిన పాదాల్లో ప్రాసయతి వాడబడింది.

6. పద్య లక్షణాలు

Note : ఉన్నత పాఠశాలల విద్యార్థులకు, వివిధ పోటీ పరీక్షలకు హాజరు కాగోరు విద్యార్థుల సౌకర్యమును దృష్టిలో ఉంచుకొని ముఖ్య పద్య లక్షణములను ఇచ్చుచున్నాము. పద్యలక్షణాలు వ్రాయమన్నప్పుడు ఉదాహరణలు వ్రాయనవసరము లేదు. గణాలు, యతులు, ప్రాసలు వ్రాయనవసరం లేదు. వివరణ అసలే అక్కరలేదు.

సూచన : కేవలం పద్య లక్షణాలు వ్రాస్తే మాత్రం చాలు.

1. ఉత్పలమాల :

లక్షణం :

1) భ–ర–న–భ–భ–ర–వ అనే గణాలుంటాయి.
2) 10వ అక్షరం యతి స్థానం.
3) ప్రాస నియమం ఉంది.
4) ప్రతిపాదానికి 20 అక్షరాలుంటాయి.
5) నాలుగు పాదాలుంటాయి.

2. చంపకమాల :

లక్షణం :

1) న–జ–భ–జ–జ–జ–ర అనే గణాలుంటాయి.
2) 11వ అక్షరం యతిస్థానం.
3) ప్రాస నియమం ఉంది.

4) ప్రతి పాదానికి 21 అక్షరాలుంటాయి.

5) నాలుగు పాదాలు ఉంటాయి.

3. శార్దూలం :

లక్షణం :

1) మ-స-జ-స-త-త-గ అనే గణాలుంటాయి.

2) 13వ అక్షరం యతిస్థానం.

3) ప్రాస నియమం ఉంది.

4) ప్రతి పాదానికి 19 అక్షరాలుంటాయి.

4. మత్తేభం :

లక్షణం :

1) స-భ-ర-న-మ-య-వ అనే గణాలుంటాయి.

2) 14వ అక్షరం యతిస్థానం.

3) ప్రాస నియమం ఉంది.

4) ప్రతి పాదానికి 20 అక్షరాలుంటాయి.

5) నాలుగు పాదాలుంటాయి.

5. ఆటవెలది :

లక్షణం : ఇనగణత్రయంబు ఇంద్ర ద్వయంబు
హంస పంచకంబు నాటవెలది.

(ఇనగణాలు - సూర్యగణాలు, హంస - సూర్యగణాలు)

1) 3 సూర్యగణాలు + 2 ఇంద్రగణాలు - 1, 3 పాదాలు, 5 సూర్యగణాలు - 2, 4 పాదాలు.
2) ప్రతి పాదం మొదటి గణం ప్రథమాక్షరానికి, నాల్గవ గణం మొదటి అక్షరానికి యతి చెల్లుతుంది.
3) యతికి బదులుగా ప్రాసయతిని వాడవచ్చు.
4) ప్రాస నియమం లేదు.
5) అక్షర నియమం లేదు.

6. తేటగీతి :

లక్షణం : సూర్యుడొక్కరుండు సురరాజులిద్దరు
దినకర ద్వయంబు తేటగీతి.

(సురరాజు = ఇంద్రుడు, దినకరుడు = సూర్యుడు)

1) ఒక సూర్యగణం, 2 ఇంద్ర గణాలు, 2 సూర్య గణాలు మొత్తం 5 గణాలు ప్రతి పాదంలోనూ ఉంటాయి.
2) ప్రతిపాదం మొదటి గణం ప్రథమాక్షరం, నాల్గవ గణం మొదటి అక్షరం యతి చెల్లుతుంది.
3) యతికి బదులు ప్రాసయతిని వాడవచ్చును.
4) ప్రాసనియమం లేదు.
5) అక్షర నియమం లేదు.

7. సీసం :

లక్షణం :

ఇంద్ర గణములారు ఇనగణంబులు రెండు
పాద పాదమునను వఱలుచుండు

1) నాలుగు పెద్ద పాదాలుంటాయి.
2) ఒక్కొక్క పాదాన్ని నాలుగేసి గణాలకు విరిచి, రెండు సమభాగాలు చేస్తే 4 × 2 = 8 గణాలుంటాయి.
3) ఒక్కో పెద్ద పాదానికి 6 ఇంద్రగణాలు, 2 సూర్య గణాలు వుంటాయి. (చిన్న పాదాలు అయితే 4 ఇంద్రగణాలు ఒక పాదం, 2 ఇంద్ర గణాలు + 2 సూర్య గణాలు రెండవ సమభాగం)
4) సమభాగాలయిన చిన్న పాదాలలో ప్రతి పాదానికి ఒకటవ గణం మొదటి అక్షరానికి, మూడవ గణం మొదటి అక్షరానికి యతి చెల్లుతుంది.
5) యతికి బదులుగా ప్రాసయతిని వాడవచ్చు.
6) ప్రాస నియమం లేదు. పాటిస్తే పాటించవచ్చు.
7) నాలుగు పెద్ద పాదాలు (8 చిన్న పాదాలు) అయిన తరువాత ఆటవెలది పద్యంగాని, తేటగీతి పద్యంగాని ఉండాలి.

8. కందం :

లక్షణం :

1) కందంలో నాలుగు పాదాలుంటాయి. మొదటి రెండు పాదాలు ఒక భాగంగా, తరువాతి రెండు పాదాలూ ఒక భాగంగా ఉంటాయి.

2) ఒక్కొక్క భాగంలో మొదటి పాదంలో 3 గణాలూ, రెండో పాదంలో 5 గణాలూ కలిపి 8 గణాలుంటాయి.

3) భ-జ-స-నల-గగ అనే గణాలను మాత్రమే ఉపయోగించాలి. వచ్చిన గణమే రావచ్చు.

4) 2, 4 పాదాల చివరి అక్షరం గురువు కావాలి తప్పనిసరిగా.

5) ఆరవ గణం (రెండు భాగాల్లోనూ) నలంకాని, జగణం కాని ఉండాలి.

6) బేసిలో అంటే 1-3-5-7 గణాల్లో జగణం ఉండకూడదు.

7) 2-4 పాదాల్లో మొదటి గణం మొదటి అక్షరానికి, నాల్గవ గణం మొదటి అక్షరానికి యతి చెల్లుతుంది.

8) ప్రాస నియమం ఉంది.

9) ప్రాస యతిని వాడరాదు.

10) ప్రాస పూర్వాక్షరం గురువయితే గురువు, లఘువయితే లఘువు నాలుగు పాదాల్లోనూ ఉండాలి.

8. అనుబంధము

Note : వివిధ పోటీ పరీక్షలకు హాజరు కాగోరు విద్యార్థులకు, పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఈ అనుబంధంలో కొన్ని ముఖ్యమైన అంశాలను ఇస్తున్నాము. వాటిని బాగా చదివి పరీక్షలలో విజయం సాధిస్తారని ఆశిస్తున్నాము.

1. ప్రకృతి - వికృతులు

సంస్కృత శబ్దాలు ప్రకృతుల. అవి తెలుగులోకి వచ్చేటప్పుడు వర్ణలోప, వర్ణాగమ, వర్ణవ్యత్యయ, వర్ణ వికార, అధిక వర్ణ అనే భేదాలతో రకరకాలుగా మారి ఏర్పడతాయి. సంస్కృత శబ్దాలు రూపాంతరాలు చెంది తెలుగులోకి వస్తే, ఆ వచ్చిన శబ్దాలు వికృతి శబ్దాలు. ఈ సంస్కృత శబ్దాలు ఒకోసారి అసలు రూపాన్నే మార్చుకుంటాయి.

ఉదా : 1. సంస్కృతంలో 'వృద్ధ' అనేది ప్రకృతిలో 'పెద్ద' అయింది.

2. సంస్కృతంలో 'శ్రీ' అనేది వికృతిలో 'సిరి' అయింది.

ఇప్పుడు కొన్ని ముఖ్యమైన ప్రకృతి – వికృతులను తెలుసుకుందాం.

ప్రకృతి	–	వికృతి	ప్రకృతి	–	వికృతి
అంబ	–	అమ్మ	ఆశ్చర్యము	–	అచ్చెరువు
అంతము	–	అంతు	గౌరవం	–	గారవము/
అటవి	–	అడవి			గారము

ప్రకృతి	–	వికృతి	ప్రకృతి	–	వికృతి
ప్రతిజ్ఞ	–	ప్రతిన	దుఃఖము	–	దూకలి
విద్య	–	విద్దె/విద్దియ	మృగం	–	మెకం
పర్వం	–	పబ్బం	ఆకాశం	–	ఆకసం
చోద్యము	–	సోద్దెము	దివము	–	దివి
నిముషం	–	నిముసం	పశువు	–	పసువు
దైవం	–	దయ్యము	జగత్తు	–	జగము
శిరసు	–	సిరము	ఆజ్ఞ	–	ఆన
అగ్ని	–	అగ్గి	పక్షి	–	పక్కి
విధము	–	వితము	నిత్యము	–	నిచ్చలు
ఆశ	–	ఆస	యాత్ర	–	జాతర
శుచి	–	చిచ్చు	వేగము	–	వేగిరము
శ్రీ	–	సిరి	మంత్రము	–	మంతరము
గుణము	–	గొనము	ప్రశ్న	–	పన్న
హంస	–	అంచ	అక్షరము	–	అక్కరము
త్యాగము	–	చాగము	అప్సరస	–	అచ్చర
ప్రయత్నము	–	ప్రయతనము	అర్ధరాత్రి	–	అద్దమరేయి
ముక్తి	–	ముత్తి – ముగితి	ఆధారము	–	ఆదరువు
			ఆర్యా	–	అయ్యా
కావ్యము	–	కబ్బము	ఆశ్రయము	–	ఆసరం
విద్య	–	విద్దె	ఇచ్ఛ	–	ఇచ్చ
భారము	–	బరువు	ఉపాధ్యాయుడు	–	ఒజ్జ

ప్రకృతి	–	వికృతి	ప్రకృతి	–	వికృతి
ఋషి	–	రుసి	గహనము	–	గగనము
కన్య	–	కన్నె, కన్నియ	ప్రాణము	–	పానము
కాకము	–	కాకి	పుణ్యము	–	పున్నెము
కార్యము	–	కజ్జము	పురము	–	ప్రోలు
కావ్యము	–	కబ్బము	భగ్నము	–	బన్నము
కుటీరము	–	గుడిసె	భక్తి	–	బత్తి
కుక్కురము	–	కుక్క	విధము	–	వితము
క్షారము	–	కారము	నీరము	–	నీరు
చతురంగము	–	చదరంగము	దీపము	–	దివ్వి
చిత్రము	–	చిత్తరువు	భాష	–	బాస
జ్యోతి	–	జోతి	సత్యం	–	సత్తు
తామరసము	–	తామర	పర్వము	–	పబ్బము
ఛాయ	–	చాయ	రిక్త	–	రిత్త
చేష్ట	–	చేత	భ్రాంతి	–	బ్రాతి
శిఖ	–	సిగ	స్తంభము	–	కంబము
దిశ	–	దెస	రూపము	–	రూపు
బ్రహ్మ	–	బమ్మ	యువతి	–	ఉవిద
భీతి	–	బీతు	తీరము	–	దరి
బిలము	–	బెలము	సముద్రం	–	సంద్రము
పుత్రుడు	–	బొట్టె	అంతము	–	అంతు
వశము	–	వసము	నిశా	–	నిశి

ప్రకృతి	–	వికృతి	ప్రకృతి	–	వికృతి
విష్ణువు	–	వెన్నుడు	యముడు	–	జముడు
చంద్రుడు	–	చందురుడు	శంక	–	జంకు
శయ్య	–	సెజ్జ	సింహము	–	సింగము
ప్రాకారము	–	ప్రహరీ	సూచి	–	సూది
శాస్త్రము	–	చట్టము	లాక్ష	–	లక్క
న్యాయము	–	నాయము	రోషము	–	రోసము
సుఖము	–	సుకము	రాక్షసుడు	–	రక్కసుడు
ప్రజ	–	పజ	రత్నము	–	రతనము
మూర్ఖ	–	మంక	యౌవనము	–	జవ్వనము
విజ్ఞానము	–	విన్నాణం	యమున	–	జమున
ఆహారము	–	ఓగిరము	నిద్ర	–	నిదుర
రక్తము	–	రకతము	నాట్యము	–	నట్టువ
నిశ్చయము	–	నిచ్చయము	ద్యూతము	–	జూతము
భక్తి	–	బత్తి	దేవాళయము	–	దేవళము
భాషణము	–	బాస	దోషము	–	దోసము
ధర్మము	–	దమ్మము	ఘటము	–	కడవ
వర్ణము	–	వన్నె	చిహ్నము	–	చిన్నె
ముగ్ధ	–	ముగుద	చిత్రము	–	చిత్తరువు
సంఖ్య	–	సంజ	క్షేమము	–	సేమము
మృగము	–	మెకము	కాష్టము	–	కట్టె
యజ్ఞము	–	జతనము	కులము	–	కొలము

ప్రకృతి	–	వికృతి	ప్రకృతి	–	వికృతి
గార్ధభము	–	గాడిద	హృదయము	–	ఎద
పద్యము	–	పద్దెము	స్వతంత్రము	–	సొంతము
దృఢము	–	దిటము	స్నానము	–	తానము
త్రిలింగము	–	తెలుగు	స్నేహము	–	నెయ్యము
నౌక	–	నావ	సర్పము	–	సప్పము
బిడాలము	–	పిల్లి	సుఖము	–	సుకము
మృత్యువు	–	మిత్తి	సుధ	–	సుద్ద

2. ప్రక్రియలు

1. **కథానిక – కథ :** కథ – కథానిక అనేవి ఈనాడు పర్యాయ పదాలు అయినాయి. కథానిక అనునది వచన ప్రక్రియ. వ్యక్తి జీవితంలోని ఒక ముఖ్య సన్నివేశాన్ని, సంఘటనల మధ్య సంబంధాన్ని కళాత్మకంగా చిత్రిస్తోంది. క్లుప్తత దీని లక్ష్యం. పాత్రలూ, నేపథ్యమూ, కథనమూ, జీవితవాస్తవ చిత్రణ – కథానిక ప్రక్రియలోని ముఖ్య భాగాలు.

2. **గల్పిక :** గల్పిక పరిమాణంలో కథానిక కంటే చిన్నది. విమర్శ ఇందులో ప్రధానం. ఒక వ్యక్తి అనుభవంలోని ఒక దశనుగాని, ఒక వ్యవస్థ పరిణామక్రమంలోని ఒక విశేషంగాని గల్పికలోని వస్తువు. కథానిక కంటే ఇందులో సంఘటనకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. గల్పికల్లో అనుభూతి చిత్రణకంటే, అనుభవ ప్రకటనకు, భావదృష్టికి,

రచయితలు ప్రాధాన్యాన్ని ఇస్తారు. వ్యక్తినిగాని వ్యవస్థనుగాని విమర్శించడం ఈ ప్రక్రియలో సాధారణం. విమర్శ హేళన, వ్యంగ్యం ద్వారా సాధించడంకూడా మనం గమనింపవచ్చు.

3. **వైజ్ఞానిక – కల్పనా వ్యాసం :** వ్యాసం వచన రూపంలో ఉంటుంది. వ్యాసంలో చారిత్రక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, వైజ్ఞానిక, కళ, భాష, సాహిత్యాది అసంఖ్యాక విషయాల్లో దేనిని గురించి అయినా చర్చించవచ్చు. వైజ్ఞానిక విషయాలకు సంబంధించిన విషయాలను చర్చించే వ్యాసాన్ని, 'వైజ్ఞానిక కల్పనా వ్యాసం' అని అంటారు.

4. **వార్తా వ్యాఖ్య :** ప్రపంచంలోను, దేశంలోను నిత్యం జరుగుతూ ఉన్న సంఘటనలపై పత్రికలు వ్యాఖ్యానిస్తూ ఉంటాయి. ఈ వార్తా వ్యాఖ్యలు సంపాదకులు, ప్రత్యేక వ్యాసకర్తలూ చేస్తూ ఉంటారు. ఇవి ఆ కాలానికి చెందినవే అయినప్పటికీ, ఒక్కొక్కప్పుడు భిన్న కాలాలకు కూడా వర్తిస్తాయి.

5. **పీఠిక :** గ్రంథాన్ని, గ్రంథనేపథ్యాన్ని పరిచయం చేస్తూ రచయితగాని, మరొకరుగాని రాసే పరిచయ వాక్యాలను పీఠిక అంటారు. దీనికే ముందుమాట, ప్రస్తావన, తొలిపలుకు, మున్నుడి, ఆముఖం మొదలయిన పేర్లు కూడా కలవు.

6. **జీవిత చరిత్ర :** చారిత్రక, రాజకీయ, సాంస్కృతిక, వైజ్ఞానిక, కళా, సామాజిక మొ॥ రంగాలలో ప్రముఖపాత్ర నిర్వహించిన వ్యక్తుల జీవితాలను గురించి తెలిపే రచనలు జీవిత చరిత్రలు. సమకాలిక, సామాజిక చరిత్ర కూడా వీటిలో ప్రతిబింబిస్తుంది.

7. **వ్యాసము :** 'వ్యాసము' సాధారణంగా వచన రూపంలో ఉంటుంది. వ్యాసంలో చారిత్రక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, వైజ్ఞానిక, కళ, భాష, సాహిత్యాది అసంఖ్యాక విషయాల్లో దేన్ని గురించి అయినా చర్చింపవచ్చు. భాషా, సాహిత్యాలకు సంబంధించిన ఒక విమర్శ నాత్మక విశ్లేషణ కనుక, ఇది సాహిత్య విమర్శ వ్యాసం అవుతుంది.

8. **ఆత్మ కథ :** 'ఆత్మకథ' అంటే తాను రాసుకున్న కథ. ఎవరయినా తమ 'ఆత్మ కథ'ను రాసుకోవచ్చు. అవి ఆత్మకథలే అయినా సామాజిక జీవితాన్ని కూడా ప్రతిబింబిస్తాయి. ప్రముఖ వ్యక్తులు తమ జీవితాల గురించి రాసుకున్న విషయాలు సమకాలిక సమాజానికి వ్యాఖ్యానా లుగా ఉపయోగపడతాయి. తరతరాల వారికి ఆదర్శాలుగా నిలుస్తాయి.

9. **హాస్యరస ప్రధాన వ్యాసం :** వ్యాసం చారిత్రక, సాహిత్య, వైజ్ఞానిక, నాటక, రాజకీయ విషయాలవంటి ఏ విషయాన్నైనా చర్చిస్తుంది. చదివేవారిని నవ్వింపజేయునట్టి అంశాలను చొప్పించి వ్రాసినచో అది హాస్య రస ప్రధాన వ్యాసం కాగలదు. ఇందులో తన, పర, అనుభావాలు చొప్పించబడతాయి.

10. **సాహిత్య విమర్శ వ్యాసం :** వ్యాసం వచన రూపంలో ఉంటుంది. చారిత్రక, రాజకీయ, సాంస్కృతిక, వైజ్ఞానిక, కళ, భాషా సాహిత్యాది విషయాలవంటి విషయాల నెన్నింటినైనా చర్చింపవచ్చు. సాహిత్య విమర్శయందు తాము ఎంచుకున్న గ్రంథాలలోని మంచి చెడులను గూర్చి విమర్శగా చర్చిస్తుంది.

3. నానార్థములు

పదం ఒకటే ఉండి అనేక అర్థాలు ఉండేదాన్ని నానార్థాలు అని అంటారు. పదం ఒకటే – అర్థాలు మాత్రం విడివిడిగా అనేకం ఉంటాయి.

క్రియ : ధాత్వర్థము, చేష్ట, శ్రాద్ధము, ప్రాయశ్చిత్తము, చికిత్స, పని.
లావు : బలము, సమర్థత, ఱెక్క, గొప్పతనము.
పృథ్వి : భూమి, విరియునది, ఇంగువచెట్టు, సముద్రతీరము.
బంధం : ముడి, కలయిక, కట్టివేత.
దాహము : దప్పిక, కాలుట, మంట, జ్వాల, పానీయం
ధాత : బ్రహ్మ, రక్షించువాడు, త్రాగువాడు, ఒక సూర్యుడు.
కరము : చేయి, తొండము, కప్పము, మిక్కిలి.
చరణం : కాలు, పద్యపాదం, పాటలో ఉండునది, తిరుగుట.
వర్షము : సంవత్సరం, వాన, మబ్బు, జంబూద్వీపం.
ఫలము : పండు, ప్రయోజనం, జాజికాయ, ధనము.
అధికారము : విచక్షణ, అధిష్ఠానము, రాజసము, పట్టణం.
తీపు : యాతన, మధురము, ఇష్టము, ప్రియము, రుచ్యము.
మఱుగు : చాటు, సలసలకాగు, వ్యవధానము, దాపరికం.
ఉచితము : తగినది, యుక్తము, పరిచితము, మితము.
ఘనరసము : నీళ్ళు, కర్పూరము, చిగురు, కషాయం.
అంబరం : ఆకాశం, వస్త్రము, పాపము, అనుస్వారం.
రసము : పాదరసం, జనము, అనురాగం, పసరు, పాలు.

పస : వెలుతురు, స్ఫురణము, చేవ, సారాంశము, పరిమళము.
రాజు : ప్రభువు, క్షత్రియుడు, ఇంద్రుడు, చంద్రుడు.
యతి : పద్యవిరామం, నియమము, సన్యాసి.
ఆదర్శము : అద్దము, నకలు, మాదిరి.
చిత్రము : బొమ్మ, మనోహరం, ఆశ్చర్యం.
పుణ్యము : పవిత్రము, ధర్మము, సుకృతము.
గగనము : ఆకాశం, శూన్యం, దుర్లభం.
విధి : బ్రహ్మ, విధం, పని.
ప్రళయం : కల్పాంతం, మృత్యువు, అపాయం.
వంశము : కులము, సమూహం.
కులాయం : పక్షిగూడు, శరీరం, సాలెగూడు, స్థానం.
మృగం : జింక, కస్తూరి, పశువు.
పయోధరం : మేఘం, కొబ్బరికాయ, స్తనం.
కులిశం : వజ్రాయుధం, పిడుగు, బలం.
కుహరం : గుహ, తొట్టి, బెజ్జం, కంఠధ్వని.
అంబరం : ఆకాశం, శూన్యం, వస్త్రం.
జాలము : వల, సమూహం, కిటికి.
గుణము : దారం, వింటినారి, సుగుణం.
జీవము : ప్రాణం, బ్రతుకు, జంతువు.
కులము : శరీరం, ఇల్లు, వంశం.
ధర్మము : పుణ్యం, నీతి, న్యాయం.

కోటి : నూరు లక్షలు, అంచు, సమూహం.

ఫలం : పండు, ప్రయోజనం, పరిణామం.

త్యాగం : దానం, విడుచుట.

పర్వము : పండుగ, మహాభారత భాగం, గణుపు.

ప్రజ : జనం, సంతానం.

కన్యక : పెండ్లికాని పడుచు, కూతురు, చెల్లెలు.

దేవి : పట్టపురాణి, దేవతా స్త్రీ, పార్వతి.

ఎర : ఆహారం, బలి, ఆకలి.

పాదము : అడుగు, కిరణం, పద్యపాదం.

భాగ్యము : అదృష్టం, శుభం, ధనం.

ఇరులు : చీకటి, నలుపు, అంధకారం.

తారకం : నక్షత్రం, కంటిపాప, కన్ను, ముత్యం.

అంబకము : కన్ను, బాణము.

రాజు : ప్రభువు, ఇంద్రుడు, చంద్రుడు.

చుక్క : నక్షత్రం, నీటి బిందువు, శుక్రుడు.

ధరణి : భూమి, రక్తనాళం, బూరుగు చెట్టు.

తమము : చీకటి, పాపం, అజ్ఞానం.

హరి : విష్ణువు, గుఱ్ఱము, కోతి, కప్ప, ఇంద్రుడు.

ధార : జడివాన, కత్తిపదును, రథం.

కంటకం : ముల్లు, కాకి, సూదిమొన.

తామసి : రాత్రి, పార్వతి, చీకటి.

జీవితము : ఆయువు, బ్రతుకు.

సమయం : కాలం, శపథం, ఆజ్ఞ.

రక్తం : నెత్తురు, ఎరుపు, కుంకుమ.

పాలు : భాగం, వంతు, క్షీరం.

ఋతువు : రెండు నెలల కాలం, సూర్యుడు, ప్రకాశం.

శ్రీ : లక్ష్మి, సంపద, అలంకారం.

సంతానం : బిడ్డ, ఒక కల్పవృక్షం, సంతతి.

పురము : పట్టణం, ఇల్లు, శరీరం.

మిత్రుడు : సూర్యుడు, స్నేహితుడు.

నెల : చంద్రుడు, మాసం, చోటు, పున్నమి.

ఆశ : దిక్కు, కోరిక.

వర్ణము : అక్షరం, రంగు, కులం.

4. పర్యాయ పదములు

ఒక అర్థాన్ని ఇస్తూ, అనేక పదాలు ఒకదానికి వాడటాన్ని పర్యాయ పదం అంటారు. అర్థం అదే. ఆ అర్థాన్నిచ్చే పదాలు మాత్రం అనేకం. ఇలాంటి వాటిని పర్యాయపదాలు అంటారు.

తనయుడు = కొడుకు, పుత్రుడు, సుతుడు.

అనలం = అగ్ని, హుతభుక్కు, జ్వలనము, హవ్యవాహనుడు.

తరువు = చెట్టు, వృక్షము, మహీరుహము.

హవ్యవాహనుడు = వాయుసారథి, జ్వలనము, అగ్ని.
వాతం = వాతూలం, గాడ్పు, వాయువు, అనిలుడు (గాలి).
జలధి = కడలి, అర్ణవము, సముద్రము.
మేఘుం = పయోధరము, జీమూతము, అంబుదము.
నివహం = బృందం, సమాజం, గుంపు.
భూరుహం = చెట్టు, మహీరుహం, వృక్షం.
మృగం = పశువు, జంతువు.
కలాపి = నెమలి, మయూరం, కేకి.
నగం = అద్రి, పర్వతం, గిరి.
నీహారం = మంచు, తుహినం, హిమం.
అపదేశం = నెపం, కపటం, వ్యాజం.
తేరువు = దారి, మార్గం, పథం.
కులకాంత = కులస్త్రీ, కులపాలిక.
కినుక = కోపం, అలుక, క్రోధం.
శీతాద్రి = హిమాద్రి, హిమాలయ పర్వతం, శీతనగం.
పయోధి = అంబోధి, సముద్రం, వారధి, సాగరం.
కూలంకష = నది, ఝరి, స్రవంతి, నిర్ఝరిణి.
కాయం = శరీరం, దేహం, మేను, తనువు.
సఖ్యం = స్నేహం, మైత్రి, నేస్తం.
తక్కిడి = మోసం, కపటం, వంచన.
ఉదకం = నీరు, జలం, వారి.

మోక్షం = ముక్తి, నిర్యాణం, కైవల్యం.
వృథా = రిత్త, వ్యర్థం, వృథ.
శత్రువు = వైరి, రిపు, విరోధి.
విపత్తి = ఆపద, ఇక్కట్టు, విపత్తు, అగచాటు.
పర్వం = పబ్బం, పండుగ, వేడుక.
నారి = స్త్రీ, పడతి, మహిళ, వనిత.
ఆంజనేయుడు = పవనసుతుడు, మారుతి, హనుమంతుడు.
మానవుడు = నరుడు, మనిషి, మర్త్యుడు.
నిక్కము = నిజము, సత్యము.
భయము = భీతి, వెఱపు, త్రాసము.
భార్య = సతి, అర్ధాంగి, పత్ని.
కళ్ళు = నేత్రములు, అక్షులు, నయనములు.
తల = శిరస్సు, మస్తకము, మూర్ధము.
స్త్రీ = వనిత, మహిళ, పడతి.
జైలు = కారాగారం, బందిఖానా, చెరసాల.
పెళ్ళి = వివాహం, పరిణయం, కళ్యాణం.
ధనికులు = సంపన్నులు, ఐశ్వర్యవంతులు.
సముద్రం = సాగరం, వారధి, కడలి, అబ్ధి.
పెదవి = అధరము, ఓష్ఠము, వాతెర.
వ్యర్థం = వృధా, దండుగ.
గంధవహుడు = వాయువు, పవనం, గాలి.

వళి = యతి, వడి.

నందనుడు = కొడుకు, పుత్రుడు, కుమారుడు.

రమ = లక్ష్మి, శ్రీ, పద్మ, కమల.

సుధ = అమృతము, పీయూషము.

ఇరులు = చీకట్లు, అంధకారం.

జనని = తల్లి, అమ్మ.

భీతి = భయము, వెరపు.

ఇందీవరం = ఉత్పలం, నల్ల కలువ.

ఎలుక = మూషికం, ఖననము, అఖువు.

దివి = నభము, గగనము.

రేయి = రాత్రి, నిశీధి.

మృదువు = సౌమ్యం, మెత్తనిది, మార్దవం.

మునుపు = పూర్వం, ముందు, మొదటి.

ధర = వెల, మూల్యం.

వస్త్రము = చేలము, వలువ.

తీరు = విధము, రీతి.

తీరము = దరి, ఒడ్డు.

వాయువు = గాలి, సమీరం, పవనం.

పిపాస = దప్పిక, దాహం.

మించు = ప్రకాశించు, మెరియు.

కదనం = యుద్ధం, ఆహవం, రణం, పోరు.

అడిదం = కత్తి, బాకు, ఆయుధం.
సఖ్యం = స్నేహం, మైత్రి, నెయ్యం.
పర్వం = పండుగ, సంబరం, ఉత్సవం.
హృదయము = ఎద, చిత్తము.
వినీయసం = ఆకాశం, అంబరం, గగనం.
పరిధి = మేరవ, హద్దు.
నవ్వు = హానము, నవ్వు.
త్రోవ = మార్గము, సరణి.
కంఠం = గొంతు, గళము.
నేర్పు = ప్రావీణ్యం, కౌశలం.
పాలు = క్షీరము, దుగ్ధము.
రాయి = శిల, గ్రావము.
అల = తరంగం, వీచి, లహరి.
భారం = భరువు, భారం.

5. వ్యుత్పత్యర్థములు

వ్యుత్పత్యర్థం : నిర్వచనం :

'వ్యుత్పత్తి' అనే దానికి సాధారణంగా మనం పుట్టుక అని చెప్పుకోవచ్చు. ఒక పదం ఒక అర్థాన్ని ఇస్తుందనుకున్నప్పుడు (ఒక పదం అనేక అర్థాలను ఇస్తూ నానార్థము అవుతోంది) ఆ అర్థాన్ని ఇవ్వటానికి కల ఆధారాన్ని

తెలియజేసేదాన్ని "వ్యుత్పత్తి అర్థం" అంటాము. అర్థవంతం అయిన పదాల స్వభావాన్ని, ఆ పదం అలా ఏర్పడటంలో ఉన్న ఔచిత్యాన్ని తెలియజేసేదాన్ని 'వ్యుత్పత్త్యర్థం' అంటాం.

'జానకి' అనే దానికి జనకమహారాజు కూతురు గనుక 'జానకి' అయింది. ఇలా పదానికి అర్థం ఇచ్చే భాషలను వ్యుత్పన్న భాషలు అంటారు. "అమ్మ" అనే తెలుగు మాటకు ఏమీ అర్థం చెప్పలేము. 'నాన్న' అనే దానికి అర్థం చెప్పలేము. వీటిని అవ్యుత్పన్న భాషలు అంటారు. వీటికి 'వ్యుత్పత్త్యర్థాలు' ఉండవు.

1. **హుతభుక్కు** : హుతము (హోమ ద్రవ్యము)ను భుజించువాడు. (అగ్ని)
2. **హవ్యవాహనుడు** : హవ్యమును మోసుకొనిపోవువాడు. (అగ్ని)
3. **పుత్రుడు** : పున్నామ నరకము నుండి రక్షించువాడు. (కొడుకు)
4. **జ్వలనుడు** : మండెడి స్వభావము గలవాడు. (అగ్ని)
5. **వాయుసారథి** : గాలి వాహనంగా గలవాడు. (అగ్ని)
6. **అగ్ని** : ఊర్ధ్వంగాను, వక్రంగాను జ్వలించువాడు. (నిప్పు).
7. **మూషకము** : అన్నం మొదలయినవి దొంగిలించేది. (ఎలుక, పందికొక్కు)

8. ప్రళయము	:	ప్రపంచం అంతా దీన్లో పూర్తిగా లయమవు తుంది. (కల్పాంతం)
9. అలఘులు	:	తక్కువకాని వారు. (గొప్పవారు)
10. జలధి	:	జలములు దీనిచే ధరింపబడును. (సముద్రం)
11. ధాత	:	సమస్తాన్ని ధరించేవాడు. (బ్రహ్మ)
12. జీమూతము	:	దీనియందు నీరు బంధింపబడుతుంది. (మేఘము)
13. పయోధరములు	:	నీటిని ధరించునవి. (మేఘాలు) పాలను ధరించేవి. (స్తనాలు)
14. అచలము	:	చలించనిది. (కొండ)
15. ధ్వాంతము	:	మార్గం కనిపించకుండా ఇందు మెరపెడతారు. (చీకటి)
16. పాతాళము	:	పాపంవల్ల యిందులో పడతారు. (ఒక అథోలోకం)
17. జలధి	:	జలాలు దీనిచే ధరింపబడతాయి. (సముద్రం)
18. కడలి	:	కడలులు (అలలు) కలది. (సముద్రం)
19. భానుడు	:	ప్రకాశించువాడు. (సూర్యుడు)
20. భూరుహము	:	భూమి నుండి పుట్టింది. (చెట్టు)
21. కేసరి	:	జూలు కలది. (సింహం, గుఱ్ఱం)
22. భూమిసురుడు	:	భూమి యందలి దేవత. (బ్రాహ్మణుడు)
23. ధరణిసురుడు	:	ధరణి యందలి దేవత. (విప్రుడు)

24. నలినీ బాంధవుడు : తామరకు చుట్టము. (సూర్యుడు)

25. శీతాద్రి : చల్లదనం గలిగిన కొండ. (హిమాలయ పర్వతం)

26. బ్రహ్మ : ప్రజలను వర్ధిల్లజేయువాడు. (బ్రహ్మ, విధాత)

27. నగము : గమనము లేనిది. (కొండ)

28. అంబరము : వస్త్రములనిచ్చునది. (దూది)

29. మృదంగము : కొట్టబడునది, మృత్తు అంగముగా గలది. (మద్దెల)

30. కలాపి : పించాలు కలది. (నెమలి)

31. నీహారము : అగ్నిచే బాగా హరింపబడేది. (మంచు)

32. ఛాత్రుడు : గురుని దోషములను కప్పిపుచ్చు శీలముగల వాడు. (శిష్యుడు)

33. శంభుడు : సుఖమును కల్గించువాడు. (శివుడు)

34. అంబోధి : నీటికి స్థానమయినది. (సముద్రము)

35. పయోధి : నీటికి స్థానమయినది. (సముద్రము)

36. పవనాంధసులు : వాయువే ఆహారముగా గలవారు. (పాములు)

37. కూలంకష : ఒడ్డును ఒరయునది. (నది)

38. హుతాశనుడు : హవిస్సును తినేవాడు. (అగ్ని)

39. భాస్కరుడు : కాంతిని కలుగజేయువాడు. (సూర్యుడు)

40. ఉదకము : ద్రవమై యుండేది. (జలము)

41. అభ్రము : నీటిని ధరించేది. (మేఘము)

42. అస్త్రము : మంత్రముచే ప్రయోగింపబడునది. (ఆగ్నేయాస్త్రం మొదలగునవి)

43. మోక్షము : జీవుని పాపపుణ్యములవలన విడిపించునది. (భగవంతునితో కలియుట)

44. అమరులు : మరణము లేనివారు. (దేవతలు)

45. అన్వయము : దీనిచే సంబంధింపబడును. (వంశము)

46. సౌధము : సుధచే నిర్మింపబడినది. (భవనం)

47. విష్ణువు : అంతటా వ్యాపించియుండువాడు. (విష్ణువు)

48. అంబోధి : నీటికి ఆధారమైనది. (సముద్రం)

49. సాగరం : సగరకుమారులచేత యాగాశ్వము కొరకు త్రవ్వ బడినది. (సముద్రం)

50. ధరణి : విశ్వాన్ని ధరించునది. (భూమి)

51. తామసి : అధికమైన తమస్సుగలది. (చీకటి)

52. శౌచము : శుచి యొక్క భావం. (శుభ్రత)

53. అరణ్యము : మృగాదులు స్వేచ్ఛగా తిరుగదగినది. (అడవి)

54. గండభేరుండము : రెండు తలలు, మూడు కన్నులు కలిగి ఏనుగును తన్నుకుపోవునది. (ఒక పక్షి)

55. అమూల్యము : మూల్యము కట్టలేనిది. (వెల లేనిది)

56. బ్రహ్మాండము : భూగోళము, ఖగోళము మొదలైన గోళములు కలిగినది. (ప్రపంచము)

57. వర్తకము : స్వేచ్ఛా వృత్తికి ఆధారమైనది. (వ్యాపారము)

58. ఆంజనేయుడు : శివతేజము గ్రహించిన వాయుదేవుని వలన అంజనకు పుట్టినవాడు. (హనుమంతుడు)

59. ఈశ్వరుడు	:	స్వభావము చేతనే ఐశ్వర్యము కలవాడు. (శివుడు)
60. వార్తాపత్రిక	:	వృత్తాంతములను తెలియజేయు కాగితము. (పేపరు)
61. నారి	:	నరుని వశము చేసుకొనునది. (స్త్రీ)
62. లక్ష్మి	:	ఈమెచే సర్వము చూడబడును. (విష్ణుని భార్య)
63. స్వాతంత్ర్యము	:	స్వతంత్రము యొక్క భావము. (స్వేచ్ఛ)
64. ఔదాసీన్యము	:	ఉదాసీనము యొక్క భావము. (ఇష్టము లేకుండుట)
65. కృష్ణుడు	:	కృష్ణ వర్ణము కలవాడు, దైత్యులను మర్దించు వాడు. (కృష్ణుడు)
66. అసత్యం	:	సత్యం కానిది. (అబద్ధం)
67. మార్ధవం	:	మృదుత్వం యొక్క భావం. (మెత్తనయినది)
68. అదృష్టం	:	చూడబడనిది. (దైవం)
69. జ్ఞాని	:	జ్ఞానం కలవాడు. (భగవంతుని తెలిసికొనినవాడు)
70. ఆమోదము	:	దూరముగా వ్యాపించెడి పరిమళము. (సంతోషము)
71. సంధ్య	:	అహోరాత్రములచే సంధింపబడినది. (ఉదయ, మధ్యాహ్న, సాయంకాల కాలం)
72. నికేతనము	:	నివాసమునకు యోగ్యమైనది. (గృహము)
73. శ్రీ	:	విష్ణువుని ఆశ్రయించునది. (లక్ష్మి)
74. శంకరుడు	:	సుఖమును కలుగజేయువాడు. (శివుడు)
75. నారాయణుడు	:	నీరు స్థానముగా కలిగినవాడు. (విష్ణువు)

76. నృపాలుడు : నరులను పాలించువాడు. (రాజు)

77. శౌరి : శూరత్వము కలవాడు (వీరుడు), శూరికి మనుషుడు (విష్ణువు).

78. అంభోజము : నీటి నుండి పుట్టినది. (పద్మము)

79. ఉపన్యాసము : ఒక విషయమును గూర్చి విస్తారముగా మాట్లాడుట. (వాగ్రూప వ్యాసము)

80. పురాణము : పూర్వమునందు కొత్తది. (భాగవతరామాయణాలు)

81. అన్యాయము : న్యాయముకానిది. (అన్యాయము)

82. అమితము : మితము కానిది. (ఎక్కువైనది)

83. అపూర్వము : పూర్వము నందు లేనిది. (కొత్తది)

6. జాతీయాలు

"జాతీయం" అనేది ఒక ప్రత్యేక అర్థంలో, ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకొని ప్రయోగింపబడుతుంది.

☆ 'జాతీయాలు' భాషలో ఎన్ని ఉన్నా అవి అన్నీ మనకు అనవసరం. సర్వ సాధారణంగా వాడబడే 'జాతీయాలను' అన్నింటిని ఒక దిక్కున పేర్చి ఈయటం జరిగింది.

☆ 'జాతీయం' ఏ సందర్భంలో ఎలా ఉపయోగిస్తారో ఒకటి, రెండు, కాదంటే మూడు వాక్యాల్లో వివరించడం జరుగుతుంది. సాధ్యమైతే వాక్య ప్రయోగం చేసికూడా వ్రాయవచ్చు.

☆ ఈ జాతీయాలను విద్యార్థులందరూ చక్కగా చదివితే పోటీ పరీక్షల లోను, వార్షిక పరీక్షలలోను విజయం సాధించవచ్చు.

1. **పడిచచ్చి తేలుట :** సంఘంలో ఉన్న వాళ్ళు మూకుమ్మడి మరణాన్ని పొందటాన్ని 'సాంఘిక మరణం' లేక 'సామాజిక మరణం' అంటారు. అలాటిదే జల ప్రళయం. ఆ ప్రళయంలో పడి నీటిపాలై చచ్చిపోయి ఆ కళేబరాలు నీటిలో తేలుతున్న సందర్భాన్ని సూచించే సందర్భంలో ఈ జాతీయం వాడబడుతుంది.

2. **గుండియలు పగులుట :** ఏదయినా జరగరాని, అనుకోని ప్రమాదానికి గురైన వారు గాని, వారి రక్త సంబంధీకులుగాని పెట్టే శోకాన్ని గురించి వివరించే సందర్భంలో, ఆ శోకం తీవ్రతను వివరించటానికి ఈ జాతీయం వాడబడుతుంది.

3. **ప్రియభాషలు :** ఎదుటివారికి ఏ మాత్రం బాధ కలిగించకుండా, సంతోషం కలిగించే మాటలను మాట్లాడితే అవి ప్రియ భాషలు అవు తాయి. అలాంటి సందర్భంలో ఈ జాతీయం వాడబడుతుంది.

4. **పొట్టకూడు :** 'అన్నమయములైనవన్నీ జీవమ్ములు' – అని ఎవరు ఏ పని చేసినా 'కడుపు కన్నం' తినటం కోసమే. అలాంటి సందర్భంలో తాము పడుతున్న శ్రమను గూర్చి ఆ శ్రమ ఎందుకు పడుతున్నారో చెప్పే సందర్భంలో ఈ జాతీయం వాడబడుతుంది.

5. **అహర్నిశం :** పగలూ రేయి ఒళ్ళు గుల్ల చేసుకొని కష్టపడుతున్నా తమ కష్టాలు తీరే దారి కనబడటం లేదని చెప్పే సందర్భంలో ఈ జాతీయం వాడబడుతుంది.

6. **జ్యోతిష్యం :** రాబోయే భావి జీవితాన్ని గురించి, గ్రహ నక్షత్రాదుల గమనాల గురించి, వాటి ఫలితాలను గురించి జ్యోతిష్యం వివరిస్తుంది. అయితే, ఎవరన్నా హేళనగా మాట్లాడే సందర్భాన్ని గురించి కూడా 'వీడు జ్యోతిష్యం' చెబుతున్నాడంటూ చమత్కరించే సందర్భంలో ఈ జాతీయం వాడబడుతుంది.

7. **మీనమేష వివాదములు :** మీనం అంటే చేప, మేషం అంటే మేక. జ్యోతిష్య శాస్త్రంలో వీటి ప్రసక్తి ఉంటుంది. రాసుల కలయికలు అక్కడ లెక్కించు కుంటారు. ఆ సందర్భంలో జరిగే వాదనను ఈ జాతీయం తెలియజేస్తుంది. మంచి, చెడ్డల గురించి చర్చించుకునే సందర్భంలో జరుగుతున్న కాలయాపనను గూర్చి వివరించే సందర్భంలోనుఈ జాతీయం వాడబడుతుంది.

8. **గడించి పెట్టు :** 'సంపాదించి పెట్టటం' అనే అర్థంలో ఈ జాతీయం వాడబడుతుంది. ఎంతో శ్రమకోర్చి కష్టపడి సాధించిన ఫలితం యొక్క విశేషాన్ని, దాని తీవ్రతను చాటి చెప్పే సందర్భంలో ఈ జాతీయం వాడబడి ఆ సన్నివేశానికి సార్థకతను కూరుస్తుంది.

9. **చచ్చియుఁ జావనిది :** సగం బ్రతుకు, సగం చావును సూచించే అవస్థను తెలియజేసే సందర్భంలో ఈ జాతీయం వాడబడుతుంది.

10. **చుల్కనగ చూడు :** ఏ మాత్రం విలువ లేనప్పుడు కానీ, అవమానింప వలసినప్పుడు గాని ఆ సందర్భాన్ని సూచించేలాగున 'చుల్కనగ చూడు' అనే జాతీయం వాడబడుతుంది.

11. **సొమ్ముగా ధరించటం :** ఎంతో అపురూపంగా చూసుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని 'సొమ్ముగా ధరించటం' అనే జాతీయం వాడబడుతుంది. గౌరవాన్ని తెలియజేస్తుంది. నగగా ధరించటం అంటే గౌరవించటమే.

12. **ఆపాదనఖం :** ఒక దానిలో ఉన్న గొప్పతనం మొదటి నుండి చివరిదాకా దాగి ఉంది అని చెప్పే సందర్భంలో 'ఆపాదనఖం' అనే జాతీయం వాడబడుతుంది.

13. **అపురూపం :** చాలా జాగ్రత్తగా చూచుకొనే దాన్ని గురించి ఈ జాతీయం వాడబడుతుంది. తల్లిదండ్రులు పిల్లల్ని అపురూపంగా చూచుకుంటారు. ఈ జాతీయం ఎక్కువ ప్రేమను, గారాబాన్ని సూచిస్తున్నా "ఇంతకు ముందు లేనిది" అనే అర్థాన్ని కూడా ఇస్తుంది.

14. **చేజారిపోవు :** ఏదైనా ఒక గొప్ప అవకాశాన్ని పొందకుండా, పోగొట్టుకున్న సందర్భంలో ఈ జాతీయం ప్రయోగింపబడుతుంది. అలాగే, తన చేతిలో నుండి ఏదైనా పరిస్థితి మించిపోయినప్పుడు కూడా ఈ జాతీయం వాడబడుతుంది.

15. **దోపిడీ చేయు :** 'దోచుకోవటం' అనే అర్థంలో ఈ 'దోపిడీ చేయు' అనే జాతీయం వాడబడుతుంది. వివిధ సందర్భాల్లో కూడా ఇదే అర్థంలో వాడబడుతుంది. ఒంటిమీద ఉన్న నగలన్నింటిని దొంగలు దోచుకున్న సందర్భంలో కూడా ఈ జాతీయం వాడబడుతుంది.

16. **పగటికలలు కనటం :** ఊరకే కూర్చుని వ్యర్థమైన ఆలోచనలు చేస్తూ ఉండే సందర్భంలో ఈ జాతీయం వాడబడుతుంది. కలలు నిజము కావు. అందునా పగటి కలలు అసలే నిజాలు కావు.

17. **మూణ్ణాళ్ళ ముచ్చట :** ఒక పనిని ఎంత కష్టపడి సాధించి, చివరికి దాన్ని నిలబెట్టుకోకుండా స్వల్ప కాలంలో నష్టబోయిన సమయంలో ఈ జాతీయాన్ని వాడుతుంటారు. తక్కువ రోజులు సుఖ ఫలితాన్ని అనుభవించే సందర్భంలో దీన్ని వాడతారు. పెళ్ళయిన నెలరోజులకే ఆమె భర్త మరణించగా ఆమె వైవాహిక జీవితం 'మూణ్ణాళ్ళ ముచ్చట' అయింది అని అంటారు.

18. **ముఖ పరిచయము :** కొంచెం పరిచయం ఉండటాన్ని సూచించే సందర్భంలో ఈ జాతీయం వాడబడుతుంది. వారితో నాకు ముఖ పరిచయం తప్పితే అంతకు మించి పరిచయం లేదు అనే అర్థంలో ఈ జాతీయం వాడబడుతుంది.

19. **అమూల్యం :** వెల లేనిది, వెలకట్టలేనిది అనే అర్థంలో ఈ జాతీయం వాడబడుతుంది. మదర్ థెరిస్సా సేవలు అమూల్యం అన్నప్పుడు ఆ సేవలు విలువకట్టలేనివి అని అర్థం. ఇది విశేషార్థంలో వాడబడుతుంది.

20. **మృత్యు వాతపడటం :** అకాల మరణం సంభవించినపుడు, ప్రమాద వశాత్తు మరణించినపుడు, ఆ సందర్భాన్ని సూచించడానికి 'మృత్యు వాత పడటం' అనే జాతీయం వాడబడుతుంది.

21. **అయోమయం :** ఏమీ తెలియని స్థితిని చెప్పవలసి వచ్చినపుడు ఈ జాతీయాన్ని వాడుతుంటారు.

22. **యథాప్రకారం :** ఎంత విశేష ప్రయత్నం చేసినప్పటికి, ఆ ప్రయత్నం అంతా వ్యర్థమైపోయి, తిరిగి మళ్ళీ మొదటికి రావటాన్ని సూచించే సందర్భంలో ఈ జాతీయం వాడబడుతుంది.

23. **విశృంఖల విహారం :** కట్టుదిట్టంకాని, క్రమశిక్షణగాని, భయభక్తులు గాని లేకుండా తిరుగుతున్నారనే సందర్భాన్ని తెలియజేయునపుడు ఈ జాతీయం వాడబడుతుంది. అడ్డులేని ప్రవర్తన అని దీని భావం.

24. **నిమ్మకు నీరెత్తినట్టు :** ఒక విషయం ప్రముఖంగా ప్రస్తావనకి వస్తే, దాన్ని గురించి ఏమీ పట్టించుకోకుండా ఉండే సమయంలో ఈ జాతీయం ప్రయోగింపబడుతుంది. నిమ్మరసం ద్రవం కనుక నీరు వచ్చి చేరినా క్రొత్తగా వచ్చే నష్టం ఏమీ లేనట్లు దాని గురించి పట్టించుకోరు అని భావం.

25. **వేలెత్తి చూపు :** నిందార్థంలోను, అసహ్యార్థంలోను, ఒక మనిషి ప్రవర్తనను తెలియజెప్పటానికి ఈ జాతీయం వాడబడుతుంటుంది. పదిమందిలో అవమానింపబడటాన్ని ఇది సూచిస్తుంది.

26. **అమ్మలక్కలు :** అవసరాన్ని బట్టి 'అమ్మ', 'అక్క' అని పిలుచుకునే స్త్రీలు, చుట్టు ప్రక్కల ఇండ్లలోని స్త్రీలు, వీళ్ళు ఇతరుల గురించి మాట్లాడుకుంటారు. ఇలాంటి స్త్రీలను సూచించడానికి ఈ జాతీయాన్ని వాడుతూ ఉంటారు.

27. **తహతహలాడటం :** మిక్కిలి ఆసక్తిని తెలియబరిచే సందర్భమున ఈ జాతీయం ప్రయోగింపబడుతుంది. ఏదేని ఒకదానిని సాధించ దలచుకొని నప్పుడు, దాని కొరకై పడు తీవ్ర స్థితిని ఈ జాతీయం తెలియజేస్తుంది.

28. **అక్కున చేర్చుకొను :** 'దగ్గరకు తీసుకొను' అనే అర్థంలో ఈ జాతీయం ప్రయోగింపబడుతుంది.

29. **ఎవరికి వారే యమునా తీరే :** ఒకళ్ళ కొకళ్ళకి సంబంధం లేకుండా, ఒకళ్ళకొకళ్ళకి పట్టకుండా ఉండే సందర్భాన్ని ఈ జాతీయం సూచిస్తుంది. యమునానది ఒడ్డున ఎవరికి వారుగా ఉంటారన్నది వాక్యం.

30. **భగీరథ ప్రయత్నం :** ఎంతో కష్టపడి ఒక కార్యాన్ని సాధించినప్పుడు దీనికోసం భగీరథ ప్రయత్నం చేయవలసి వచ్చింది అని ఈ జాతీయాన్ని వాడతారు. పడిన కష్టం యొక్క స్వభావాన్ని ఈ జాతీయం తెలియ జేస్తుంది. భగీరథుడు గంగను భూమికి తేవటానికి పడిన కష్టం పెద్దది. దాన్ని బట్టి ఈ జాతీయం.

31. **పుంఖానుపుంఖాలు :** ఒకదాని వెంబడి మరొకటి పరంపరగా వస్తున్న సందర్భాన్ని ఈ జాతీయం తెలియజేస్తుంది. ఒకదాని వెంట మరొకటిగా వచ్చిపడుతున్న విధానాన్ని తెలియజేసేటప్పుడు ఈ జాతీయం వాడబడుతుంది. బాణాల వర్షం పడటం అనే అర్థాన్ని కూడా ఇది తెలియజేస్తుంది.

32. **వాయి మూసుకొనుట :** ఏదైనా ఒక తప్పు చేసినప్పుడు కానీ, మాట్లాడ కూడని పరిస్థితిని గానీ ఎదురు చెప్పలేని పరిస్థితిని గానీ తెలియ జెప్పేటప్పుడు ఈ జాతీయం వాడబడుతుంది.

33. **కట్టుదిట్టాలు :** పకడ్బందీగా ఏదైనా ఒక వ్యవహారాన్ని చేస్తున్న సందర్భంలో ఈ జాతీయం వాడబడుతుంది. చేసే పని యొక్క గట్టిదనాన్ని ఈ జాతీయం తెలియజేస్తుంది.

34. **నిలువుగ్రుడ్లేసుకోవడం :** జరిగిందేమిటో తెలియని సందర్భంలో ఏమీ చేయలేక నిస్సహాయంగా అలానే చూస్తున్న సందర్భంలో ఈ "నిలువుగ్రుడ్లేసుకోవడం" అనే జాతీయం వాడబడుతుంది.

35. గొడ్డలిపెట్టు : శరవేగంతో, అభివృద్ధి దిశగా కొనసాగుతున్న పనిని ప్రభుత్వం అర్థాంతరంగా ఆపేసిన సందర్భంలో ఈ జాతీయం వాడబడుతుంది. "ఆ ఆర్డినెన్సు ప్రజాభివృద్ధికి గొడ్డలి పెట్టు" అని వాక్యం. అభివృద్ధి నిరోధకాన్ని ఈ జాతీయం సూచిస్తుంది.

36. ఒరవడి దిద్దు : మార్గదర్శకంగా ఉండటం. ఒక క్రమపద్ధతిలో ఆశయాలను ఆచరణలోకి తెచ్చుకోవటానికి మార్గదర్శకులుగా ఉండే గొప్పవారితో స్నేహం, పరిచయం మరింతగా సహకరించిందన్న సందర్భాన్ని సూచించేటప్పుడు 'ఒరవడి దిద్దు' అనే జాతీయం వాడబడుతుంది.

37. రాయి-రప్పా : ఏమీ లేదు, అంతా వ్యర్థం అని చెప్పే సందర్భం లోనూ, విలువైనది కాదని చెప్పే సందర్భంలోనూ ఈ జాతీయం వాడబడుతుంది. "ఆఁ ! ఆ ఊళ్ళో ఏముంది? రాయిరప్పా" అని ఈ జాతీయం వాడబడుతుంది.

38. పరాకాష్ఠ : 'చివరిది' – అనే అర్థాన్ని సూచించే సందర్భంలో ఈ జాతీయం వాడబడుతుంది. ఇంతకంటే గొప్పదిలేదు అనేది దీని భావం. 'భక్తికి పరాకాష్ఠ భగవంతుని దర్శనమే' – అనే సందర్భంలో వాడబడుతుంది.

39. ఆపద్ధర్మం : ఏదయినా ఒక చేయరాని పనిని చేయవలసి వచ్చినప్పుడు తప్పనిసరిగా ఆ పనిని చేయవలసి వచ్చినప్పుడు ఆ సందర్భాన్ని సూచించటానికి ఈ జాతీయం వాడబడుతుంది.

"ఆపద్ధర్మంగా అబద్ధం ఆడాను", "క్రొత్త ప్రధాని ప్రభుత్వం వచ్చే వరకూ ఆపద్ధర్మ ప్రధానికి ఫలానా వారి కొనసాగింపు" అని ఈ జాతీయం వాడబడుతుంది.

40. **రసాభాసం :** రసం భంగం కావటం రసాభాసం అంటారు. అవ్వాల్సిన విధంగా అవనప్పుడు, పరిస్థితి చెడినప్పుడు ఆ సందర్భాన్ని సూచించే సందర్భంలో "రసాభాసం" అనే ఈ జాతీయం వాడబడుతుంది. రసం పండించక పోవటం, రసాభాసం, ఆభాసమవటం.

41. **చీకిపోయిన గుండియలు :** పడుతున్న దుఃఖం యొక్క తీవ్రతను తెలియజేసే సందర్భంలో 'చీకిపోయిన గుండియలు' అనే జాతీయం వాడబడుతుంది.

42. **దైన్యమున కెరయగు :** ఒక వ్యక్తి కష్టాలు పడి పడి ఉన్న పరిస్థితిని గూర్చి ఘాటుగా చెప్పే సందర్భంలో 'దైన్యమున కెరయగు' అనే జాతీయం వాడబడుతుంది.

43. **అమర జన్మ :** భూమ్మీద పుట్టినందుకు ఏదో ఒక ఘనకార్యం సాధించాలి. అలా సాధించగలిగే వ్యక్తి జన్మ ధన్యత్వాన్ని తెలియజేసే సందర్భంలో 'అమర జన్మ' అనే జాతీయం వాడబడుతుంది.

44. **అవిరామం :** 'అవిరామం' అంటే విశ్రాంతి లేకుండా అని అర్థం. ఎక్కువకాలం కష్టపడి పనిచేస్తున్న సందర్భాన్ని ఈ జాతీయం వివరిస్తుంది. ఏ మాత్రం ఆగకుండా జరుగుతున్న పనిని గురించి చెప్పేటప్పుడు కూడ ఈ జాతీయం వాడబడుతుంది.

45. వలలు వెయ్యడం : మోసం చేయటానికి ఉచ్చులు పన్నటాన్ని వలలు వేయటం అంటారు. సముద్రాల్లో చేపలు పట్టటానికి బెస్తలు వలలు వేస్తారు. దేశ ద్రోహులను పట్టుకోవటానికి నిఘావాళ్ళు చేసే పనిని కూడా 'వలలు వెయ్యటం' అనే జాతీయం తెలియజేస్తుంది.

46. విచ్చలవిడి : స్వేచ్ఛగా, కట్టుబాట్లు లేకుండా ప్రవర్తించే సందర్భంలో 'విచ్చలవిడి' అనే జాతీయం వాడబడుతుంది.

47. పొంగిపొర్లు : ఎక్కువ సమృద్ధి అనే అర్థంలో ఈ పొంగిపొర్లు అనే జాతీయం వాడబడుతుంది. ఆనందం వచ్చిన సందర్భంలోను, సముద్రాలు, నదులు పొంగే సందర్భంలోను ఈ జాతీయం వాడబడుతుంది.

48. జోలపాటలు : నిద్రపుచ్చే సందర్భంలో ఈ 'జోలపాటలు' అనేది వాడాలి. కాని, ఎదుటివాళ్ళని మోసగించే సందర్భంలోను, ఇతరుల ఆవేశాన్ని చల్లార్చే విధానాన్ని తెలియజేసే సందర్భంలోను 'జోలపాడటం' అనే జాతీయం వాడబడుతుంది.

49. కాలుమోపు : 'ప్రవేశించటం' అనే అర్థాన్ని ఈ జాతీయం తెలియజేస్తుంది. శుభం జరిగేటప్పుడు, అశుభం జరిగేటప్పుడు కూడా 'కాలుమోపు' అనే జాతీయం వాడబడుతుంది. కార్గిల్‌లో కాలు మోపి తన ఆధిక్యాన్ని చాటుకోవాలనే పాకిస్థాన్ ప్రయత్నాన్ని భారత సైనికులు ఫలింపనీయటం లేదు.

50. నిలుచుమాట కల్ల : 'ఇది జరుగుతుందనేది అబద్ధం' అనే అర్థంలోను, ఎంత ప్రయత్నం చేసినా అది వ్యర్థం అవుతుందనే అర్థంలోనూ ఈ 'నిలుచు మాట కల్ల' అనే జాతీయం వాడబడుతుంది.

51. శాంతిగొనుట : 'ప్రశాంతి పొందుట' అనే అర్థంలో 'శాంతిగొను' అనే జాతీయం వాడబడుతుంది. కోపంతో ఉన్న వారు ఆ కోపాన్ని విడిచారు అని చెప్పే సందర్భంలో కూడా ఈ 'శాంతిగొను' అనే జాతీయం వాడబడుతుంది.

52. భుజములెక్కు : చిన్న విషయాన్ని నిర్లక్ష్యం చేసిన సందర్భంలో అది పెరిగి పెద్దదై బాధపెడుతున్న సందర్భంలోనూ, మాలిమిని సూచించే సందర్భంలోనూ ఈ 'భుజము లెక్కు' అనే జాతీయం వాడబడుతుంది.

53. సలాం కొట్టు : 'సలాం కొట్టు' – అంటే వీడ్కోలు చెప్పటం అని అర్థం. ఒక విధంగా నమస్కారం చెప్పటం అని కూడా. ఏదయినా ఒకే పని చేసేటప్పుడు అక్కడ ఏదయినా తేడా వచ్చినా, లేదా ఆ పనిని పూర్తిగా చేసినాగాని 'సలాం కొట్టాను' అనే జాతీయం వాడటం జరుగుతుంది.

54. ఇంట్లో మనిషి : పరాయి మనిషిని మన కాత్మీయునిగా, ఆప్తునిగా చెప్పుకునే సందర్భంలోనూ, మనలో ఒకడిగా కలిసిపోయిన సంద ర్భాన్ని సూచించేటప్పుడు 'ఇంట్లో మనిషి' అనే జాతీయాన్ని వాడతారు.

55. ప్రాధేయపడు : తనకొక పనికావలసి ఉండగా, అవతల వాళ్ళు చేయమని తిరస్కరించినప్పుడు వాళ్ళను తన పనిని చేసుకోవటానికి ఒకటికి పదిసార్లు అడిగే సందర్భానికి ఈ 'ప్రాధేయపడు' అనే జాతీయం వాడబడుతుంది. ఒక విధంగా 'అడుక్కోవటం' అనే అర్థాన్ని కూడా ఈ జాతీయం తెలియజేస్తుంది.

56. కాదనలేకపోవు : మొహమాటం పెట్టిన సందర్భంలో బలవంతంగా ఏదైనా ఒక పనిని చేయవలసి వచ్చినప్పుడు గాని, తనకు ఇష్టం లేకపోయినా అవతల వ్యక్తి గొప్పతనాన్ని గుర్తించినప్పుడు గాని తాము ఈ పనిని తప్పనిసరిగా చేయవలసి వచ్చిన సందర్భాన్ని తెలియజేయటానికి ఈ 'కాదనలేకపోవు' అనే జాతీయాన్ని వాడతారు.

57. ఇంటిల్లిపాదీ : మొత్తం కుటుంబ సభ్యులు పొందుతున్న సుఖదుఃఖాలను గురించి చెప్పే సందర్భంలో ఈ 'ఇంటిల్లిపాదీ' అనే జాతీయం వాడబడుతుంది. 'పండుగకు ఇంటిల్లిపాదీ ఆనందించాము' అని వాక్యం.

58. నోరుకదుపు : బలవంతంగా, తప్పనిసరిగా మాట్లాడవలసి వచ్చిన సందర్భంలో ఈ 'నోరుకదుపు' అనే జాతీయం వాడబడుతుంది. 'ఆ చివరికెలాగో నోరుకదిపాడు' అని వాక్యం. మాట్లాడుట అని దీని అర్థం.

59. పట్టరాని దుఃఖం : దుఃఖం అంటే ఏడుపు. ఏడుపు వచ్చినప్పటికి కొందరు ఆపుకుంటారు. ఎంత ఆపుకుందామన్నా ఏడుపు ఒక్కోసారి బైటకు వస్తుంది. అది కూడా చాలా గొప్పగా వస్తుంది. దాన్ని ఎవరూ ఆపలేరు కూడా. అది భరింపరానిది. ఆ సందర్భంలో "పట్టరాని దుఃఖం" అనే జాతీయం వాడబడుతుంది.

60. కళ్ళలో వత్తులేసుకు కూర్చొను : ఎవరయినా వస్తానన్న సమయానికి రాకపోతే చాలాసేపు ఎదురు చూసిన సందర్భాన్ని, ఆ ఆత్రుతను తెలియచేసేటప్పుడు 'కళ్ళలో వత్తులేసుకు కూర్చున్నా' అనే జాతీయం వాడబడుతుంది.

61. పెనవేసికొను :'కలసిపోవటం' అనే అర్థంలో ఈ జాతీయం వాడ బడుతుంది. విడదీయరాని సంబంధాన్ని సూచించే సందర్భంలో ఈ 'పెనవేసికొను' అనే జాతీయం వాడబడుతుంది.

62. బుజ్జగించు : 'లాలించు' అని దీని అర్థం. ఏడుస్తున్న పిల్లల్ని సముదా యిస్తున్న సందర్భాన్ని సూచించటాన్ని ఈ 'బుజ్జగించు' జాతీయం సూచి స్తుంది. రాజకీయాలలో కీలకమైన వ్యక్తికి కోపం తెప్పించి, అతని కోపం తీరేలా మాట్లాడినప్పటి సన్నివేశాన్ని సూచించేటప్పుడు కూడా ఈ జాతీయం వాడబడుతుంది. జోలపాడటం కూడా ఇలాంటిదే.

63. తిరుగుమొహం పట్టు : తీవ్ర ఆవేశంలో ఎంతో దూకుడుగా వచ్చి, ఎదుటనున్న వ్యక్తిని, అతని బలాన్ని చూసి తిరిగిపోతున్న సందర్భంలో ఈ 'తిరుగుమొహం పట్టు' అనే జాతీయం వాడబడుతుంది. నదిగాని, సముద్రంగాని ఉధృతంగా పొంగి, తగ్గిపోయే సందర్భంలో కూడా 'వరద తిరుగుమొహం పట్టింది, సముద్రం పొంగు తిరుగుమొహం పట్టింది' అని ఈ జాతీయాన్ని వాడతారు.

64. కుదుటపడు : 'నిమ్మదించు' అనే అర్థాన్ని ఈ జాతీయం సూచిస్తుంది. ఆందోళనగాని, లేదా ఇతరత్రా ఏవేని సమస్యలతోగాని మనసు బాధపడుతున్నప్పుడు అలసిపోయి ప్రశాంతత ఏర్పడిందని చెప్పటా నికి ఈ 'కుదుటపడు' అనే జాతీయం వాడబడుతుంది. 'ప్రాణం కుదుటపడింది.', 'మనసు కుదుటపడింది, ఆరోగ్యం కుదుటపడింది'. అని వాక్య ప్రయోగాలు.

65. తండోపతండాలు : లెక్కలేనంతమంది వచ్చిన జనాన్ని చూసి, ఆ జనాన్ని గూర్చి చెప్పేటప్పుడు ఈ తండోపతండాలు అనే జాతీయం వాడబడుతుంది.

66. మణిపూస : పదిమందిలో లేదా ఒక వంశంలో పుట్టిన వాళ్ళలో ఒకని యొక్క గొప్పతనాన్ని తెలియజేసేటప్పుడు అతను వారిలో మణిపూస అని ఈ జాతీయం వాడబడుతుంది.

67. లక్షోపలక్షలు : లెక్కలేనంతమంది వచ్చిన జనాన్ని చూసి ఆ జనాన్ని గూర్చి చెప్పేటప్పుడు ఈ లక్షోపలక్షలు అనే జాతీయం వాడబడుతుంది.

68. కాలక్షేపం : 'కాలాన్ని గడపటం' అనే అర్థంలో ఈ జాతీయం మంచి గాను, చెడుగాను వాడబడుతుంది. 'వాడు గ్రంథ పఠనంతో కాలక్షేపం చేస్తున్నాడు', 'వాడు ఏ పనీ లేకుండా బజార్ల వెంట తిరిగి కాలక్షేపం చేస్తున్నాడు' అని వాక్యం ప్రయోగింపబడుతుంది.

69. సతమతమగు : ఏదయినా ఒక విషయాన్ని గురించి తీవ్రంగా ఆలోచించటంగాని, ఏదయినా ఒక కార్యాన్ని సాధించాలని కష్టపడుతున్నప్పుడు గాని, దాని తీవ్రతను తెలియజేసే సందర్భంలో ఈ 'సతమతమగు' అనే జాతీయం వాడబడుతుంది.

70. రూపకల్పన చేయుట : ఏదయినా ఒక క్రొత్తదాన్ని, అపూర్వమయిన దాన్ని కనిపెట్టటంలో కనబరుస్తున్న ఆసక్తిని 'రూపకల్పన చేయు' అనే జాతీయం తెలియజేస్తుంది.

71. అపురూపం : ఎంతో అల్లారుముద్దుగా చూసుకుంటున్న సందర్భాన్ని గురించి తెలియజెప్పేటప్పుడు ఈ జాతీయం వాడబడుతుంది.

72. **జాగృతం చేయు :** నిద్రపోతున్న వాళ్ళల్లో, అజ్ఞానంలో ఉన్న వాళ్ళల్లో చైతన్యాన్ని రగుల్కొల్పటానికి చేస్తున్న ప్రయత్నాన్ని గురించి చెప్పేటప్పుడు 'జాగృతం చేయు' అనే జాతీయం వాడబడుతుంది.

73. **ఆటపట్టించు :** వేళాకోళం చేసే సందర్భంలోనూ, సరదాగా మాట్లాడుకునే సందర్భంలోనూ చనువుగా చేసేదాన్ని 'ఆటపట్టించటం' అంటారు. అలాంటి సందర్భాల్లో ఈ జాతీయం వాడబడుతుంది.

74. **కృతకృత్యుడగు :** ఏదయినా ఒక లక్ష్యాన్ని సాధించినప్పుడో లేదా ఏదయినా ఒక పనిని మొదలు పెట్టి అందులో విజయం సాధించినప్పుడో ఆ సందర్భాన్ని లేదా ఆ వ్యక్తిని అభినందించేటప్పుడు 'కృతకృత్యుడైనాడు', "ఆ పని కృతకృత్యమయింది" అని ఈ జాతీయం వాడబడుతుంది.

7. సొంతవాక్యాలు

1. **విధి కృతం (దైవలీల) :** విధి కృతం ఎలా ఉంటే అలానే జరుగుతుంది.
2. **కర్తవ్యము (చేయవలసిన పని) :** మన కర్తవ్యాన్ని ఎన్నడునూ మరువరాదు.
3. **అర్హత (గుర్తింపు):** మానవత్వం కలిగిన వారికి సమాజంలో మంచితనమే అర్హత.
4. **తోడు నీడ (సహాయంగా ఉండుట) :** ఇంటి పనులలో నేను మా అమ్మకు తోడు నీడగా ఉంటాను.

5. **అహర్నిశలు (పగలు-రాత్రి) :** అహర్నిశలు కష్టపడినా కొందరికి తిండి దొరకడం లేదు.
6. **రిత్తవోవుట (వ్యర్థమయిపోవు) :** మంచివారు రిత్తవోవు పనులు చేయరు.
7. **ఆపాద నఖము (కాలినుండి గోరుదాకా) :** ఆమె శరీరము ఆపాదనఖము సౌందర్యమే.
8. **వెన్నుచూపు (వెనుకకు మరలు) :** మంచితనం ముందు దుర్మార్గం వెన్ను చూపక తప్పదు.
9. **ముక్కు పచ్చలారని (చిన్నతనం) :** నేడు ముక్కు పచ్చలారని బాల్యం కార్ఖానాల్లో కమిలిపోతోంది.
10. **ఎముకలేని (వెనకాడకుండుట) :** దానం విషయంలో కర్ణుడిది ఎముకలేని చేయి.
11. **కళ్ళునెత్తికెక్కు (గర్వంవచ్చు) :** కళ్ళు నెత్తికెక్కి పిచ్చిపనులు చేస్తే ఒళ్ళు వాయక తప్పదు.
12. **కళ్ళెర్రచేయు (బాగా కోపగించు) :** తప్పుడు పనులు చేసిన ఉద్యోగిపై అధికారి కన్నెర్ర చేస్తాడు.
13. **కన్నుల పండుగ (వేడుకగా జరుగుట) :** మా అక్క వివాహం కన్నుల పండుగగా జరిగింది.
14. **వీనుల విందు (చెవికి ఇంపు అగ్రు) :** ఘంటసాల సంగీతం వీనుల విందుగా ఉంటుంది.

15. **ఉప్పొంగి పోవు (సంతోషం ఎక్కువ అగు) :** నాకు రాంక్ రావటంతో ఆనందం ఉప్పొంగిపోయింది.

16. **అందెవేసిన చేయి (గొప్పవాడగు) :** తెలుగు రైతు వ్యవసాయంలో అందెవేసిన చేయి.

17. **కయ్యానికి కాలుదువ్వు (పోట్లాటకు సిద్ధపడు) :** పాకిస్తాన్ మన దేశంతో యుద్ధానికి కాలుదువ్వుతుంది.

18. **కన్నది – విన్నది (చూచినది – వినబడినది) :** అధర్మం జయిస్తుందనే మాట కన్నది విన్నది కాదు.

19. **చుల్కన జూచుట (తేలికగా చూడటం) :** లంచగొండులు ప్రజలచేత చుల్కనగా చూడబడతారు.

20. **విడ్డూరం (వింత) :** మానవుని మేధస్సు విజ్ఞాన అభ్యుదయం ద్వారా ఎన్నో విడ్డూరాలను చేస్తుంది.

21. **దిగ్భ్రాంతి (ఆశ్చర్యపోవుట) :** అనుకోనివి జరిగినపుడు మనిషి దిగ్భ్రాంతి చెందుతాడు.

22. **ఉద్ధరించు (బాగుచేయు) :** మదర్ థెరిస్సా దీనులను ఉద్ధరించింది.

23. **యథాప్రకారం (మామూలుగా) :** వేసవి రాగానే విద్యుత్ కోత యథాప్రకారం అయింది.

24. **అయోమయం (ఏమి తెలియకపోవటం) :** క్రొత్త ప్రదేశానికి వెళితే అంతా **అయోమయంగా** ఉంటుంది.

25. **అడ్డదారి పట్టు (వేరే మార్గం పోవు) :** స్వార్థం మనిషిని అడ్డదారి పట్టిస్తుంది.

26. కట్టుదిట్టాలు (బాగా నిర్బంధించు) : శాసనాలు **కట్టుదిట్టంగా** లేకపోతే అవి నేరాలని ఆపలేవు.

27. ఇంచుమించు (సుమారు) : తుఫాను వల్ల జరిగిన నష్టం **ఇంచు మించు** వందకోట్లు ఉండవచ్చని అధికారులు అంచనా వేశారు.

28. పుంఖానుపుంఖాలు (ఒకదాని వెనుక ఒకటి వచ్చు) : పూర్వం తెలుగువారి నోటివెంట ఎన్నో పద్యాలు పుంఖాను పుంఖాలుగా బయటకు వచ్చేవి.

29. రూపకల్పన చేయు (రూపంపోయు): శిలలో సౌందర్య రాశికి శిల్పి రూపకల్పన చేస్తాడు. ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలకు ప్రభుత్వం రూపకల్పన చేస్తోంది.

30. ఆత్రం (తొందర) : ఆత్రం పెళ్ళికొడుకు పురోహితుని మెడలోనే తాళి కట్టాడు.

31. గొడ్డలి పెట్టు (పెద్ద దెబ్బ) : స్వార్థం, అహంకారాలు మనిషి అభి వృద్ధికి గొడ్డలి పెట్టువంటివి.

32. ఆపాద మస్తకం (కాలి నుండి తలదాకా) : పామును చూసిన అతను భయంతో ఆపాదమస్తకం వణికి పోయాడు.

33. ఆపద్ధర్మం (తప్పనిసరి పరిస్థితి) : ఒకోసారి ఆపద్ధర్మంగా అబద్ధం ఆడక తప్పదు.

34. రాయి - రప్ప (పనికిరానిది, రాళ్ళమయం) : తుంగభద్ర నీళ్ళల్లో **రాయిరప్పలు** అధికం.

35. **ఒరవడి దిద్దు (బాగా తర్ఫీదునిచ్చు) :** తిరుపతి వేంకటకవులు అవధాన విద్యకు తెలుగు దేశమున బాగా ఒరవడిదిద్దారు.

36. **పరాకాష్ట (గొప్పతనం) :** దానానికి పరాకాష్ట కర్ణుడే.

37. **రసాభాసం (పాడు అవుటం) :** తెలివిలేనివాడు పండితుల మధ్య మాట్లాడి రసాభాస అవుతాడు.

38. **అట్టుడికినట్లు (బాగా తెలియు) :** భోఫోర్సు తతంగం దేశం అంతా అట్టుడికినట్లు ఉడికింది.

39. **నిమ్మకు నీరెత్తినట్లు (పట్టించుకోకపోవటం) :** మన ఎదుట దుర్మార్గం జరుగుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు ఉండరాదు.

40. **పుస్తకాల పురుగు (ఎప్పుడూ పుస్తకాలు చదువుట) :** పుస్తకాల పురుగులయితే గానీ ఫస్ట్ ర్యాంకులు పరీక్షలో రావు.

41. **అరునూరగు (అసంభవం) :** అరునూరయినా మూర్ఖుల్ని మార్చలేం.

42. **పాడిందే పాటగా (ఒకసారి చెప్పింది మళ్ళీ చెప్పటం) :** ఎన్నికల్లో పాల్గొనే వాళ్ళు ఎప్పుడూ ఒకే విషయాన్ని పాడిందే పాటగా చెప్తారు.

43. **ఫక్కున నవ్వు (హేళనగా నవ్వు) :** హఠాత్తుగా ఊడిపడిన హాస్య నటుడిని చూసి అందరూ ఫక్కున నవ్వుతారు.

44. **నడుము కట్టుకొను (గట్టిగా కృషిచేయు) :** స్త్రీల అభ్యుదయానికి కందుకూరి వీరేశలింగం పంతులుగారు నడుము కట్టుకున్నారు.

45. **ఆయువు పట్టు (రహస్య విషయం) :** మాయల ఫకీరు ఆయువు పట్టు చిలుకలో దాగి ఉన్నది.

46. నోటి చలువ (తియ్యని మాట) : ఆమె నోటి చలువ వల్ల ఎవరిని దీవించినా శుభాలే జరుగుతాయి.

47. చల్లని చూపు (శుభదృష్టి) : సాయిబాబా చల్లని చూపు అతని భక్తులకు రక్షణ.

48. ఆటపట్టించు (అల్లరిచేయు) : చిన్నవాళ్ళు పెద్ద వాళ్ళని ఆటపట్టించరాదు. మరదళ్ళు బావలను ఆటపట్టిస్తారు.

49. పలుకే బంగారం (మంచిపలుకు) : కోదండ రాముని పలుకు బంగారం అయిందని రామదాసు కీర్తనలో రచించాడు.

50. బ్రహ్మ ప్రయత్నం (గొప్ప ప్రయత్నం) : రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బ్రహ్మ ప్రయత్నం చేసి తెలుగు గంగ ప్రాజెక్టుకు కేంద్రం నుండి అనుమతిని పొందారు.

51. ఒళ్ళంతా కళ్ళుచేసుకొని (ఎదురు చూడటం, నిరీక్షించటం) : చాలా రోజులకు తిరిగి వచ్చిన బంధువును ఒళ్ళంతా కళ్ళుచేసుకొని చూస్తాము.

52. మాతృహృదయం (అమ్మ మనస్సు): మాతృ హృదయం వెన్న లాంటిది.

53. చంచలం (నిలకడ లేనిది) : మనస్సు ఎప్పుడూ చంచలంగా ఉంటుంది.

54. నిర్దయ బుద్ధి (దయలేకుండుట) : అత్తలు నిర్దయ బుద్ధితో కోడళ్ళను రాచి రంపాన పెడుతున్నారు.

55. విధికృతము (దైవలీల): విధికృతం ఎలా ఉంటే అలానే జరుగుతుంది.

56. ఒయ్యన పోవు (మెల్లిగా పోవటం) : కాలుజారే ప్రదేశాల్లో ఒయ్యనగా పోవాలి.

57. సంశయితము (అనుమానంతో కూడుకున్నది) : తెలివిగలవారు సంశయితములైన పనులు చేయరు.

58. **గగనమున కెగయు (ఆకాశమునకు ఎగురు) :** రోజు రోజుకి నేటి ధరలు గగనమున కెగయుచున్నవి.

59. **చెప్పులరిగేలా తిరుగు (ఎక్కువ శ్రమ పడి తిరుగు):** కట్నాల ధరలు పెరిగి పోవటంతో సామాన్య కుటుంబాల తండ్రులు చెప్పులరిగేలా తిరిగినా తమ ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేయలేకపోతున్నారు.

60. **అరికాలి మంట నెత్తికెక్కు (కోపం బాగా వచ్చు) :** మహాదేవరాజు దండెత్తటం రుద్రమకు కోపం అరికాలి మంట నెత్తికెక్కినట్లయింది.

61. **మనసుకు కళ్ళెంవేయు (కోరికలను అదుపులో పెట్టు) :** మనసుకు కళ్ళెం వేయలేని ఉద్యోగులు అవినీతి గుర్రాలపై ఎక్కి స్వారీ చేస్తారు.

62. **కనువిప్పు కలిగించు (గుణపాఠం నేర్పు):** ఎన్నికల్లో వస్తున్న పరిణామాలు కొందరికి కనువిప్పు కలిగిస్తున్నాయి.

63. **కరతలామలకం (తేలికయిన పని) :** చెళ్ళపిళ్ళ కవులకు అవధానం కరతలామలకం.

64. **తాతకు దగ్గులు నేర్పు (పెద్దవాళ్ళకు బుద్ధులు చెప్పు) :** తాతకు దగ్గులు నేర్పినట్లు విదేశీయులు మనకు నాగరికతను నేర్పాలనుకుంటారు.

65. **పిక్కబలం చూపు (పరిగెత్తు) :** ధర్మం ముందు ఎప్పటికైనా అధర్మం పిక్కబలం చూపించక తప్పదు.

66. **మొండిచేయి చూపు (ఆశపెట్టి నిరాశ పరచుట) :** కొందరు ప్రజా ప్రతినిధులు ఎన్నికలలో గెలిచిన తర్వాత తమకు ఓట్లు వేసిన వాళ్ళకు మొండిచేయి చూపిస్తారు.

67. **కంకణం కట్టుకొను (దీక్షపూను, ప్రతిజ్ఞ చేయు) :** భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చే వరకు నిద్రపోరాదని ఆనాటి ప్రజలు కంకణం కట్టుకున్నారు.

68. **కనులుమండు (ద్వేషంతో చూడటం) :** ఎదుటివాడి ఉన్నతిని చూసిన కొందరికి ఈర్ష్యతో కనులు మండుతాయి.

69. **గుండెలు తీసిన బంటు (గొప్ప వీరుడు) :** ఆ ఇన్‌స్పెక్టరు దోషులను పట్టుకొనుటలో గుండెలు తీసిన బంటు.

70. **'కడుపుతీపి' – (ప్రేమ) :** పిల్లలు ఎంత దుర్మార్గులైనా తల్లి కడుపుతీపితో వాళ్ళను క్షమిస్తుంది.

71. **చెయ్యి విరిగినట్లు అగు (ఆధారం పోవు) :** యుద్ధంలో కర్ణుడు చని పోవటంతో దుర్యోధనుడికి చెయ్యి విరిగినట్లు అయ్యెను.

72. **చీమ కుట్టనట్లు (కొంచెం కూడా బాధ లేకుండుట) :** చీమ కుట్టనట్లు ప్రజల ఈతి బాధలు పట్టించుకోకుండా ప్రభుత్వం ఉందని ప్రతిపక్షాలు ఎప్పుడూ విమర్శిస్తాయి.

73. **పెద్దపీట వేయు (గొప్పగా గౌరవించు) :** దేశభక్తిని ప్రదర్శించటంలో తెలుగువారికి పెద్ద పీట వేయవచ్చు.

74. **రామరాజ్యం (సుఖ సంతోషాలతో ఉన్న దేశం) :** తన ప్రభుత్వాన్ని రామరాజ్యంగా చేయాలని ప్రతి ప్రధానమంత్రి అనుకుంటాడు.

75. **పచ్చగడ్డి వేస్తే భగ్గుమను (ద్వేషంతో కొట్టుకొను) :** వివిధ రాజకీయ పక్షాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది.

76. **గుమ్మడికాయ దొంగ (ఊరికే బయటపడువాడు) :** అతను గుమ్మడి కాయ దొంగలాగా నేరం జరిగినప్పుడల్లా భుజాలు తడుము కుంటాడు.

77. **రూపుమాపు (నశింపచేయు) :** భారతీయ సైనికులు శత్రువుల గర్వాన్ని రూపుమాపుతారు.

78. **పప్పులో కాలువేయు (పొరబాటు చేయు) :** వాడు ఏ పని మొదలు పెట్టినా పప్పులో కాలు వేసినట్లే అవుతుంది. వివేకం లేకుండా పని చేస్తే పప్పులో కాలువేయక తప్పదు.

79. **పిచ్చుకపై బ్రహ్మాస్త్రం (చిన్నదాని మీద పెద్ద ప్రయోగం) :** పిచ్చుకపై బ్రహ్మాస్త్రంలా చిన్న రాజ్యం మీదకు పెద్ద బలగంతో యుద్ధానికి వెళ్ళ రాదు. పిచ్చుకపై బ్రహ్మాస్త్రంలా దూది నెత్తుటకు దూలాలు తెచ్చారు.

80. **మడమ త్రిప్పు (వెనుకకు తిరుగు) :** మహదేవరాజు రుద్రమ మీదకు యుద్ధానికి వచ్చి మడమ త్రిప్పాడు.

81. **కండ కావరం (గర్వం) :** కండకావరంతో దుండగాలు చేస్తే దేవుడు విధించే శిక్ష గొప్పగా ఉంటుంది.

82. **బుద్ధి మాలుట (తెలివిలేనితనం):** బుద్ధిమాలిన పనులు చేసి యిక్కట్లు కొని తెచ్చుకోరాదు.

83. **వెన్నుచూపు (వెనుకకు తిరుగు) :** భారతీయుల ధాటికి తట్టుకోలేక శత్రు సైన్యాలు ఎప్పుడూ వెన్నుచూపుతాయి.

84. **గుండె దిగులు (బాధ) :** నేను స్టేట్ ఫస్ట్ ర్యాంక్ తెచ్చుకోగలనాలేదా అని పరీక్షలు వ్రాసిన దగ్గర నుండి గుండె దిగులుగా ఉంది.

85. **పెడచెవిని పెట్టు (వినకపోవటం) :** పెద్దల మాట పెడచెవిని పెట్టరాదు.

86. **తన్నుకోరిన (ఇష్టపడిన):** అతను తన్నుకోరిన కన్యనే వివాహ మాడినాడు.

87. **భగీరథ ప్రయత్నం (పెద్ద ప్రయత్నం) :** అణుయుద్ధం నివారణ కోసం ప్రపంచ రాజ్యాలు భగీరథ ప్రయత్నం చేస్తున్నాయి.

88. **పక్కలో బల్లెం (బాధ కలిగించే విధం) :** రాను రాను సామాజిక రుగ్మతలు అభివృద్ధి చెంది మానవ మనుగడకు పక్కలో బల్లెంలా తయారవుతున్నాయి.

89. **చంద్రునకు నూలుపోగు (పెద్దవారికి చిన్న బహుమతి నిచ్చుట) :** చంద్రునకు ఓ నూలుపోగులా జన్మభూమి కార్యక్రమంలో నేనూ కొంత వరకు కృషి చేశాను.

90. **చిలుక పలుకులు (చెప్పిన మాటలు చెప్పినట్లుగా చెప్పుట) :** పెద్దలు చెప్పమన్న మాటలు పిల్లలు చిలుక పలుకుల్లా చెబుతారు.

91. **తలలో నాలుక (మిక్కిలి అణకువ కలిగి యుండుట) :** మంచి పనులు చేయటం వలన అతను అందరికి తలలో నాలుకలా గౌరవంగా జీవిస్తున్నాడు.

92. **పుక్కిటి పురాణం (అబద్ధపు మాట) :** కొందరు మనుషులు పుక్కిటి పురాణాలంటే పడి చస్తారు.

93. **వేలెత్తి చూపు (దోషిగా చూపు) :** దుర్మార్గుడు సద్వంశంలో పుడితే ఆ వంశం వేలెత్తి చూపబడుతుంది.

94. **మనసొప్పు : (ఇష్టపడు)** త్వరగా అబద్ధాలాడటానికి కొందరికి మనసొప్పదు.

95. **అక్కున చేర్చుకొను (దగ్గరకు తీయు) :** మదర్ థెరిసా అభాగ్యులను అక్కున చేర్చుకొని కాపాడింది.

96. పదే పదే (మాటిమాటికి): పదే పదే కొందరు చెప్పిన మాటనే చెబుతారు.

97. వాడుక చేయు (అలవాటు చేయు) : విదేశీ నాగరికతను బ్రిటీషు వారు మనకు వాడుక చేశారు.

98. తండోపతండాలు (గుంపులు గుంపులు, ఎక్కువ మంది) : ప్రధాన మంత్రి ఎన్నికల ప్రచారసభకు జనం తండోపతండాలుగా వచ్చారు.

99. కాలయాపనం (కాలాన్ని ఊరకే పోగొట్టు) : పనులు నెరవేర్చు కోవటంలో కాలయాపన పనికిరాదు.

100. లక్షోపలక్షలు (బాగా ఎక్కువ) : అతని అవినీతి పనులు చెప్పుకోవాలే గాని అవి లక్షోపలక్షలు.

101. ఉనికిపట్టు (స్థానం) : కొండపల్లి బొమ్మల తయారీకి ఉనికిపట్టు.

102. పేరు గడించు (పేరు సంపాదించు): మంచిపేరు గడించటం చాలా కష్టం.

103. అట్టహాసం (పెద్దనవ్వు) : అతను వానపామును చంపటానికి ఒకటే అట్టహాసం చేశాడు.

104. సతమతం (మునిగి పోవటం) : దేశం ఈనాడు అనేక సమస్యలతో సతమతం అవుతోంది.

105. అచిరకాలం (తక్కువ కాలం) : అవినీతిలో కూరుకుపోయిన మంత్రి తన పదవిని అచిరకాలంలోనే పోగొట్టుకుంటాడు.

106. హడావుడి (ఊరకే తొందరబడటం, గొడవ) : చీకటిలో త్రాడును చూసి పామని ఆయన పెద్ద హడావుడి చేశాడు.

107. నచ్చచెప్పు : (ఒప్పించు, అర్థమగునట్లు చెప్పు) : మూర్ఖులకు ఏ విషయాన్న యినా ఎంతసేపు చెప్పినా నచ్చచెప్పలేము.

తెలుగు వ్యాకరణము

victory publishers
30-17-18, Varanasivari Street, Seetharamapuram,
VIJAYAWADA - 2, Ph : 0866 - 2444156